ఆంధ్ర సచిత్ర వారపత్రిక

16-5-80
90 పైసలు




ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు !
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం ! 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం ! 16-5-'80
రవుద్రినామ సం. అధిక జ్యేష్ఠ, శు. విదియ
సంపుటము 73 : సంచిక 38
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 49-40
ఆరు మాసాల చందా రు. 24-70
విడి ప్రతి వెల 90 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక


మీరు అందమయిన
దుస్తులు ధరిస్తే చాలా?
మీ ముఖ సౌందర్యాన్నీ
పెంపొందించుకోవాలి!
మీ ముఖం అందంగా
వుండడానికి... పాండ్స్ ఫేస్ పౌడర్
మృదుత్వమే కారణం.
అది మీ ముఖానికి మృదుత్వంతో
అనుపమానమయిన కళని తీసుకు
వస్తుంది. ఆ కళ అలాగే
వుంటుంది, గంటల తరబడి...
గంటల తరబడి...
FACE POWDER
Pond's
FACE POWDER
పాండ్స్ ఫేస్ పౌడర్
అనుపమ ముఖసౌందర్యానికి అద్వితీయమయినది
Pond's
SP-1462



ఉత్తరాలు

ముఖచిత్రం

ఆంధ్రసచిత్రవార పత్రిక 2.5.80 సంచికకు శంకరాభరణం మంజుభార్గవి ముఖచిత్రం వేయడం మమ్మల్నెంతో ఆకర్షించింది. సహజానికో సందేశం, అడది కోరుకునేది కథలు చాలా బాగున్నాయి. ఫాల్కని డైరీ ప్రతివారం తప్పక చదవాలనిపిస్తుంది.

సుబ్బారావురాజు, కుమారి సుహాసిని, కమల, లక్ష్మీకుమారి, స్వప్న, జి. యస్సార్ రాజు, నాని, గోపీకృష్ణ, మాధవి, శ్రీదేవి [గూడవారు]

• • •

మేము కోరిన వెంటనే "శంకరాభరణం" చిత్రంలోని చిత్రమును వేసినందుకు మా కృతజ్ఞతలు.

చంద్రమౌళి, రమణారెడ్డి, మహేంద్ర, శ్రీకాంత్, జగదీష్ [తాడిపత్రి]

బొమ్మలు

మంజుభార్గవి నుదుట తిలకం దిద్ది నృత్య భంగిమలో వెలువడిన ముఖ చిత్ర అలంకరణలో పత్రికకే నిండుతనం చేకూరుస్తూ మా హృదయాలని దోచుకున్న దనుటలో అతిశయోక్తి లేదు. విజయకళ, ప్రభ, జ్యోతిలక్ష్మిలను నృత్యపోటీలో పోటీపడుతున్నట్లుగా మధ్య పేజీని తీర్చిదిద్దారు. కథలు, కార్టూన్లు బాగున్నాయి.

వి. దయానంద్, సిందం గండయ్య [జమిస్తాన్ పూర్]

• • •

25.4.80 ఆంధ్రసచిత్ర వారపత్రికపై మా అభిమాన నటీనటులైన ఎన్. టి. ఆర్, జయప్రదల ముఖచిత్రం అత్యంత ఆకర్షణీయముగా ఉన్నది. కథల సంఖ్య, కార్టూన్ల సంఖ్య పెంచినందుకు కృతజ్ఞతాభివందనలు.

కొణకంచి ఉమాదేవి, సుధా శ్రీవల్లి [భీమవరం]

కథలు

ఈ వారం "ఇంటర్వ్యూ" నాటకం అందించిన కారణంగా, కథలు ఏ మాదిరిగా ఉన్నాయని మాకు అనిపించింది. ఎందుకంటే మాకు నాటకాలు అంటే వల్లమాలిన అభిమానం. అదీ విషయం. అంతే.. కథలు బాగాలేవు అని కాదు మా అభిప్రాయం. కథలు కూడా బాగున్నాయి.

'లోకం పోకడ' ద్వారా మంచి మంచి రాజకీయ విషయాలను చెప్తున్నారు.

ఈ వారం కలర్ ఫోటోలు వేయలేదు ఎందుకని? ప్రతివారం క్రమం తప్పకుండా వేస్తే మాలాంటి వారిని ఆనందింప జేసిన వారు అవుతారని మా ఆకాంక్ష.

కాంచితాపురం ఉపేందర్‌రెడ్డి, కల్పన, పాలిసెట్టి కుమారిరాజా, భవరాంబ, మల్లికార్జున్, చెన్నయ్య, అడివప్ప, మాణెప్ప [జనగామ]

(57 వ పేజీ చూడండి)

సీరియల్

పావనగంగ

సుధాగౌతమ్

(గత సంచిక తరువాయి)

యూనివర్సిటీ నుండి అప్పుడే తిరిగి వచ్చిన రజని. వాష్ చేసుకుని డ్రెస్ మార్చుకుంటోంది.

రవి యింట్లో లేడు. సుజన్ ఎదురుగా ఉన్న పార్కు మైదానంలో క్రికెట్ ఆడుకుంటున్నాడు. అపర్ణకీ, రజనికి టేబిల్ పై 'టీ' సిద్ధంచేసి పిలిచింది రమ. ముగ్గురూ నిశ్శబ్దంగా బిస్కెట్లు, టీ తీసుకుంటున్నారు.

"ఈసంవత్సరం నీ చదువు ముగుస్తోంది కదా, నీ వివాహ ప్రయత్నాలు మొదలెట్టాలను కుంటున్నాను. నీ అభిప్రాయం కావాలి ?"

అనుకోకుండా పలికిన ఆ పలుకులు అపర్ణ, ఏ వుద్దేశించి అన్నదో అర్థం చేసుకున్న రజని ఉలికిపడింది. కప్పులో కాఫీ సాసర్‌లోకి వొలికింది.

ముఖానికి చెయ్యి అడ్డం పెట్టుకుని చాటుగా నవ్వుకుంది రమ, మరదలి తత్తరపాటుకు.

అక్క తననే ప్రశ్నించిందని తెలిసీకూడా, ఏమీ జవాబు చెప్పలేక మౌనంగా ఉండిపోయింది. ఆమె ముఖంలో మారుతున్న భావాల్ని, రంగుల్ని అపర్ణ, రమ గమనిస్తూ కూర్చున్నారు. ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు. టీ త్రాగుతూ రెండు నిముషాలు మౌనంగా ఉండిపోయారు.

రజని సీరియస్‌గా ముఖం పెట్టి ఏదో దీర్ఘంగా ఆలోచిస్తోంది.

"ఎవర్నయినా ప్రేమిస్తున్నావా రజనీ?"

రెండోమారు కూడా భయంతో ఉలికిపడిన రజని, ఔనని జవాబు చెప్పలేక మౌనంగా ఉండిపోయింది.

"ప్రేమించడం నేరం కాదు రజనీ! 'తగినవాణ్ణి, యోగ్యుణ్ణి' ప్రేమించడానికి నీకు కావలసినంత స్వేచ్ఛ వుంది" తగినవాడు, యోగ్యుడూ అన్న పదాల్ని కాస్త ఒత్తి పలికింది.

"నీవు ప్రేమించినవాడు పేదవాడైనా, ఏ కులం వాడైనా నేను అడ్డంరాను. నీకు తెలివైన దానివి నా ఆశయాలూ, ఆదర్శాలూ తెలిసినదానివి నీవు పొరపాటు ఎప్పుడూ చేయవనే నమ్మకం నాకు ఉంది."

అక్క మాటలకి రజని హృదయం ద్రవించింది. ఎంతమంది కన్నెపిల్లలకు తనలాంటి జీవితం ఉంటుంది ? ఎంతమంది అమ్మాయిలకు ఇంత స్వేచ్ఛ దొరుకుతోంది మనదేశంలో ?

మనసులోనే అభినందించింది అపర్ణను రజని.

అంతలో రవి స్కూటర్ శబ్దం వినగానే రమ రజనివంక ప్రశ్నార్థకంగా చూస్తూ లేచి వెళ్ళింది.

"నీ భావి జీవితాన్ని నిర్ణయించుకునే స్వాతంత్ర్యాన్ని నీకే యిస్తున్నాను రజనీ. ఆ స్వాతంత్ర్యాన్ని మాత్రం దురుపయోగం చేసుకోకు. ప్రేమించే వేళలో ఏ అమ్మాయికి 'అతను' తప్ప కంటికి వేరేది కనిపించదు. ఆ మైకంలో వాడి నుంచి వెడలేవి అనేకి దెబ్బలు. బుద్ధిమంతురాలైన అమ్మాయి తను ప్రేమించేవాడి మాటల్ని నమ్మి మోసపోకూడదు. సూక్ష్మంగా ఏదో విధంగా అతడి అసలు స్వభావాన్ని తెలుసుకునే చిన్న చిన్న ప్రయత్నాలు చేయాలి" అపర్ణ భారంగా నిట్టూర్చింది.

"నీ జీవితం నా జీవితంలా కాకూడదు రజనీ. నీది చాలా సున్నిత హృదయం. ఏ చిన్న బాధనీ నీవు సహించలేవు. బాధల్ని తట్టుకుని జీవించే కాఠిన్యం నాలో వుంది కాబట్టి, నేను ధైర్యంగా బ్రతకగల్గుతున్నాను. నీవలా కాదు. నా లాంటి స్థితి నీకు రాకూడదు. అందుకే ముందుగా నీకు హెచ్చరిస్తున్నాను"

రజని తల వంచుకుని వింటోంది.

"జీవితం అనేదీ, భవిష్యత్తనేదీ నీవు తీరికగా కూర్చుని తీయగా ఊహించే కల కాదు రజనీ నీవు ధైర్యంగా ఎదిరించాల్సిన కఠిన సత్యం, వాస్తవం. ఆ జీవితంలోకి ఆహ్వానించే వ్యక్తి, నీ విలువల్ని తెలుసుకుని నిన్ను సహృదయంతో ఆదరించేవాడై ఉండాలి. నిన్ను తీసుకువెళ్ళే ధనాన్ని ఆశించేవాడు మాత్రం కాకూడదు నీ నివర్ని ప్రేమించినా, నేను కట్నం యివ్వడానికి సిద్ధంగా లేను..."

"నిన్ను ప్రేమించేవాడు మంచివాడూ, కట్నాన్నాశించనివాడూ అయితే, నా అభ్యంతరం ఏమి లేదు. అలా కానప్పుడు నీవే ఉద్యోగం చేసి, నీ సంపాదనను కట్నంగా యిచ్చుకుని అతణ్ణే వివాహం చేసుకుంటానంటే, అప్పుడు కూడా నీ నిర్ణయానికి అడ్డు వచ్చే హక్కూ, అధికారం నాకు లేవు. కానైతే నీ చదువు పూర్తయి ఉద్యోగం

జరిగిన కథ - : 6 'గులాబీకి ముళ్లుందుకుంటాయి' అన్న సమస్యను డాక్టర్ నీలిమ, సిస్టర్స్ దినా, పాలినాలతో అపర్ణ చర్చిస్తూండగా, అబార్షన్ అయిన ఒకా మెనా ఆమె తల్లి అక్కడకు తీసుకువస్తుంది. కట్నం బాకీపడ్డ కారణంగా ఆమె భర్త తంతే ఆ విధంగా జరిగిందని చెబుతుంది. ఆమెను ఆపరేషన్ చేసి కాపాడిన అపర్ణ ఆలోచనలు గతంలోకి పరుగెడుతాయి. తాలూకా గుమాస్తా పరంధామయ్య, విశాలాక్షులకు అపర్ణ, రవి, రజని సంతానం. అన్నింటిలోను ముందుండే అపర్ణను ఉన్నతంగా అమ్మా డిపన్‌లో చేర్పిస్తాడు పరంధామయ్య. అనుకోని విధంగా పరిచయమైన డాక్టర్ శ్రీధర్, అపర్ణ మనస్సులో చోటు చేసుకుంటాడు. అపర్ణ ఆశయాలను, బాధ్యతలను స్వీకరించి, పెండ్లి చేసుకొంటానని ఆమెతో చెప్తాడు శ్రీధర్. శ్రీధర్, అపర్ణల పెళ్ళి అయిన అనంతరం పరంధామయ్య మరణిస్తాడు. ఆ తరువాత శ్రీధర్‌లో వచ్చిన మార్పును చూసి సహించలేక పోతుంది అపర్ణ. శ్రీధర్‌తో తెగతెంపులు చేసుకొని, తన వాళ్ళని తీసుకొని వెళ్ళిపోయిన అపర్ణ మీరా సహాయంతో 'పెద్దపర్ణా' అవుతుంది. ఆమెకు కొడుకు పుడతాడు. తన ఆదర్శాలకు అనుగుణంగా, కానీ కట్నం తీసుకోకుండా రంగనాధం గారమ్మాయి రమతో రవి పెళ్ళి జరిపిస్తుంది అపర్ణ.

కాంచనగంగ

దొరికిన వెంటనే, నీవు వేరే వెళ్ళిపోవాల్సొంటుంది. నా ఆదర్శానికి, ప్రిన్సిపుల్‌కూ విరుద్ధంగా ప్రవర్తించేవారిని నేను సహించలేను. అది నా వ్యక్తిత్వానికే తీరనికళంకం. రవి విషయంలో నే పాటించిన ఆదర్శాన్ని నీ విషయంలో కూడా తప్పకుండా పాటించి తీరుతాను. అలా అయితే, నా ఆశయాలకు అనుగుణంగా నేను సూచిన అబ్బాయిని నీవు పెళ్ళాడవలసి ఉంటుంది..."

సీరియస్‌గా చెప్పుకుపోతోంది అపర్ణ.

"ఇప్పి అవకాశాలను నీకిస్తున్నాను. డబ్బుతో నిన్ను వెలగట్టేవాడు, నీవు తెచ్చే డబ్బును ప్రేమించేవాడు, నీ వ్యక్తిత్వాన్ని అంతరంగాన్ని ఏనాటికీ ప్రేమించలేడు. అర్థం చేసుకోలేడు. ఆలోచించుకోవడానికి ఇంకా కావలసినంత సమయం ఉంది. ఏనాటికైనా నీ నిర్ణయం మీదే నీ జీవితం ఆధారపడి ఉంటుంది. ఆ నిర్ణయాన్ని నీకే వదిలేస్తూ వున్నాను..."

మరింకేమీ చెప్పకుండా బయటికి వెళ్ళిపోయింది అపర్ణ. కాంపౌండ్ గేట్ వద్ద నిలబడి, 'రజనీ'ని కేకేస్తూ ఉంది.

నిశ్శబ్దంగా వచ్చి కూర్చుని అంతా విన్న రవికి, పరిస్థితి ఏమై ఉండవచ్చు ననేది అర్థమైంది.

"విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్" అంటూ టీజ్ చేశాడు వెళ్ళేల్సి.

ఉత్కోషంతో లేచి వరండాలోకి వచ్చిన రజనికి, గేటు వద్ద అక్క స్వరూపం సాయంత్రపు ఎర్రటి నీరెండలో వింతగా కనబడుతోంది. ఆమె వెనుకగా దూరంగా కొండల మాటున మునుగుతున్న ఎర్రటి సూర్యబింబం అందంగా కనబడుతోంది.

తన అక్క 'ఏంజెల్ విత్ హ్యాలో' అనుకుంది రజని.

* * *

ఆరోజు యూనివర్సిటీలో క్లాసు లు పూర్తికాగానే వేణుని బొటానికల్ గార్డెన్‌లో కలుసుకోమని చెప్పింది రజని.

వేణు రజని చెప్పిన టైంకి సరిగ్గా గార్డెన్‌లో, ఎర్రగా విరగబూసిన గుల్ మొహర్ చెట్టుక్రింద కూర్చుని ఏదో న్యూక్లియర్ ఫిజిక్స్ మీద పుస్తకం తిరగేస్తున్నాడు. గార్డెన్ అంతా రకరకాల పూలచెట్లతో, రంగు రంగుల పూలతో నందనవనంలా, బాంబే డయింగ్ ప్రింటు చీరలా అందంగా కనబడుతోంది ముఖ్యంగా ఫ్లవర్ బెడ్స్, నేలపై పరచిన పూల తివాచీలా ఉన్నాయ్.

మెల్లగా వచ్చిన రజని వేణుకి కాస్త ఎడంగా కూర్చుంది. తెల్లని రవిక తొడిగి, చిన చిన్న రంగు రంగుల పూలతో ప్రింటు చేయబడిన వాయిల్ చీర కట్టుకుని ఉంది పొడుగా దువ్వి సగం అల్లి వదిలేసిన జడ నేలపై పడింది అపర్ణ అందంలో గాంభీర్యం వుంది. రజని అందంలో చంద్రకాంతిలోని చల్లదనం ఉంది. ఇద్దర్నీ పోలబెట్టి చూస్తే, రజని అందం కళ్ళకు విందు గొలిపే కలువ చందం. ఐతే అపర్ణ శిల్పి చేతుల్లో రూపం దిద్దుకున్న శిలమూర్తి. తగ్గట్టు స్వభావాలూ అంతే!

ఇద్దరూ రెండు నిముషాలు మౌనంగా కూర్చున్నారు. చివరకు రజనే మౌనాన్ని భంగ పరచింది

"వేణూ నీవు నన్ను నిజంగా నే ప్రేమిస్తున్నావా ?"

గొల్లున నవ్వాడతను. రజని 'ఎందుకలా నవ్వావ్' అన్నట్టు చూచింది.

"కాకపోతే మరేమిటి ? ఈ ప్రశ్నను ఇప్పటికి కొన్ని వందల సార్లయినా నీవడిగి ఉంటావు, నేను జవాబు చెప్పి ఉంటాను. అయినా మళ్ళా చెప్పడానికి నా సొమ్మేంపోయింది కనుక నిన్ను నేను నిజంగానే ప్రేమిస్తున్నాను రజనీ" నాటక ఫక్కీలో జవాబు చెప్పాడు.

"అదే నిజమైతే మనం పెళ్ళి చేసుకోవాలి."

"అదికూడా ఏనాడో నిర్ణయించుకున్నాం కదా" రజని ధోరణి అర్థంకాక సీరియస్‌గా చెప్పాడు వేణు.

"ఎప్పుడు ?"

"మన చదువు అయిపోయిన తర్వాత. ఎందుకు వేస్తున్నావీ ప్రశ్నలు ఇవాళ కొత్తగా. మీ అక్కకి తెలిసిపోయిందా ఏం? మన ప్రేమాయణం"

"తెలిసినా ప్రేమించే హృదయాలకి అడ్డం వచ్చే కాఠిన్యం మాత్రం ఆమెలో లేదు వేణూ."

"మరి అవరెందుకు ఇవ్వాళిలా సీరియస్‌గా ఉన్నారు నేను విన్నది చేసుకోవనే



అనుమానం ఏమైనా వచ్చిందా? కొంపతీసి నేను మరో అమ్మాయితోనయినా తిరుగుతున్నాననే అనుమానంగానీ వచ్చిందా? మైగాడ్..." గుండెమీద చెయ్యి వేసుకున్నాడు.

"నీమీద నాకు విశ్వాసం ఉంది వేణూ"

"మరెందుకీ సందేహాలు ?"

"సందేహం కాదు, కొన్ని సమస్యలు."

"ఏమిటో అవి ?"

"ముందుగా నే నడిగిందానికి సమాధానాలు చెప్పు వేణూ."

వేణు మాట్లాడలేదు.

"నన్ను పెళ్ళి చేసుకోడానికి మీ తల్లిదండ్రుల అభ్యంతరం ఏమీ ఉండదనుకుంటాను."

ఉండదన్నట్టు తలూపాడు: "ఎందుకుంటుంది రజనీ? నీకేం లోటుందని. అందంలోనా, చదువులోనా, పోనీ మన కులాలు వేరయ్యాయనా? అదీ లేదు. మీ అక్కయ్య ఈ పేటలో ఎంత పేరుమోసిన డాక్టరో వారికీ తెలుసు కదా. వారికూడా మన విషయం చూచాయిగా తెలుసు. తెలిసీ ఊరుకున్నారంటే వారు మనకు వ్యతిరేకంగా లేరన్నమాటేగా."

"మా అక్కయ్య పేరుమోసిన డాక్టరే! అందుకుతగ్గ అంతస్తూ, డబ్బూ కూడా ఉన్నాయ్ వేణూ. అందుకనే అడుగుతున్నాను. మీ అమ్మా, నాన్నా నా నుంచి కట్నాన్నాశిస్తారా? కానుకలు కావాలంటారా?" ఈ ప్రశ్నకి తక్షణమే బదులు చెప్పలేక పోయాడు వేణు.

తన తండ్రి, జగన్నాధానికి కావలసినంత సిరి ఉంది. ఇంకా సంపాదించాలనే ఆశా ఉంది. దానికి తగ్గట్టు, అతని వ్యాపారానికి పెట్టుబడిలా తనూ, తమ్ముడూ ఉన్నారు. తను మీద అతను సంపాదించాలనుకున్న వడ్డీ రూపమే కట్నం. తన ప్రేమకు ఏ విధంగానూ అడ్డం రాలేదు తండ్రి. కానైతే కట్నం విషయంలో నిర్మొహమాటంగా, కాదంటాడు. ఆ విషయం తను రజనికి ఎలా చెప్తాడు. రజని అక్క అవర్ణమాత్రం కట్నం యివ్వలేని స్థితిలో లేదు కదా. అంత పేదరికం రజనికి లేదు. మరి రజనికి ఎందుకీ బెంగ?

"మా నాన్న విషయం నీకు తెలుసుగా రజనీ." యింకేమీ మాటాడలేకపోయాడు.

"ఐతే నన్ను నీవు మరచిపోక తప్పదు వేణూ! మా అక్కయ్య కట్నమిచ్చి పెళ్ళి చేయడానికి ససేమిరా ఒప్పుకోదు. నన్ను ప్రేమించేవాడు, నా నుండి కట్నం ఆశిస్తే, అక్కయ్య ఆదర్శానికి వ్యతిరేకంగా వివాహమాడడానికి నేను సిద్ధంగా లేను. ఈ విషయం ఆలస్యంగా చెప్పిందానికి క్షమించు వేణూ ... ముందే చెప్పాలనుకున్నాను. కానీ, నీకు నామీదున్న ప్రేమ ముందు ఇలాంటివేవీ అడ్డురావనుకున్నాను" మాట్లాడుతున్నంతసేపూ ఆమెలో క్షణక్షణానికీ భావాలు మారుతున్నాయ్.

"కట్నం విషయంలో మీ అక్కయ్యకెందుకు అంత పట్టుదల రజనీ! తనేమీ యివ్వలేని స్థితిలో లేదుగా."

"అది నా కనవసరం వేణూ. నాక్కావల్సింది, నీవు నన్ను కట్న కానుకలు లేకుండా వివాహమాడ్డానికి సిద్ధంగా ఉన్నావా? లేదా అన్నది."

వేణు కాస్త యిబ్బందిలో పడ్డాడు. తను రజనిని మనసారా ప్రేమిస్తున్నాడు. ఆమె లేంది తను బ్రతకలేడు. తన పెళ్ళికి అడ్డం వచ్చే ఏ సమస్యా లేదని సంతోషపడ్డాడు. ఇంతలోనే రజని చెప్పిన వార్త బాంబులా పడింది.

"మా నాన్నగారొప్పుకోరనే అనుకుంటాను" అస్పష్టంగా గొణిగాడు.

"నేను మీ నాన్నగార్ని పెళ్ళాడటానికి అనలేదే" వ్యంగ్యంగా అంది.

ధర్మపథం — గృహిణీ గృహ ముచ్యతే

—బులుసు వెంకటరమణయ్య

ప్రాచీన కాలంలో పురుషులకు ఉండే గౌరవం స్త్రీలకు లేదనీ, పురుషులు స్త్రీలను అన్యాయంగా అడుక్కి తొక్కివేశారనీ, పురుషుడు స్త్రీకి పుస్తె కడితే, ఇల్లు కూడా పుస్తె కట్టినట్లు ఇల్లు విడిచే అవకాశమే లేకపోయిందనీ కొందరు భ్రాంతి పడుతూ ఉంటారు. మన ప్రాచీనులను విమర్శిస్తూ, వారు చెప్పిన "గృహిణీ గృహ ముచ్యతే" అనే సూక్తి వయి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నదని చెప్పడమున్నూ ఉన్నది.

కాని, వయి అభిప్రాయం సరికాదు.

ఆశ్రమాలలో గృహస్థాశ్రమం ఉత్తమమైనదని పెద్దలందరూ సమ్మతించారు. భార్య లేకపోతే గృహస్థు కానే కాడు. గృహిణి లేని యిల్లు అడవిలాగే ఉంటుంది. గృహిణియే గృహలక్ష్మి. ఆమె యింట్లో ఉన్నప్పుడే యిల్లు కళకళలాడుతూ ఉంటుంది. ఇల్లాలు లేకపోతే, ఇల్లు లేదనే అనుకోవాలి. ఇల్లు ఉంటేనే గృహస్థుకు ముఖ్యమైన అతిథి పూజ మొదలైనవి సాధ్యమవుతాయి. అందువల్లనే గృహిణికీ, గృహానికి భేదం లేదని వివరిస్తూ "గృహిణీ గృహ ముచ్యతే" అని చెప్పబడింది.

యజ్ఞ యాగాదులు నిర్వర్తించడానికీ, వివాహోపనయనాది శుభకార్యాలు జరపడానికీ భార్యా భర్త లిద్దరూ పీటలమీద కూర్చోవాలి. శ్రీరాముడు అశ్వమేధయాగం చేసినప్పుడు సీతాదేవి సన్నిధానంలో లేనందున ఆమె సువర్ణ విగ్రహాన్ని ప్రక్కన ఉంచుకొని, ఆ యాగం జరిపిన సంగతి ప్రసిద్ధమే గదా! దీనివల్ల స్త్రీ పురుషు లిద్దరికీ సమానమైన హక్కు ఉన్నట్లు తెలుస్తూనే ఉన్నది.

మనుస్మృతిలో స్త్రీ ప్రాధాన్యం స్పష్టంగా వ్యక్తపరుపబడి ఉన్నది—

"ఏతా వా నేవ పురుషో
యజ్జాయా త్మా ప్రజేతి హ
విప్రాః ప్రాహుస్తథా చైతత్
యో భర్తా సాస్మృతాంగనా॥"

దీని అభిప్రాయం ఇది- "మగవానికి సంపూర్ణమైన పురుషత్వం, భార్యా, సంతానములతోగాని కలుగదు. మరియు భర్తయే భార్య- భార్యయే భర్త- అంటే భార్యాభర్తలకు భేదం లేదు."

మహేశ్వరుని అర్ధనారీత్వం స్త్రీ పురుషుల అభేదానికి తార్కాణం.

ప్రాచీనులు స్త్రీలకు సమాజంలో ఉన్నత స్థానాన్నే ఇచ్చారు. ఈ విషయం తెలుసుకోక "గృహిణీ గృహ ముచ్యతే" అనే దానికి విపరీతమైన అర్థాన్ని కల్పించడం తెలిసిన వారికి తగదు.

కాంచనగంగ

వేణుకి తన చెంప మీద ఎవరో ఛెళ్ళుమని ఇచ్చినట్లయింది. అతడిలో రోషం ముంచుకొచ్చింది.

"కట్నం లేంది మా నాన్న ఒప్పుకోరను కుంటాను— రజనీ" గంభీరంగా ఉందతని స్వరం.

"ఎందుకని వేణూ, నేను తెచ్చే కట్నంతోటే బ్రతికే స్థితిలో లేరే నాకు తెలిసినంతవరకూ మీ నాన్నగారు...?"

ఎదురుదెబ్బ కొట్టింది రజని.

"వాళ్ళు ఈ కాలం వారు కారు రజనీ. వారి ఆచారాలను వారు మారనీరు... ఉన్నా కట్నం కావాలనే అంటారు... ఈ చిన్న విషయంలో అనవసరపు అపార్థాలెందుకు?"

"మా అక్క ఆ కాలంనాటిది కాదు వేణూ! తను యివ్వగలిగే స్థితిలో ఉన్నా తన ఆదర్శాలను మార్చుకోదు... ఇంత చిన్న విషయంపై ఈ వాదోపవాదాలెందుకు?"

రజని మాటల్లో ఓడిపోలేదు.

"మీ నాన్నగారు కట్నం తీసుకుంటేనే గాని మన పెళ్లి జరగదంటే, నీవు నన్ను మరచిపో వేణూ. మరో డబ్బున్న అమ్మాయిని ప్రేమించు. నా అక్కయ్య మంచితనం నీకు అర్థంకాదు వేణూ. తన ఆశయాలకి విరుద్ధంగా నయినా నన్నే పెళ్లాడాలనుకుంటే, నేను ఉద్యోగం చేసి నా కట్నం డబ్బు నేనే స్వయంగా సంపాదించుకుని యిచ్చుకోవచ్చునని చెప్పింది. కానైతే నా ముఖం మరి చూడదు. ఏ ఆదర్శాలతో మమ్మల్ని పెంచిందో, ఏ ఆదర్శంతో అన్నయ్య పెళ్లి చేసిందో, ఆ ఆదర్శాన్ని నాకోసం బలి చేసుకోమనడానికి నా మనసూ ఒప్పదు. మా జీవితాలకోసం తన జీవితాన్నే త్యాగంచేసి విరాగిణిగా మారింది అక్కయ్య. ఆమె జీవిత కుసుమంలోని పరిమళాలు రెండే రెండు వేణూ! ఒకటి తన బాబా, రెండోది తన ఆదర్శం! నా స్వార్థం కోసం, ఆమె ఆదర్శానికి కళంకం ఆపాదించలేను."

చాలా ఆవేశంతో మాట్లాడుతోంది రజని.

"అందుకే చెబుతున్నాను. నీవు ఎంతో ధైర్యస్థుడివనుకున్నాను. కానీ ఇంత అల్ప విషయానికి తండ్రిని ఎదిరించలేని బలహీనత నీలో ఉందని నేను ఏనాడూ ఊహించలేదు. నీలాంటి పిరికివాడు నాలాంటి స్త్రీకి జీవితాంతం రక్షణ నివ్వలేడు వేణూ. కట్నం తర్వాత, కానుకల పేరిట కూడా... నన్ను వీధిలోకి గిరాటెయ్యొచ్చు, మీ నాన్నను పీడ్ చెయ్యడం కోసం..."

అవమానం భరించలేక చెంగున లేచాడు వేణు.

"నీలాంటి యువకులు ఆత్మవిమర్శ చేసుకోనంత వరకూ, సంఘంలోని దురాచారాలను ఎదిరించేపాటి ధైర్యాన్ని సంపాదించేంత వరకూ, ప్రేమ విలువ డబ్బుతో కొలవరాదనే నిజాన్ని తెలుసుకునేవరకూ, ప్రేమ జోలికి పోకూడదు వేణూ. పోతే ప్రతి ప్రేమకథా మనకథే ఔతుంది." ఆమె కంఠంలోని వణుకును అతడు పసిగట్టక పోలేదు.

"మీ అక్కయ్యకు మాత్రం యింత పట్టుదల ఎందుకు రజనీ?"

"పట్టుదలా, దృఢసంకల్పం లేందే చెడును ఎదిరించి సమూలంగా పీకిపారవేసే ఏ విప్లవమూ జరగలేదు ప్రపంచ చరిత్రలో వేణూ. ఈనాటి సమాజ వ్యవస్థ మారా

అంటే ప్రతి ఆడదానిలోనూ మా అక్కయ్యలాగా పట్టుదల కలగాలి. అనడే స్త్రీ జాతికి ముక్తి. ఐనా నీ ప్రశ్నకు జవాబు మా అక్కయ్య జీవితం వేణూ. ఇంతమాత్రం అర్థం చేసుకోలేని వాడివి, దాన్నేం అర్థం చేసుకోగలుగుతావ్. నీ హృదయం గాయపరచిందానికీ, నీ జీవితంతో చెలగాట మాడిందానికీ క్షమించు. నీవు నన్ను సులువుగా మరచిపోగలవని నాకు తెలుసు. నీవు మరచి పోలేంది, మీ నాన్నగారడిగే ఆ కట్నాన్ని మాత్రమే. గుడ్‌బై వేణూ." ఆమె తిరిగి అతడి వైపు చూడనన్నా చూడకుండా చరచరా నడచి వెళ్ళిపోయింది.

తన హృదయం మీద కొరడాతో కొట్టినట్టయి ఉలిక్కిపడ్డాడతను. అతను ఆవేశంతో, రోషంతో, ప్రతీకారంతో పాములా బుసలు కొట్టాడు.

కానైతే ఆమె అతనికి చాలా దూరంలో ఉంది.

* * *

ఇది జరిగి వారమైనా జరిగి ఉంటుంది. రజని చాలా ముభావంగా ఉంటోంది. ఆమెలోని సంచలనం అపర్ణకు తెలుసు. ఆ సంచలనాన్ని భరించి నిలబడ్డ వాడే ఆడదానిలో ఆత్మవిశ్వాసం కలిగేది. అందుకే మరి ఏ విషయాన్ని అడగలేదు.

ఆరోజు మామూలుగా యూనివర్శిటీకి తయారౌతోంది రజని. పోస్ట్ అన్న కేకవిని సుజన్ పరుగెత్తుకెళ్ళి ఉత్తరాల్ని తెచ్చాడు. అందులో ఒకటి రజనిది. 'ఆంటీ నీకో లెటర్' అంటూ ఇచ్చి, మిగతావి తీసుకుని ఎవరెవరివి వారి గదిలో పెడుతూ వెళ్తున్నాడు.

లెటర్ చేతిలోకి తీసుకుని చూచింది. అది వేణు దగ్గర నుంచి వచ్చింది. గబ గబా చింపి చూసింది. మరీ మరీ చదువుతోనే ఉంది. అలా చదువుతున్నంతసేపూ ఆమె ముఖం సంతోషంతో వెల్లివిరిసింది. ఇదంతా అపర్ణలో అనుమానాన్ని రేకెత్తించింది. రజని చేష్టలు వింతగా తోచాయి.

ఉత్తరాన్ని భద్రంగా మడచి బల్ల సొరుగులో ఉంచి, పుస్తకాల్ని తీసుకుని ఆత్రంగా పరిగెత్తింది రజని.

అపర్ణలో ఆ ఉత్తరం తను చదవాలన్న కుతూహలం ఎక్కువైంది. రజని అటు వెళ్ళగానే, ఆమె గదిలో ప్రవేశించి బల్ల సొరుగులోంచి ఆ ఉత్తరం తీసింది.

నీవు చేస్తున్న పని తప్పు అని అంతరాత్మ వారించింది. అయినా అపర్ణలోని సందేహమేదో తప్పులేదు అని వాదించింది. తెరచి ఆ ఉత్తరాన్ని చదివింది.


డియర్ రజనీ,

ఇన్నాళ్ళ నామౌనాన్ని నీవు తప్పుగా అర్థం చేసుకుని ఉంటావని నాకు తెలుసు. నేనం నీ స్వభావాన్ని ఎరుగనివాణ్ణి కాను. యూనివర్శిటీ వారికన్నా కాస్త పెద్ద టెస్టే పెట్టావు నాకు నీవు. అందులోనూ నీ విచ్చిన ప్రశ్నలు సామాన్యమైనవా? ఏ కంప్యూటరూ ఆన్సర్ చెయ్యలేవు. అలాంటి క్వెశ్చెన్ పేపరు నా ముఖాన గిరాటేసి పోయావు. అది ఆన్సర్ చెయ్యడానికి ఇంత టైం కావల్సి వచ్చింది. నేను కూడా సామాన్యుణ్ణేం కాను రజనీ. నీకంటే నేనేం తక్కువ తినలేదు. అంతయినా నీకు 'మొగుణ్ణ'య్యే వాణ్ణి. రెండాకులు ఎక్కువే చదివాను. అప్పటికీ ఆన్సర్లు యిస్తున్నాను: నంబర్ వన్. నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాన్. నెంబర్ టూ. నిన్ను ఈ ప్రపంచాన్నెదిరించయినా సరే పెళ్ళాడదలచుకున్నాను. (మానాన్న నెదిరించే ధైర్యం కూడా నాకు లేదన్నావు. గుర్తుంచుకో, దాని బదులు తర్వాత, తీర్చుకుంటాను.) నంబర్ త్రీ. వెరీ ఇంపార్టెంట్ పాయింట్. నేను నీనుండి పైసా కట్నం కానీ, కానీ కట్నం గానీ తీసుకోబోవడంలేదు. నంబర్ ఫోర్. మన పెళ్ళి నీ యింట్లోనూ జరగదు. మా యింట్లోనూ జరగదు. మా యింట్లో మా నాన్న జరగనివ్వడు. తెలిస్తే, తెలిసీ యింట్లో కాకుండా, నీ పెళ్ళి మీ అక్క దొంగతనంగా రిజిస్ట్రార్ ఆఫీసులో జరగనివ్వదు. అందుకే ఏ పేచీ రాకుండా, ఎవ్వరికీ తెలియకుండా వచ్చేనెల పదవ తారీఖున రిజిస్ట్రారాఫీసులో చేసుకుందాం. తర్వాతనే మీవారికీ, మావారికీ తెలియ చేద్దాం? పాపం మా నాన్నపై పిడుగు పడ్డట్టవుతుంది. మీ అక్కయ్యపై పన్నీరు చల్లినట్టవుతుంది. నాకు యింతగా ధైర్యం కలిగించిన నీవు, ఇది చదివి బెంబేలు పడిపోవుకదా. కాదంటే ఊరుకునే దెవరు? నీ కండిషన్స్ నేను పాటిస్తాను గాబట్టి, నా ఆర్డర్స్ నీవు వినాల్సుంటుంది. ఏం క్లాసులకి సరిగ్గా రావడం లేదులా ఉందే! ఇవాళ వచ్చెయ్యవోయ్ తొందరగా, నీకోసం ఎదురు చూస్తుంటాను రెండు కళ్ళతోటీ....

నీ వేణు.

ఉత్తరం చదివిన అపర్ణ నవ్వకుండా ఉండలేకపోయింది. రజనిని తను అమాయకురాలనుకుంది. ఎంత గడుసుది?!

నిజంగా రజని అదృష్టవంతురాలు. ఇంతమంచి హృదయం గల అబ్బాయితో తప్పకుండా సుఖపడుతుంది. అదే తనకు కావలసింది. రజని కూడా తన ఆదర్శాన్ని



నిలువగలిగింది. అంతకన్నా తనకు వేరే సంతోషంలేదు. ఒక్క బాబు మిగిలాడు. వాడి విషయంలో తన ఆదర్శాన్ని పాటించడం అంత కష్టమయిన పనేమీకాదు.

పదవతేదీనాడు ఉదయం నాలుగు గంటల నుండే సింగారించుకుని బయలుదేరింది, తొమ్మిది గంటలకు రజని.

మనసులో బెరుకుగానే ఉంది. అనవసరంగా మాటలు తడబడుతున్నాయ్. అపర్ణ శమనించి తనలోనే నవ్వుకుంది.

పన్నెండు గంటల సమయంలో యింటి ముందు కారాగింది. రజనీ, వేణూ నవ్వు ముందు పొమ్మంటే నవ్వుటూ భయం భయంగా లోపలికి వస్తున్నారు.

కాంచనగంగ

వారిని చూపిన అపర్ణ, పేపరు చదువుతున్నదల్లా ఏమీ తెలియని దానిమల్లే ఆహ్వానించింది. యిద్దరూ భయంగా ఆమె కెదురుగా వేర్వేరుగా కూర్చున్నారు. వివరి నోట్లోంచి మాట రావడం లేదు. వారి అవస్థకి పెద్దగా నవ్వబోయి ఆపుకుంది అపర్ణ.

"రవీ, రమా యిలా రండోయ్" అని కేకేసింది.

"కంగ్రాజులేషన్స్... విష్ యూ బోత్ ఎ హ్యాపీ మ్యారీడ్ లైఫ్" అంటూ చేతుల్లో గులాబీ మాలల్తో వచ్చిన అన్నా వదినల్ని చూసి ఆశ్చర్యంతో నోట మాట రాక నిలబడ్డ వారల్లా అలాగే సోఫాలో కూలబడి పోయారిద్దరూ.

రజని కళ్ళలో నీరు ధారగా కారుతోంది.

ఇద్దరూ ముందుగా అపర్ణకీ, తర్వాత రవీ, రమలకీ వంగి నమస్కారం చేశారు.


ఆశీర్వదించడానిక్కూడా నోట మాట రాక కంఠం బిగుసుకు పోయింది అపర్ణకి. ఆనందాశ్రువులు కళ్ళను మూసివేశాయి. ఆమెలో ఏవేవో భావనలు... ఏవేవో ఆలోచనలు.

తను ఏ ఆదర్శానికై, ఎవ్వరికై తన జీవితాన్నే కాలదన్ని నిలిచిందో ఆ ఆదర్శాన్ని విండిపోనివ్వకుండా నిలబెట్టారు రజనీ, రవీ అందరు అక్కలకీ, అలాంటి సహకారాన్నిచ్చే తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ ఉండడం అరుదు.

తను ఒక్క శ్రీధర్ విషయంలో తప్పితే అన్ని విధాలా అదృష్టవంతురాలు. తనకిక జీవితంలో ఏటువంటి కష్టాలూ లేవు. గులాబి పూవులాంటి తన జీవిత పుష్పంలో రవీ, రమా, రజనీ, వేణూ, సుజన్ అందమైన రేకులు. తన పట్టుదలా, ఆదర్శమే దాని పరిమళం.

శ్రీధర్ మాత్రమే ముల్లులా తన జీవితంలో జవాబు లేని ప్రశ్నగా మిగిలిపోయాడు.

[ఇంకా వుంది]



షాక్ ట్రీట్‌మెంట్

ఏ.వి. శర్మ



భయం ముందు పుట్టి దాన్నంటి పెట్టుకుని వెనకాతలే తను పుట్టాడని చలపతికి మాంచి నమ్మకం

"ఓరి పిరికి వెధవా..! ఒంటరిగా చీకటి పడ్డాక 'బజార్నంట తిరక్కు'" చిన్నప్పుడే తల్లి తను పిరికివాడని కన్‌ఫర్మ్ చేసేసింది.

'మా గాడొట్టి భయస్తుడండీ... ఉత్త అర్భకపు వెధవ.' హైస్కూల్లో కొచ్చాక కూడా తండ్రి తనని ఎవరికైనా అలానే పరిచయం చేసేవాడు.

ఁగుప్త మూతలాడుతూ వేస్తాల నెత్తి మీద డిప్పకాయలు వేసినా ఎదురు తిరిగి వద్దంటే తంతారేమోననే భయంతో మద్దెల వాయించుకుండని బుర్ర దించు కూర్చునేవాడు.

'కోతి బావకు పెళ్ళంట — పిరికిమనిషికి పెళ్ళంట'... అని చిన్నప్పుడే 'ఇది నీ పెళ్ళాంరా' అనేసుకన్న మరదలు పిల్ల సుబ్బలక్ష్మి ఏక క్కాలాడేది.

కాబోలు... తను భయస్థుడు కాబోలు, అలానే వుండాలేమో అనేసుకుంటూనే గబగబా పెద్దవాడయిపోవడం మొదలు పెట్టాడు చలపతి నట్టనడి మధ్యాహ్నం పడుతూంటే మనిషి నీడలా పొడుగ్గా 'భయం' చకచకా అతని కంటే ముందే పెరిగిపోయింది కాపోతే బుర్ర చురుకవడంతో తప్పకుండా టకటకా చదువుల మెట్లెక్కేశాడు. 'ఓర్నీ .. పిరికివెధవ్వయినా పిడుగువిరా.' లెక్కల మాష్టారు యస్సెస్సి పబ్లిక్ పరీక్షలో నూటికి మారూ తెచ్చుకుంటే, ఏది కాలాలపాటిలాగే ఉండరా అని దీవించేశారు.

జూనియర్ కాలేజీలో చేరాక నీలవేణి, రాజ్యలక్ష్మి, కళ్యాణి వీళ్ళు ముగ్గురూ తనని ఓ పట్టాన వదిలారు కాదు. ఆసరే తీసుకుంది స్పైన్సు గ్రూపేమో ప్రాక్టికల్స్‌లో యమ యాతన పడేవాడు. అంతకన్నా చులాగ్గా అరడజను మంది ఆడపిల్లల్ని ఏకబిగిన కవేయడం తేలికనుకున్నాడు... ప్రపంచాన్ని పాదయాత్ర చేసెయ్యడం సులువనుకున్నాడు. ఆ ముగ్గురి ముందూ వెధవది ఆఫ్టరాల్ క్లోరోఫాం ఇచ్చిన ఓ కప్పపిల్లని కొయ్యలేకపోవడం డామ్ ఇన్సల్టింగ్‌గా ఫీలయ్యాడు. తన శీలాన్ని శంకించి, ఘనమైన వ్యక్తిత్వాన్ని దెబ్బ కొట్టినంత విలవిల్లాడిపోయాడు. అయినా ఏం చేయాలో తోచలేదు. దాంతో రెండేళ్ళూ కాలేజీలో 'ఏక్ నిరంజన్' అనే బిరుదు మోసుకుంటూ 'నవ్వం..కోకు' అన్నట్టు గడిపేశాడు.

తను డిగ్రీలో కొచ్చేసరికి సుబ్బలక్ష్మి పైటలేసింది. ఆ వేసవి సెలవుల్లో వచ్చేసరికి గుమ్మటంలా, ముద్దబంతి పువ్వులా ముద్దుముద్దుగా 'బావా' అనేసింది తీయగా చూస్తూ,

'బాబోయ్' అనుకున్నాడు.

ఓ సాయంత్రం — ఒంటరివేళ డాబా మీద నన్నజాజులు ముస్తామంటూంటే జడకుచ్చుల్ని వయ్యారంగా ఊపుకుంటూ 'నన్ను సినిమాకి తీసికెళ్ళవా బావా' అన్న క్షణాన చలపతి గుండెల్లో రైలు బళ్ళు సూపర్ ఫాస్ట్‌గా పరిగెట్టేసెయ్

'అబ్బే .. ఏవరైనా చూస్తే' అన్నాడు బెరుగ్గా.

అంతే — అలంకరించుకుని బోల్డు ప్రేమగా వచ్చేసిన సుబ్బలక్ష్మి పురుగును చూసినట్టు లుక్కు విసిరింది 'హు' అనేసింది. 'దద్దమ్మా' అన్న ఎక్స్‌ప్రెషన్ పోటి పడేసి విసవిసా వెళ్ళిపోయింది 'హరి భగవంతుడా' అని ఊపిరి పీల్చుకున్నాడు.

సెలవులు నెల్లాళ్ళూ సుబ్బలక్ష్మికి ఒంటరిగా చిక్కకుండా యమ యాతన పడి తప్పించుకున్నాడు.

సరిగ్గా ముప్ఫయ్యో రోజున రైలెక్కి హాస్టల్లో పడ్డాడు

చిప్ప ప్రవాహంలోంచి కప్పపిల్ల పెద్ద చెరువులో పడ్డట్టయింది. చుట్టూ రంగు రంగుల రబ్బరు బొమ్మల్లా అమ్మాయిలు "హాయ్ హాయ్" అనుకుంటూంటే "-య్

ఆయ్...అంత బరితెగించేసి పోతున్నార్సుటి" అనేనుకుని గుండెమీద అమాంతంగా చేయేసుకున్నాడు.


ఓ పూట కాలేజీవింటి వస్తూంటే వలిని మ్యురిలా ఊగుతూ వచ్చి, భుజంమీద

షాక్ ట్రీట్‌మెంట్

చెయ్యేసి చొరవగా 'నాతో పిక్చర్ కొస్తావా' అనడిగేసరికి వణికిపోయాడు పిట్టలా. చెట్ల చాటువింటి అమ్మాయిలూ, అబ్బాయిలూ ఫక్కుమని ఫొల్లుమంటే చలపతిలో 'భయంగాడు' బిక్క మొగమేసి గొల్లు మన్నాడు.

అలా —

కాలేజీ అంతా "దద్దోజనం" "అంతా



రావు' వగైరా బిరుదుల్ని ధారావత్తంచేసేస్తే గుప్‌చిప్‌గ కాలేజీ వెళ్ళేసి పుస్తకాల్లో విడా పిడా కసి పట్టేసి డిగ్రీపాసయ్యాడు.

ఆ తర్వాత యూనివర్సిటీలో మా చదివే 'చలపతి అనే కోన్‌కిస్కా' ఎవడో క్లాస్‌మేట్స్‌కే తెలీనంత 'సైలెంట్ ఫెలో'లా సాగించేసి ఇక ఆ రెండేళ్ళ అనుభవం చాలన్పించేసి ఉద్యోగం వేటలో పడ్డాడు. 'యమ్మే చదివి ఆఖరికి యల్డీసి ఉద్యోగం అఘోరిస్తావటా పీనుగా' అని తండ్రి కూకలేశాడు 'లెక్చరర్ ఉద్యోగం వెలగబెట్టి ఏడవలేని వాడికి యమ్మే యెందుకంటా యమ్మే–' మావయ్య ఎద్దేవా చేశాడు. వీలాంటి అర్భకుడికి నా కూతుర్నివ్వనన్నాడు. ధాంధూంలాడి బండెక్కేశాడు. అమ్మ కళ్ళనీళ్ళెట్టుకుంది– ''ఓరి పిరికి సన్నాసీ విలారా ?'' అంటూ.

'హతోస్మి' అనుకున్నాడు. అంతా తనని పిరికాడనేసరికి మంటెక్కిపోయింది. ధడ్ ధడ్ లాడించేస్తూ సాహసాలు చేసెయ్యాలనుకున్నాడు. నడిరోడ్డు మీదనే ఏ బల్కీ బ్యూటీదో కొంగుపట్టుకు లాగేయాలనుకున్నాడు. ఏ క్రికెట్టో గబగబా నేర్చేసుకుని ఛాంపియనై సెంచరీలు కొట్టేయాలనుకున్నాడు.

రూంలో దిండుని గాల్లో విసిరేసి 'గిఫాఫ్' మని చేతిని కత్తిలా బిగించి తనని బ్రూస్లీ అనుకున్నాడు. కానీ రోడ్డుమీద కొచ్చేసరికి 'నిను వీడని నీడను నేనే' అని భయంగాడు వెంటపడేవాడు. దాంతో గాలి తీసిన బెలూన్‌లా ఆవేశం కాస్తా తుస్సున చల్లారిపోయేది. తను భయస్థుణ్ణని పూర్తిగా ఓ రోజు నిర్ధారణ కొచ్చేశాడు చలపతి

ఆ రోజు—

సంజె చీకట్లు కమ్మే వేళ, డాబా మీద పేము కుర్చీలో తీరిగ్గా వెనక్కివాలి వార పత్రికేదో పఠించేస్తున్న వాడల్లా వీధిగేటు చప్పుడికి కళ్ళజోడులోంచి తలెత్తాడు.

గుర్రబ్బండీ దిగిన సుబ్బలక్ష్మి గునగునా నడుస్తూ లోపలి కొస్తూంటే ఆ వెనకే అత్తయ్యా, మావయ్యా చిర్నవ్వుల్ని దారి పొడుగూతా పారబోస్తూ వచ్చి అమ్మని పలకరిస్తున్నారు.

దభేల్మని గుండెల్లో రాయి పడ్డట్టు, స్కైలాబ్ నెత్తిమీద రపీమని బ్రద్దలైనట్టు, పై ఆఫీసర్ తిడితే యల్డీసీ ఉద్యోగి బిక్కమొగ మేసుకొచ్చినట్టు, పెళ్ళాం కొట్టిన మొగుడిలా— అలా రకరకాల ఉపమానాలన్నిట్నీ ఏకంగా కలిపేసి అరవ అవియలూ, ఉగాది పచ్చడీ కలిపి కాక్‌టైల్ చేసేసినట్టు బెంబేలెత్తిపోయాడు.

'భగవంతుడా' అని ఆకాశానికేసి చేతులు చాచి కళ్ళు మూసుకు నిలబడ్డాడు.

''అబ్బా... ఏంటీ ప్రేమ... చాలా ధైర్యం అబ్బిందే.. కనిపించగానే ఏకంగా చేతులే చాచేస్తున్నావ్...''

సుబ్బలక్ష్మి పైకొచ్చి పలకరించే సరికి తన చేతుల్ని గభాల్న దించేసుకుని, తత్తరపడి బిత్తరోయి నిల్చున్నాడు

కత్తెరంటి కళ్ళని కనుక్కు కనుక్కు మనిపిస్తూ, జ్యోతిలక్ష్మికి జూనియర్‌లా వయ్యారాలొలికిస్తూ వచ్చి కుర్చీలో తనని కూలేసి, హాండిల్ మీద తను వాలి గోముగా జుట్టు చెరిపేసి ''ముహూర్తాలు పెట్టుకోడానికి వచ్చాం... పెళ్ళికి... నీతో కాదులే...'' అనేసి బాంబు పేల్చి తూనీగలా తుర్రుమంది.

పడబోయిన స్కైలాబ్‌ని అరచేత్తో అడ్డేసిన ధీరుడిలా మహానందపడి పోయాడు చలపాయ్ ఉరఫ్ చలపతి!

''సుబ్బలక్ష్మికి పెళ్ళి... కానీ తను కాదు మొగుడు''— ఇంతకన్నా హేపీ న్యూసేముంటుంది!

—భోజనాలయ్యాక వాళ్ళకి పెరట్లో పక్కలు వేసింది అమ్మ. తను మంచినీళ్ళు తాగడానికి వెళ్ళినప్పుడు ఒంటరిగా పట్టుకుని కళ్ళనీళ్ళు పెట్టుకుని—''విశేషంలాంటి పిల్ల. వరసైన సంబంధం... దేనికైనా కలిసిరావాలి– ఇంతకీ నీ ముఖాని కా అదృష్టం రాసిపెట్టి ఏడిస్తేనా''-జీరున ముక్కుచీది మెత్తగా చివాట్లేట్టింది అమ్మ.

తనేం తప్పు చేశాడో తెలీక, సుబ్బలక్ష్మి తన నొద్దనడంలో తన దోష మేమిటో అసలర్థంగాక, గ్లాసెడు నీళ్ళని గభాల్న మింగేయబోయి కొంబోయి ఉక్కిరిబిక్కిరైతే మళ్ళీ తల్లి ''పిచ్చి సన్యాసీ'' అని మెల్లగా గొణిగింది.

అక్కణ్ణుంచి తన గదిలోకెళ్ళి తలగడలో మొహం దాచుకుని 'ప్రపంచంలో బాధలన్నీ నావే'- అన్న శ్రీశ్రీకి జూనియర్‌లా ముఖం పెట్టాడు.

చీకట్లో స్టూలు మీద లాంతరు వెలవెలపోతూ రెపరెపలాడుతోంది. పైకీ... క్రిందకి పైకీ- విడతెగని ఆలోచన్లు... తను సుబ్బలక్ష్మికి తగడా లేక సుబ్బలక్ష్మే తనకు నప్పదా?- ప్రశ్న వేసుకునేంతలోనే తెలుగు సినిమాలో శోభనం సీన్లో హీరోయిన్‌లా తెల్ల చీరొకటి కట్టేసుకుని, మరీ తెల్లగా బుట్టెడు పూలు తల్లో పెట్టేసుకుని, ఎర్రని పెదాల మధ్య తాంబూలాన్ని నమిలేస్తూ అమాంతం వచ్చేసి, తలుపు



షాక్ ట్రీట్‌మెంట్

దగ్గరగా వేసేసి ఏకంగా వచ్చి చలపతి పక్కలో కూర్చుంది- అచ్చం ముగుడి పక్కలో పెళ్ళాంలా !

దాంతో మరింత గాభరా పడిపోయి వెనక్కి జరిగాడు.

మరింతగా కుక్కి మంచంలో వీపుని చలపతి వగముకి తాకిస్తూ, సర్రున అటు తిరిగి ఛాతీమీద చేతులేపి కళ్ళల్లోకి 'అదోలా' చూసింది.

ఇదేంటో అర్థమైనా అనేదన్నా అయితే కొంప మునుగుతుందన్న భయంతో 'అమ్మో వాళు' అన్నాడు.

"ఏంకాదు... అంతా కబురలో మునిగారు..." అనేసి ఇంకాస్త చొరవగా ముఖానికి ముఖం దగ్గరగా పెట్టేసింది.

పైటకొంగు ఈగోల మధ్య నెనోత్తి నెందుకడ్డం అన్నట్టు అరనిముషం ముందే జారి నడుం కింద్రకి పాకింది.

పజ్జెనిమిదేళ్ళ పడుచుపిల్ల అలా కవ్వించేసరికి, పాతికలోకొస్తూన్న కోడె వయసు కుర్రాడుగా వరి- కాస్త వేడి పుట్టింది. ఏదేదో చేద్దామనిపించింది. ఏం చేయటోగ్గా ఒళ్ళంతా వంకరు తిరిగి పోతోంది. ముఖం మీద వెచ్చగా మరదలుపిల శ్వాస.. చేతులు భుజాలచుట్టూ బిగుసుకోబోయి పాముకాటు తిన్నట్టు ఠక్కున ఆగాడు !

"ముహూర్తాలు పెట్టుకోవడానికి..." ఇందాకటి సుబ్బలక్ష్మి మాట 'పాపం స్మీ' అని హెచ్చరించేసినట్లు. చిన్నప్పుడు జీళ్ళు తిని, గాలిపటా లెగరేసి, క్లాసెగ్గొట్టే దార్లో మాష్టారు పట్టుకుని చితక్కొట్టేసి నప్పటిలా వణుకు. తాయెత్తుల సాయిబు తాగుబోతు కళలా విరజీరల్లో 'పాపభీతి' వణికించేసింది.

సుబ్బలక్ష్మి వెచ్చగా కమ్ముకుంటూంటే ప్రవరాఖ్యునికి ఏకలవ్యుడిలా గభాల్న లేచి, మంచందిగి దూరంగా జరిగి 'సారీ' అన్నాడు.

తలెత్తి 'నిన్ను మింగేస్తా రా వెధవాయా' అంటూన్న రాక్షసిలా ఇంతలేసి కళ్ళని అంత లేసి చేసేసి, వాటినిండా ఎర జీరల్ని గుప్పించేస్తూ వచ్చి కాలర్ పుచ్చుకుని కళ్ళల్లో కళ్ళు పెట్టి మరక్కుమన్పించి వెళిపోయింది.

తక్షణమే కూజాలోంచి నాలుగ్గ్లాసుల నీళ్ళని గడగడలాడించేసి, ఊపిరి పీల్చి, నెమలి తుడుచుకుని, మంచం మధ్యన కూలబడి గుండెమీద చెయ్యేసుకున్నాడు. అమ్మమ్మ... హమ్మమ్మమ్మ... ఎంతమాటంది ?

"నువ్వు మగాడివి కావూ"ట !

కాడూ !!

తను అచ్చంగా అసలైన సిసలైన మగాడో కాదో తేలేసుకుని, ఓ రాత్రంతా జాగారం చేసి, సుబ్బలక్ష్మిని ఒంటరిగా కలిసి ఏసేం మాట్లాడెసేగాలో, మరేంచేసేసి పారేయాలో నిర్ణయించుకునేసరికి వారం పట్టింది.

ఈలోగా సుబ్బలక్ష్మికి ఆ ఊళ్ళోనే నాగరాజారావుతో పెళ్ళి నిశ్చయమైపోయి శుభలేఖలు ముస్తాబై తయారై వచ్చేసినయ్.

ఆత్మీయత

నా రూపం లోని...
ఈ దోమల్ని,
నలుల్ని చూస్తుంటే...
నా ఆత్మీయుల్ని
చూస్తున్నట్లనిపిస్తోంది...
ఎందుకో తెలుసా . !...
వాటిల్లోనూ...
నా రక్తమే కదా...
ప్రవహించేది

— రాజిడి నరోత్తమ్‌రెడ్డి

"మగపెళ్ళివారి తరపున వస్తావా- ఆడపెళ్ళివారి వయిపా ?" వెడ్డింగ్ కార్డు యిస్తూ సుబ్బలక్ష్మి జోక్‌కట్ వేస్తూంటే 'ఆడాళ వైపు కూచో - మగాళ్ళవైపు వద్దు' అన్నంతగ బాధపడి పోయాడు.

అరిగిపోయిన రికార్డులా ముసలిబ్రాహ్మడి గొంతు గరగరలాడి మాంగల్యం తంతునానేన - అంటూంటే, గుండెల్నెవరో ఫెడీల్మని తంతూన్నట్టు విలవిలాడిపోయాడు.

చదివింపులయ్యాయి. ఓ వందరూపాయల నోటు ఇచ్చాడు కవర్లో పెట్టి - విప్పి చూసి వరదా అట్టే పెట్టేసుకుని ఖాళీకవర్ని చేతిలో పెట్టేసి మళ్ళీ 'అదోలా' నవ్వింది.

ఛ... తను పనికిరాడు... ఉత ఫూల్... వాళ్ళు కాపురానికెళ్తూంటే ముస్తాబుల్ని చూసి దిగాలు పడ్డాడు.

బయటికే రాబుద్ధికాక గదిలోనే ఉండిపోయాడు, వాళ్ళంతా వెళ్లేట్టంకి. అంతా బయలుద్దేరుతూంటే మేడమీదున్న గదిలోకి వచ్చి కాళ్ళకి దణ్ణం పెట్టింది సుబ్బలక్ష్మి.

తను సొంతం చేసుకోవాల్సిన ప్రాపర్టీని ఎవడో దోచుకుపోతున్నాడు రాజాలా ... జీవితంలో మొదటిసారిగా చలపతికి ఏడుపొచ్చింది.

కళ్ళు తుడిచి దగ్గరగా ఒక్కసారి లాక్కుని చంటిపిల్లాడిలా నుదుటి మీద ముద్దు పెట్టుకుంది.

"నాలాంటి దానికి నీలాంటి వాడు సూటవడు అయినా నీలాంటి మెతకమనిషి నాలాంటి పెంకి ఘటాన్ని భరించలేడు. ఆరోజు అంత దగ్గరగా వచ్చినా చొరవ చేయలేకపోయావు. కనీసం ఆఖరసారి ఇప్పుడైనా దగరగా లాక్కుని ముద్దు పెటుకునే ధైర్యమూ లేదు నీలో... ప్రేమని కాస్తంతైనా చొరవచేసి ... వ్య ... విన్నవి ఆడది ప్రేమిస్తుంది రావా..." అనేసి గబగబా వెళిపోయింది.

ఒంటరిగ పక్కమీద బోర్లాపడి బావురుమన్నాడు.

-సుబ్బలక్ష్మి కాపురానికెళిన మర్నాటి నుంచీ అమ్మ తవని రాత్రింబవళ్ళు పోరిపోరి పెళ్ళి సంబంధాల వేట సాగించింది.

వారానికో పిల్ల - ఎవరూ వచ్చరే !

కట్నాల వేలంపాట- నాన్నకి చాలవే ! !

ఈలోగా తనకి బ్యాంకిలో ఉద్యోగమొచ్చింది. దాంట్లో వెంటనే చేరిపోయాడు.

'నీ భయాన్ని పోగొట్టుకోవోయ్- లక్షణంగా పైకొస్తావ్' పాత ఆఫీసులో ఫేర్‌వెల్ పార్టీలో అంతా గ్రీట్ చేస్తూ అన్నారు.

—అప్పటికి బ్యాంక్‌లో చేరి నెల దాటింది. కేషియరు ఉద్యోగం ... చేతుల మీద గెంతులేసే పచ్చనోట్లు చూస్తూంటే గుండె గుబగుబలాడేది. అయినా ఆనెల్లాళ్ళలోనూ నాలుగుసార్లు వచ్చి, వచ్చిన ప్రతిసారీ తనవైపు 'అదోలా' చూసి వెళ్ళే ఒకావిడ రూపం బలేభలేగా అనిపించింది.

ఆత్రేయగారి లాంగ్వేజ్‌లోలా అది, ఇది ఆదోలా, భలే లాంటి అర్థాలేవో తొలిసారి తెలిపాయి గుండెల్లో షహనాయి మోగించాయి.

రోజురోజుకి ఆవిడ వచ్చే శుక్రవారం రోజు కోసం నిరీక్షణ పెరిగిపోయేది. సరీగ్గా

(44 వ పేజీ చూడండి)


ఉషా
చక్కటి రూపం ఏమాత్రం లోపం లేకుండా తయారీ
విశిష్టతలు
● చిరకాలం మన్నికకు, శబ్దం లేకుండా పని చేసేందుకు అనువుగా యంత్రంతో వైండింగ్ జరిగిన మోటారు
● మరింత ఎక్కువగా గాలి లభించేట్టు పంకా రెక్కలను వాయు ప్రసరణ శాస్త్ర రీత్యా అమర్చారు
● డబుల్ బాల్ బేరింగ్‌లు
● 2,500 డీలర్/సర్వీసు కేంద్రాలు.
● 60కి పైగా దేశాలకు ఎగుమతి
ఉషా
అద్భుతమైన నాణ్యతకు ప్రతీక

ఫాలాక్షుని డైరీ

పొగా ? ఆరోగ్యమా ?

'పొగ త్రాగని వాడు దున్నపోతై పుట్టున్' అని గిరీశం చేత గురజాడ చెప్పించడం ఎలా వున్నా యీనాటి డాక్టర్లు పొగ త్రాగడంవల్ల నూటొక్క వ్యాధులని వక్కాణిస్తున్నారట. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏకగ్రీవాభిప్రాయానికి వచ్చి పొగ త్రాగుతావా, లేక ఆరోగ్యంగా వుంటావా? ఏదోటి తేల్చుకో అని నినాదాన్ని సృష్టించిందట. బ్రిటనులో పొగ త్రాగటం వలన ఏటికి 35 వేల మంది చనిపోతున్నారనీ యీ సంస్థ లెక్కలుతీసిందట.

గజరాజు విరహం !

సేలంలోని సుకవనేశ్వరుని కోవెలకు చెందిన 19 ఏళ్ల రాజగణపతి అనే ఏనుగు ఆ వూరికి సర్కసుతో వచ్చిన వో ఆడ ఏనుగును చూసి ప్రేమించి, ఆ ప్రేమ ఫలించక పోయే సరికి మదంతో పిచ్చెత్తి ఘీంకారం ఆరంభించిందట. దాంతో కోయంబత్తూరు నుంచి ప్రత్యేక మైన డాక్టర్లు వచ్చి రోగ పరిశీలనలు జరిపి, యిది కేవలం కామ సంబంధమైనదే! రాజగణపతి మంచివయస్సులో యవ్వనంలో వున్నందువల్ల, ఆడ ఏనుగుతో కూడక పోయినందువల్లా యీ పరిస్థితి ఏర్పడిందని నిర్ణయించి ప్రకటించారట.

సిటీబస్సులో చిన్నపిల్లల తలల గంపలు !

మద్రాసు విరుగంబాకా నుంచి ప్యారిస్‌కార్నర్ వైపు వెళ్తున్న సిటీబస్సు వడపళనికి వచ్చేసరికి ఆ బస్సులోని రెండు గంపలలోంచి రక్తంబొట్లు క్రింద పడడం చూసి, కండక్టరు ఆ గంపలసొంతదారిణిని ఏమున్నాయి అది అనడిగితే ఆమె మేకలు కోసి పట్టుకెళ్తున్నాం అన్నదట. మేకలు కోసి తట్టలో వేసి వాటి మీద పూవులు సర్ది పెట్టడం ఏమిటో అర్థం కాని కండక్టరు ఆ పువ్వులు తీసి చూపించు అని అడుగుతూనే పూవులు లాగేసరికి లోపల ఆరుగురు పసిపిల్లల తలలు న్నాయట. మరో గంపలో. . .?

డబ్బేకావాలి !

న్యూయార్కులో వో సుందర యువతీమణి గున్‌కాన్‌స్టాంట్‌లోని వో పెట్రోలు బంకుకు వెళ్లి తన కారుకు పెట్రోలు పోయించుకుని, బిల్లు చెల్లించకుండా వోయీ పెట్రోలుబంకు యజమానీ, నీ వద్దనున్న పెట్రోలు నా కారులో పోసితివి. నా వద్ద డబ్బు లేదు. రా, రమ్మా, నా యవ్వనాన్ని అనుభవించుము అన్నదట. ఆమె వూహించినట్టు యువకు డెగిరి గంతేయక నాకు డబ్బు కావాలి అని మారామడి వేసి నలుగుర్ని కేక లేసి పిలిచాడట.

సహగమనం !

జైపూరులో 62 ఏళ్ళ సోనా కన్వార్ అనే సుమంగళి తన భర్త చనిపోడంతోనే తనకూ ఆ జీవితమనవసరమని నిర్ణయించుకుని, చితిమీదికి ఎక్కి భర్త తలను తన ఒడిలో పెట్టుకుని, ఆ చితికి తానే నిప్పంటించుకుని మంటల్లో మసై పోయిందట. ఏడుగురు పిల్లల తల్లయిన యీమెకి విధవగా తాను బతుక యిష్టపడటం లేదని, సహగమనమే తనకానందమనీ చుట్టు పక్కలవారి సన్నిహితులకూ, హితులకూ చెప్పి మరీ యీ పని చేసిందట.

కొంపకి నిప్పంటించుకోడానికి కిరోసిన్ యిచ్చిన అధికారి !

మొరాదాబాదుకు చెందిన రామ్‌పూరులోని వో పౌరుడు కిరోసిన్ కావాలని డిస్ట్రిక్ట్‌సప్లయ్ ఆఫీసరుగారిని బతిమాలితే ఏంట చెరకుగా అయితే యిచ్చేది లేదని, కావాలంటే కొంపకు నిప్పంటించుకుంటానని అర్జీ పెట్టుకుంటే వో రెండు లీటర్లు ఇస్తానని అనే సరికి ఆ పౌరునికోపం వచ్చి అలాగే అప్లికేషను పెట్టాడట. ఆఫీసరుగారుదాని మీద శాంక్షను రాస్తే, సెక్షనులో ఫలానా షాపులో తీసుకో అని రాసి పారేశారట. ఈ దరఖాస్తునా పౌరుడు లైసెన్సింగ్ పత్రికల వారికి చూపాడట.

స్వేచ్ఛలో ప్రమాదం !

పాండిచ్చేరికి సమీపంలో వున్న ఆరోవిల్లిలో ఆస్ట్రేలియా దేశానికి చెందిన రవుదా అనే వో అమ్మాయి సముద్రపు ఒడ్డున చిన్న పాక వేసుకుని అందులో విడిగా, స్వేచ్ఛగా వుంటూందట. ఒక నాటి అర్ధరాత్రి ముఖానికి ముసుగు వేసుకున్న వో వ్యక్తి ఆ పాక తలుపులు పీకి, లోపలకు వెళ్ళి కత్తి చూపి, ఆమెను బెదిరించి మూడు వేల కిమ్మత్తు చేసే టేపు రికార్డరు ఎత్తుకు చక్కా పోయాడట.

అతివిలువైన గడియారం !


ప్రపంచ దేశాలలోనే గడియారాలు తయారు చేయడంలో సుప్రసిద్ధమైన స్విట్జర్లాండు ఇప్పుడు కొత్తరకం గడియారాలను చేస్తోందట. 1.98 మి. మి. ఎత్తు, 24.6 మి. మి. వెడల్పు, 29.6 మి. మి. పొడుగూవున్న చేతిగడియారాన్ని బంగారంతో చేస్తోందట. ఈ గడియారం వెల అరవై రెండు వేలట. ఎవడైనా మణికట్టుదగ్గరకు చేతిని నరికి తీసుకు చక్కాపోగలడు జాగ్రత్త!

'నవ్‌రంగ్' తర్వాత 'శంకరాభరణం' !

శంకరాభరణం సినిమా నెల్లూరులో ఆ వూరికి చెందిన స్టేట్ బ్యాంకు మెయినాఫీసులో టైలర్‌గా పని చేస్తున్న మొదలి రఘురామశాస్త్రి నలభై ఏడు సార్లు చూశారట. ఆయన 20 సంవత్సరాల క్రితం రిలీజయిన శాంతారామ్ 'నవ్‌రంగ్' ముప్పయి మూడు సార్లు చూశారట.

భర్త మరణం—భార్య ఆత్మాహుతి !


అకోలాలో మంగళాదేవిఖుషాల్‌దాస్ అనే ఆవిడ తన భర్త గుండెనొప్పితో ఆసుపత్రిలో మరణించగా తాను వంటింట్లోకి పోయి, లోపల గడియవేసుకుని మీద కిరసనాయిలు పోసుకుని, నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నదట. ఇద్దరు పిల్లల తల్లి అయిన యీమె తన భర్త లేని జీవితం తనకు అనవసరమని మరణ వాఙ్మూలంలో పోలీసులకు తెలియజేసిందట.



బొమ్మల మహాభారతం — సైన్య సమీకరణ — మండపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)





సంధ్య క్లినిక్ నుండి బయటపడి ఆటో చేసుకుని, టాక్సీ స్టాండుకు వచ్చింది. అక్కడ టాక్సీ మాట్లాడుకుని, గుంటూరు బయలుదేరింది టాక్సీలో గిరిజ తనకు వ్రాసిన కవర్ను చింపింది అందులో రెండు ఉత్తరాలు వున్నాయి. ఒకటి తనకు! ఒకటి గిరిబాబుకు!

డియర్ సంధ్యా!

నీవు నాకు ప్రాణమిత్రురాలివి నీవల్లనే నేను బ్రతుకగలిగాను నీ ప్రోత్సాహంతోనే జీవితంమీద ఆశలు పెంచుకున్నాను. కానీ సంధ్యా! అందరూ నీలాంటివారు కారుకదా?

నా నవలను వచ్చే వారంనుండీ ఎత్తేస్తారు! రచయిత్రిగా నాకు గోరీ కట్టేస్తారు! అందరూ నన్ను గేలి చేస్తారు. ఆ అవమానభారం నీ అనునయ వాక్యాలవల్ల తగ్గదు. రచయిత్రిగా చచ్చాను.

ఆ ఏడ్పుతో నేనుంటే, ముఖం అంతా దుఃఖంతో మలినమై పోయివుంటే, అప్పుడే గిరిబాబు వచ్చి, ఎదురుగా నిలబడ్డాడు అతడు అసహ్యించుకున్నాడు అతని తప్పులేదు.

ఇంక నేనెందుకు బ్రతకాలి? అందుకే వెళ్ళిపోతున్నాను

— గిరిజ

సంధ్య కండ్లలో నీరు తిరుగగా, రెండో ఉత్తరాన్ని చదివింది

డియర్ గిరిబాబూ!

క్షమించండి! మిమ్ములను నేను కావాలని మోసం చేయలేదు. నాకు అందచందాలు లేవని తెలుసు! అయినా, సంధ్య అంటూండేది! నీ హృదయాన్ని గ్రహించినవాడెవడో, నిన్ను ప్రేమిస్తాడే – అని, ఆశబెడుతూ ఉండేది

నా కథ చదివి, నన్ను మీరు ప్రేమిస్తున్నానని

(గత సంచిక తరువాయి)

జాబు వ్రాశారు మీరు నా హృదయాన్ని ప్రేమిస్తున్నారని భ్రమించాను. ఆశలు పెంచుకున్నాను. అలా ఎందుకు చేశానో నాకే తెలీదు. నన్ను మన్నించండి! ఇన్నాళ్ళ నన్ను ప్రేమించి, ప్రేమలేఖలు వ్రాసి, నా హృదయన్ని ఆనంద పర్చారు. చాలా కృతజ్ఞురాల్ని.

ఇక నాకు ఏ ఆశ లేదు అందుకే వెళ్ళిపోతున్నాను. కానీ, నాకోసం ఒక్క కన్నీటిబిందువు అర్పించగలరా? చాలు! నా కింకేమీవద్దు.

మీ జీవితాన్ని సుఖమయం చేయగల అందగత్తెను మీకు భార్యగా ప్రసాదించమని దేవునికి నా ప్రార్థన.

— గిరిజ

అరగంట తరువాత టాక్సీ శ్రీదేవి టుబాకో కంపెనీ ముందు ఆగింది. టాక్సీలోనుండి దిగే సంధ్యను, అన్నపూర్ణమ్మ ఎదురొచ్చి కౌగిలించుకుని 'సంధ్యా! సమయానికొచ్చావు, రా! గిరిబాబు రాత్రి అన్నం తినలేదు! తన గదిలో తలుపు వేసుకొని ఉన్నాడు. ఎన్నిసార్లు పిలిచినా గది తలుపు తీయడంలేదు. మీ బాబాయి పిల్చినా, 'నా కన్నం వద్దు! మీరు పొండి!' అంటున్నాడు గాని, తలుపు తీయడంలేదు! ఏం జరిగింది? ఏం ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నాడు?'' అని ఆత్రంగా, దిగులుగా అడిగింది

''పదండి! చెబుతాను!'' – అంటూ సంధ్య, గిరిబాబు రూంకు దారితీస్తుంటే, అన్నపూర్ణమ్మ సంధ్యను, అనుసరించింది. సంధ్య గిరిబాబు రూంముందు ఆగి, ''అన్నయ్యా!'' అని పిలుస్తూ, రూం తలుపు తట్టింది.

''ఎవరూ? సంధ్యా??'' అని లోపల్నుండి వినిపించింది.

'అవును! అన్నయ్యా! తలుపుతీయ్''

కొద్ది క్షణాల తరువాత, గిరిబాబు తలుపు తీశాడు. తలుపునెట్టుకుని సంధ్య లోపలికెళ్తుంటే, సంధ్య వెంట అన్నపూర్ణమ్మ కూడా వెళ్ళింది.

గిరిబాబు రూం అంతా గంద్రగోళంగా ఉంది. సగం కాల్చిన సిగరెట్ పీకలు రూంనిండా అస్తవ్యస్తంగా పడి ఉన్నాయి. రూంలో పొగకు పొగతాలూకు ఘాటు చాలానేఉంది. గిరిబాబు బెడ్ అస్తవ్యస్తంగాఉంది. గిరిబాబురేగినజుట్టుతో, ఎర్రగా జోతుల్లాగా మండే కళ్ళతో, ఉబ్బిన ముఖంతో – రాత్రంతా నిద్రలేని వానివలె ఉన్నాడు.

రూంలో కెళ్ళగానే సంధ్య కవర్ను గిరిబాబు చేతిలో పెట్టింది కవర్తీసి అందులోని



జాబులను పై పైన చూసి, షాక్ తిన్నట్లుగా, సంధ్యవంక చూశాడు

"నాయనా! ముందు అన్నంతినరా! తర్వాత మాట్లాడుకోవచ్చు!" అన్నది అన్నపూర్ణమ్మ ఏడ్పుకంఠంతో.

"అమ్మా! నీవుముందు రూంలోనుండి వెళ్లు! సంధ్య, నేనూ ఏకాంతంగా మాట్లాడుకోవాలి!" అంటూ గిరిబాబు తల్లిని భుజాలు పట్టుకొని రూంలోనుండి బయటకు పంపి, రూం తలుపుమూసి, గడియపెట్టి, మంచంమీద కూర్చుంటూ అన్నాడు, "సంధ్యా! నీకు గిరిజ తెలుసునా?!"

సంధ్య, ఒక కుర్చీని గిరిబాబు మంచం దగ్గరగా లాక్కుని, "ఆ జాబులు చదువు తెలుస్తుంది!" అన్నది.

గిరిబాబు జాబులు రెండూ చదివాడు గిరిబాబు కండ్లనుండి రెండు కన్నీటిబొట్లు ఉత్తరాలమీద రాలాయి

"గిరిజ... చనిపోయిందా?!"

"ఇంకా లేదు! మత్తులోపడి ఉన్నది ఆ మత్తులోనుండి బయటపడితేగాని బ్రతకదంటున్నాడు, డాక్టర్! గిరిజ మత్తు వదల్చడానికి డాక్టర్ అనేక మందులు వాడాడు అందరూ గిరిజ చెవిలో గొడవగా మాట్లాడి, ఆమెను మేల్కొలపాలని తంటాలుపడ్డారు నేను వేకువఝామున నాల్గు గంటలనుండీ ఆమె చెవిలో గొడవ చేశాను ఆఖరుగో గిరిబాబు అన్నాను 'నేనే, గిరిబాబును! నీకోసం వచ్చాను!' అన్నాను గిరిజలో చలనం కనిపించింది నీవు వచ్చి ఆమెను .. బ్రతికిస్తావన్న ఆశతో వచ్చాను!"

గిరిబాబు ఆవేశంగా లేచి, రూంలో అటూ ఇటూ తిరుగుతున్నాడు

"అన్నయ్యా! నాది ఓ చిన్న రిక్వెస్టు! గిరిజ నాకు రాసిన జాబు చూశావుకదా? గిరిజ నాకు ముఖ్యం! ఆమె చనిపోతే — ఇక జీవించినంత కాలం నీ ముఖం చూడను ఈరోజే — నా ఉద్యోగానికి రాజీనామా ఇస్తున్నాను!"

"సంధ్యా! అయాం సారీ! నేను ఆమెను ఏమీ అనలేదు!"

"నాకు తెలుసు! నీవు ప్రేమ పైత్యంలోపడి, ముఖంగూడా చూడకుండా గిరిజతో ప్రేమాయణం జరిపావు. నీవు మూర్ఖంగా రచయిత్రి గ్లామర్ భ్రమలోపడి, రచయిత్రి ప్రేమికుడినని అనిపించుకోడానికి అన్నెంపున్నెం ఎరుగని ఆమె జీవితంతో ఆటలాడావు ఆమెను చూశావు. అందగత్తె అనిపించలేదు తప్పుకున్నావు తను అవమానంతో దహించుకునిపోయింది. ఇప్పుడు గిరిజ తరపున నిన్ను ముష్టెత్తడానికి రాలేదు నా గిరిజ అభిమానవంతురాలు! దాని అభిమానాన్ని నీ ముందు హీనపరచను కానీ, గిరిజ నాకు కావాలి! గిరిజలో ఉన్న ఆత్మసౌందర్యమూ, హృదయౌన్నత్యమూ చూడలేని గ్రుడ్డివాడవు నీవు అయినా నేను కానురా! విజయవాడ వెళ్దాం! కొద్దిసేపు నాటకం ఆడు! గిరిజను ప్రేమిస్తున్నట్లుగా నటించు. గిరిజను బ్రతికించు గిరిజకు ఎందరో అభిమానులు ప్రేమలేఖలు వ్రాశారు, ప్రేమిస్తున్నాం అన్నారు భాగ్యవంతులం, నిన్ను సుఖపెడుతాం అని వ్రాశారు. అయినా మూడొందల రూపాయల జీతగాడివి, ఎవ్వరూ లేనివాడివి అని నీవు రాసుకున్న లేఖ చూసి నీయందు దాని హృదయం ద్రవించింది..."

"సంధ్యా! నీకు అన్నీ తెలుసా?"

"నీవు, గిరిజ ప్రేమలేఖలు రాసుకోవడం తెలుసు నిన్ను చాటుగా చూడాలని అది అంటే రహస్యంగా దానికా అవకాశం కల్పించాను ఒక రోజున అది సుమన అని పేరు పెట్టుకొని వచ్చింది నీకు పరిచయం గూడా చేశాను గుర్తుందా?"

"ఓ! సుమన! అయితే సుమనే గిరిజా?!"

"అవును!"

"నేను నమ్మను! సుమన చాలా ఫ్యాషన్ బుల్‌గా, సోఫిస్టికేటెడ్‌గా ఉందే?"

సంధ్య విషాదంగా నవ్వింది

"గిరిబాబూ! ఆడదాని సంపూర్ణమైన అందం చూడాలంటే మనోనేత్రం కావాలి మిస్టర్! మంచి చీరను కట్టుకొని, టాయిలెట్ అయితే ఎటువంటిదాన్ని చూసినా లొట్టలు వేస్తారు మీ మగవారు! కానీ, గిరిజలాంటి రచయిత్రికి - ప్రపంచం అంతా ఎదురుతిరిగి తనను రచయిత్రిగా చంపి, సమాధి చేయబోతున్నారని తెలుసుకుని, ఆ క్షోభతో అలంకారాలు లేక, కన్నీరు మున్నీరుగా ఏడుస్తుంటే నీవు చూశావు ఆమెలో నీకు అందవికారం కనుపించి ఉండవచ్చు ఆమె అప్పుడు . నీవు తన కన్నీరు తుడిచి ధైర్యం చెబుతావని ఆశించింది. కానీ, పిరికివాడిలా తప్పుకున్నావు నీలాటి పిరికివాడికి మనస్సు పారేసుకున్నానని, సిగ్గుపడి చచ్చింది ఆ తరువాత తనను చంపుకుంది"

"సంధ్యా! పద! విజయవాడ వెళ్దాం!"

సంధ్య ఆశ్చర్యంగా గిరిబాబువంక చూసింది గిరిబాబు పెద్ద అంగలతో రూంలోనుండి వెలుపలికి వస్తూ, "సంధ్యా! మనకార్లో విజయవాడ వెళ్దాం పద!" అన్నాడు

మరుక్షణంలో గిరిబాబు కారు నడపుతుండగా, సంధ్య ఆతృతగా కార్లో కూర్చునివుండగా కారు విజయవాడవైపు దూసుకుని వెళ్లింది.

* * *

మధ్యాహ్నం రెండు గంటలదాకా సంధ్య క్లినిక్‌లో గిరిజ రూంముందు కూర్చునివుంది గిరిజ తల్లి కొంచంసేపు, గిరిజ చెల్లి కొంచంసేపు సంధ్యకు కంపెనీ ఇచ్చారు. గిరిబాబు, గిరిజ రూంలో వున్నాడు సంధ్య నడుమ, నడుమ గదిలోకి కాఫీ, టిఫెన్‌లు పంపుతున్నది

రెండింటికి డాక్టర్, గిరిజ గదిలోనుండి వెలుపలికి వస్తూ, "మిస్! గిరిజ ఈజ్ ఔట్ ఆఫ్ డేంజర్ నౌ!" అని వెళ్లిపోయాడు

సంధ్య గిరిజ గదిలోకి వెళ్లి చూసింది గిరిజ తలదగ్గర దిండ్లు ఎత్తుగా పేర్చబడి వున్నాయి గిరిజ వాటిని ఆనుకుని వుంది గిరిబాబు బెడ్‌కు ప్రక్కనే ఉన్న కుర్చీలో కూర్చుని, కాఫీ కప్పును చేతపట్టుకుని ఒక్కో చెంచా గిరిజ నోటికి అందిస్తున్నాడు గిరిజ కండ్లు తెరుచుకుని చూస్తున్నా, అందులో తెలివి ప్రతిఫలించడంలేదు

జరిగిన కథ — 20 : సంధ్య, స్వరూపరాణి స్నేహితురాండ్రు సంధ్య గుంటూరులో టైపిస్టుగా పనిచేస్తోంది ఆరోజు స్వరూపరాణి పెండ్లిచూపులు అవటంవలన రోజాకంటే ముందుగా విజయవాడకు వస్తున్న సంధ్య ట్రయిన్‌లో పెండ్లికొడుకు హరికృష్ణను చూసి, అతను స్వరూపరాణికి తగడను కొంటుంది అతన్ని తన ప్రక్కన ఊహించుకొని ఆనందిస్తుంది హరికృష్ణ విషయంలో ఎటూ తేల్చి చెప్పలేకపోతుంది స్వరూపరాణి సంధ్య హరికృష్ణ ఇంటికి వెళ్ళి అతని తల్లి భ్రమరాంబను, చెల్లి మల్లికనీ తన వాక్చాతుర్యంతో ఆకట్టుకొంటుంది గిరిజ తన జీవితంలో జరిగిన మరుపురాని సంఘటనను ఒక కథగా వ్రాసి చదవమని సంధ్యకిస్తుంది. ఆ కథను చదివిన సంధ్య బాధపడి, దాని ఆఖరు పేరాను కొంచెము మార్చి వారపత్రికకు పంపిస్తుంది హరికృష్ణ, స్వరూపరాణిని పెండ్లి చేసుకోవటానికి ఇష్టపడడు. అతను సంధ్యకు పెండ్లి అయిందో లేదో తెలుసుకోవటానికి అనేక ప్రయత్నాలు చేస్తుంటాడు. హరికృష్ణను తనవాడిగా చేసుకోవటానికి కృషి చేస్తూంటుంది సంధ్యారాణి. ఆదర్శభావాలు గల యువకుడు గిరిబాబు. కట్నం లేకుండా ప్రేమించి పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. అతనికి ప్రేమించే విధానంతోపాటు కొన్ని పథకాలను కూడా సూచిస్తుంది సంధ్యారాణి పత్రికలో పడిన గిరిజ కథ చదివి నలుగురూ నానారకాలుగా అనుకుంటున్నారని విని, ఆమెతోపాటు బాధపడుతుంది సంధ్య. మధు మల్లికల మధ్య రహస్య ప్రేమాయణం సాగుతూంటుంది మధు కోరికమీద అతను నేర్చుకునే టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరుతుంది మల్లిక గిరిబాబు, మల్లికలు ప్రేమించుకొనేట్లుచేస్తే, తను హరికృష్ణకు చేరువవ్వచ్చనుకొన్న సంధ్య ఆశలు నిరాశలౌతాయి. తన కథను గురించి అభిమానులు పంపిన ఉత్తరాల్లోని ఓ రెండు ఉత్తరాలను సంధ్యకు చూపిస్తుంది గిరిజ. హరికృష్ణ కోరికమీద విజయవాడలోని కొన్ని ముఖ్యమైన ప్రదేశాలను చూపిస్తుంది సంధ్య తన కథ చదివి నేరుగా పెండ్లి చేసుకొంటానని వ్రాసిన గిరిబాబు ఉత్తరాన్ని సంధ్యకు చూపించి, ఆమె సలహా తీసుకుంటుంది గిరిజ. లోలోన ఒకరినొకరు పరస్పరము ప్రేమించుకొంటున్న హరికృష్ణ, సంధ్యలు మల్లిక పెండ్లి చేసి, తాము వివాహం చేసుకోవాలని అమరావతిలో నిర్ణయించుకుంటారు. గిరిబాబు గిరిజల మధ్య ప్రేమ, లేఖలద్వారా సాగుతూంటుంది హరికృష్ణ సంధ్యను, మల్లిక మధును పెళ్లి చేసుకోవటానికి భ్రమరాంబ ఆనందంగా ఒప్పుకొంటుంది. కోలాహలంగా వున్న హరికృష్ణ ఇంటికి భ్రమరాంబ అన్న కేశవయ్య వచ్చి, ఆమె అసలు రహస్యం బయటపెట్టి వాళ్ళను దుఃఖసాగరంలో ముంచిపోతాడు.

స్వయంవరం

గిరిజ సంధ్యవంక చాలాసేపు చూసి "సంధ్యా!" అన్నది.

సంధ్య ఆనందంగా గిరిజను సమీపించి బెడ్‌మీద కూర్చుని "ఎలా ఉంది?" అని అడిగింది.

'నిద్ర వస్తున్నది ..'

"సంధ్యా! డాక్టర్, గిరిజను నిద్రపోకుండా చూడమన్నారు!" అన్నాడు గిరిబాబు

"నన్ను ఉండమని నీవు వెళ్ళిపోతావా? లేక నీవు ఉండి నన్ను వెళ్ళిపొమ్మంటావా?"

"నేనే...ఉంటాను...నీవు.. ఇంటికెళ్ళి ... రా!" అన్నాడు గిరిబాబు తలవంచుకుని

సంధ్య ఇద్దర్నీ మరోమారు చూసి 'గుడ్ బై చెప్పి' గదిదాటి, క్లినిక్‌దాటి రిక్షాఎక్కింది ఇంటి కెళ్ళడానికి.

గిరిజ బ్రతికి, బయటపడినందుకు సంధ్య సంతోషించింది. కాని గిరిబాబు గిరిజను ప్రేమిస్తాడా? పెండ్లి చేసుకుంటాడా? ఏమో! గిరిబాబు గిరిజను ప్రేమించాడు. మొదటిసారి గిరిజనుచూసి షాక్ తిన్నాడు ఇంటికెళ్ళిపోయాడు. అన్నం తినలేదు, నిద్రపోలేదు! అంటే గిరిజను పూర్తిగా మనస్సులోనుండి త్రోసివేయలేకపోవడం వల్లనేగా? చూడాలి! వాళ్ళ ప్రేమ ఫలిస్తుందో లేదో

సంధ్యకు అప్పుడు జ్ఞాపకం వచ్చింది-ఆరోజు ఉదయం తను గుంటూరువెళ్ళి హరికృష్ణ గారింట్లో మల్లిక పెండ్లివిషయం, తన పెండ్లి విషయం చర్చించాలని కానీ తను గిరిజ గొడవ వలన వెళ్ళలేదు వాళ్ళు ఎంత అపార్థం చేసుకుంటారో. హరికృష్ణ ఏమనుకుంటాడు? ఏదో అవాంతరం వచ్చి ఉండొచ్చు అని ఊహించి ఉంటాడా? ఏమైనా తను ఇంటికివెళ్ళి అన్నం తిని, గుంటూరుకు బస్‌లో బయలుదేరాలి! - అనుకుంది సంధ్య

రిక్షాదిగి, డబ్బులిచ్చి ఇంట్లోకి అడుగు పెట్టింది సంధ్య

ఇల్లంతా గంద్రగోళంగా ఉంది. సంధ్య మేనత్తలంతా కట్టకట్టుకుని ఒక్కసారే వచ్చారు - చిన్న చిన్న పిల్లాజెల్లలతో. సంధ్య తండ్రికూడా ఆఫీసుకు పోవడం మానుకుని ఇంట్లోనే ఉన్నాడు. సంధ్య - ఏదో ప్రమాదం ముంచుకుని వచ్చిందని ఊహించింది.

సంధ్య ఇంట్లో కాలుపెట్టగానే మేనత్తలు, నాయనమ్మ సంధ్య చుట్టూ కందిరీగల్లా చుట్టు ముట్టి తలా ఓమాటా అన్నారు

"ఏమే సంధ్యా! ఎంత గుండెలు తీసిన బంటువయ్యావే?"

"ఈ డొప్పన పిల్లని. వాడెవడితోనో షికార్లకూ, సినిమాలకూ తిరుగుతున్నావటగా"

"వాడితల్లి చెడిపోయిందటగా!"

"ఇలాంటి వెధవ్వేషాలు ఎటునుంచి వచ్చాయే నీకు?"

"ఆఁ! తెలుస్తూనే ఉందిగా! అన్నీ తల్లి పోలికలు?"

'చావగొట్టి చెవులు మూసి కొంపలో పడేస్తే సరి!"

"నీవీవిధంగా అడ్డమైన తిరుగుళ్ళు తిరుగు తుంటే మా పిల్లాపాపలకు పెళ్ళి పెటాకులు ఎట్లా అవుతాయే?"

ఈవిధంగా చుట్టుముట్టిన మేనత్తల గుంపు నుండి తప్పించుకుని,దూరంగా దిగాలుపడి నిలబడి ఉన్న తండ్రిదగ్గరకెళ్ళి "అమ్మా! ఆకలౌతోంది! అన్నం పెట్టమ్మా!" అని అడిగింది సంధ్య - శ్రీగంట మూలవిరాట్టులాగా కుర్చీలో కూర్చున్న తండ్రినిచూస్తూ.

"రావతల్లీ! వడ్డిస్తాను! గిరిజ ఎలాఉంది?"

"పర్లేదు! ప్రాణభయం లేదు!"

"రా అమ్మా!" అంటూ శకుంతలమ్మ వంటింట్లోకి దారితీసి కంచంపెట్టి, అన్నం వడ్డించింది.

సంధ్య కంచంముందు కూర్చుని అవురావురు మని అన్నం తిన్నది. ముందింట్లోనుండి మేనత్తల గుంపు వంటింట్లోకొచ్చి మళ్ళీ 'గీ', అని అగం చేస్తున్నారు. సంధ్య వాళ్ళ మాటలను పట్టించు కోకుండా అన్నంతిని చెయ్యి కడుక్కుని తన గదిలో కెళ్ళి సింపుల్‌గా టాయిలెట్ అయి నడిం ఇంట్లో కొచ్చింది. వాకిట్లోకి వెళ్ళబోతున్నట్లు పెద్దమేనత్త ఊహించి, వెలుపలికెళ్ళే ద్వారానికి అడ్డంగా నిలబడి కుర్చీలో నిరామయంగా నిలబడిన కుటుంబరావుతో పెద్దగా అన్నది, "ఒరే! అన్నయ్యా! ఏంట్రా అట్లా చూస్తావు! దీన్ని చెవులు మెలిబెట్టి, గదిలోపెట్టి తాళంవెయ్యక?"


సంధ్యకు మేనత్తలు మాట్లాడే మాటలవల్ల భ్రమరాంబ కుటుంబస్వరూపం తెలిసిపోయింది. భ్రమరాంబ తన సోదరుడంటే ఎందుకంత భయ పడుతున్నదో తెలిసిపోయింది అతడు ఈ సంగతులే హరికృష్ణకొచ్చిన సంబంధాలవాళ్ళకు చెప్పి చెడగొడుతున్నాడని ఊహించింది. అయితే ఆయన ఆ చిచ్చును ఈ కొంపలోగూడా పెట్టాడని గ్రహించింది భ్రమరాంబకు రెండు పెండ్లి ళ్ళైనందున ఆమె చెడిపోయినట్లు,ఆమె సంతానం చెడిపోయినదానికి పుట్టినవారైనట్లు మేనత్తలు తెలుసుకుని తనను హరికృష్ణతో కలియకుండా చేయడానికి వచ్చారని తెలుసుకుంది. ఏమైనా ఈ రోజున మేనత్తలకు బుద్ధి చెప్పాలనుకుంది

సంధ్య తన తండ్రిని చూసింది. ఆయన దిగాలుపడి కుర్చీలో కూర్చుని ఉన్నాడు. మేనత్తలూ, నాయనమ్మా ఈనిన బెబ్బులిలాగా తనను ఏదోచేసి బంధించాలని చూస్తున్నారు. వీళ్ళకు బుద్ధి చెప్పాలని అనుకుంది సంధ్య.

"ఇదుగో మేనత్తలూ 'వినండి! జాగ్రత్తగా వినండి! మీ ఆరడజన్‌మందికి నాన్న పెండ్లిండ్లు చేసి అత్తవారింటికి పంపించి గుల్ల అయినాడు. ఆయనకు అయిదుగురు సంతానం కలిగారు. కుటుంబం పెద్దదైంది. అయినా మీ ఆరుగురు పడి మీ పుట్టిల్లును నాశనం చేస్తున్నారు నెలల తరబడి పిల్లాజెల్లాతో వచ్చిపడి తినిపోతున్నారు. మీరు బంధువులా? రాబందులా? మీకు పుట్టింట్లో హక్కుందనే అనుకుంటున్నారుగాని, పుట్టింటిపట్ల మీకు బాధ్యత ఉందా? మీ పుట్టింట్లో వయసొచ్చిన కుర్రాడు చదువు సంధ్య లేక నాటకాల్లో పడి తిరుగుతున్నాడు. వాడికో ఉద్యోగం చూపించవలసిన బాధ్యత లేదా? మీ పుట్టింట్లో పెండ్లీడు పిల్ల ఒకతె ఉంది! ఆ పిల్లకు సరైన సంబంధంచూసి ఆ పిల్లకు పెండ్లి చేసి పంపాలన్న జ్ఞానం మీకేనాడైనా కలిగిందా? మీరూ, మీ అన్నయ్యా, మీ మీ స్వార్థాలను చూసు కుంటూ బాధ్యతలు విస్మరించారు.

అందుకనే నా జీవిత భాగస్వామిని ఎన్ను కున్నాను అతనిపేరు హరికృష్ణ! బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. అతడూ నేను ప్రేమించు కున్నాం, పెండ్లి చేసుకుందాం అనుకున్నాం! నాకు పెండ్లిచేసే గతి, దోవ మీకులేవని నాకు తెలుసు! కానీ నేనుగా నేను పెండ్లి చేసుకోవాలన్నా అడ్డం పడుతారా? జాగ్రత్త! నాకు ఇరవైరెండేళ్ళ వయస్సుంది. నన్ను బలవంతంగా ఇంట్లో బంధిస్తే మిమ్మల్నందర్నీ జైళ్ళల్లో తోయిస్తాను. పెద్దత్తా! అడ్డంలే!" అన్నది సంధ్యతీవ్రంగా.

"ఒరే చూడరా! అన్నయ్యా! ఎంతకు బరితెగించిందో!" అని పెద్దత్త అన్నయ్యకు ఫిర్యాదు చేసుకుంది.





అయితే సహజమైన కోకో, పాలు, మాల్ట్, పంచదారగల రుచికరమైన న్యూట్రామూల్ తాగటం మొదలెట్టండిక

టిన్నును ఒక్కసారి వెనక్కి తిప్పి చూడండి. ఏమిటి, కృతకమైన రుచిగల పానీయాన్ని తాగుతున్నారా ? ఆ టిన్నుపైన 'Artificially Flavoured' అనిగనక వుంటే, అది మీ కుటుంబపు ఆరోగ్యానికి అది తగిందా అని ? ప్రకృతి సహజమైన ఆరోగ్యాన్నిచ్చే పానీయాన్ని తాగి, ఆ అసలైన ఆనందాన్ని పొందండి- న్యూట్రామూల్. న్యూట్రామూల్‌లో రుచికరమైన కోకో, మాల్ట్, పాలు, పంచదార మాత్రమే ఉన్నాయి. ఇందులో కృతకమైనది ఏమీ లేదు. అందుకే, న్యూట్రామూల్ తాగండి—అసలైన ఆనందాన్ని పొందండి. న్యూట్రామూల్—అమూల్ వారిది.



అమూల్ వారి

న్యూట్రామూల్ ప్రతి కప్పూ మీకు పోషణను ఇచ్చు

daCunha GCM 6 TEL

కుటుంబరావు సంధ్యవంక చూస్తూ ఉండి పోయాడు

"అమ్మా" అన్నది సంధ్య జాలిగా తల్లివంక చూస్తూ

"తల్లీ!" అన్నది దిగులుగా శకుంతలమ్మ

"నాకీ మేనత్తల పీడ వదిలించమ్మా!" అన్నది సంధ్య.

శకుంతలమ్మ ఒక్కసారి గాలి లోపలకు పీల్చుకుంది నేరుగా వంటింట్లోకెళ్ళి కత్తిపీటను తీసుకునివచ్చి — 'దొంగముండల్లారా! ఇన్నాళ్ళూ ఆడబిడ్డలని గౌరవం చూపుతుంటే నా ఇల్లు నాశనం చేశారు ఈనాడు నాబిడ్డ దానంతట అది భర్తను ఎన్నుకుంటే అడ్డం పడతారా! నా సంధ్య తన దోవకు అడ్డొచ్చిన వాళ్ళను నరికి పోగులుపెడతాను!" అంటూ శకుంతలమ్మ భద్రకాళిలా కత్తిపీట భుజాన పెట్టుకుని నడుస్తుంటే, సంధ్య మేనత్తలూ, నాయనమ్మ కుటుంబరావు కుర్చీవెనుక నక్కారు శకుంతలమ్మ కత్తిపీట ఎత్తుకుని కుటుంబరావు కుర్చీముందు వేగంగా ఉచ్ఛ్వాస నిశ్వాసలు విడుస్తూ నిల్చున్నది

"ఒరే! దాన్ని ఆపరా! ఆ సంధ్యను గదిలో పడేసి తాళంపెట్టు! నీ పెళ్ళాన్ని నోరు నొక్కి ఆ కత్తిపీట తీసి అవతల పారెయ్!" అన్నది, సంధ్య నాయనమ్మ భయంగా వణుకుతూ కుటుంబరావు కంఠం సవిరించుకుని, "అమ్మా! నోరున్న ఆడదానిముందు నోరెత్తి మాట్లాడ్డం నీవు నాకు నేర్పలేదమ్మా! ఇన్నాళ్ళూ నీ నోటికి ఝడిసి నువ్వు చెప్పినట్లు విన్నాను ఇప్పుడు నీ కోడలి నోటికి, చేతికి ఝడిసి అది చెప్పినట్లు వినవల్సి వచ్చేట్లుంది!" అన్నాడు దీనంగా

'సంధ్యా! వెళ్ళు! ఎవరడ్డం వస్తారో చూస్తాను!" అన్నది శకుంతలమ్మ భీకరంగా కత్తిపీట ఎత్తిపట్టుకునే

"వస్తానమ్మా!" అన్నది సంధ్య

"అమ్మా! సంధ్యా! సంతోషం తల్లీ! నీ పెండ్లిపీటలమీద కూర్చునే అవకాశం ఇయ్యమ్మా!" అన్నాడు కుటుంబరావు

సంధ్య, కుటుంబరావు వంక చూసి నవ్వుతూ ఇల్లు దాటి వెళ్ళిపోయింది

* * *

సంధ్య ఆందోళనగా విజయవాడ బస్‌స్టాండుకు చేరి, గుంటూరు బయలుదేరింది — సమయం మధ్యాహ్నం మూడుగంటలైంది

సంధ్య గుంటూరు బస్‌లో ఎక్కి, ఆందోళనగా ఆలోచించుకుంటున్నది భ్రమరాంబ ఏం మహాతప్పు చేసింది? మూడ్నెళ్ళ బిడ్డతో, వైధవ్యంతో పుట్టిల్లు చేరింది ఆ కాలంలోనే — బిడ్డతల్లిని ప్రేమించి, పెండ్లి చేసుకున్న మహానుభావుడు వెంకట్రావుగారు! అదొక పెద్ద తప్పా? తన మేనత్తల్లో దేనికి మొగుడు చచ్చినా నాయనమ్మ మళ్ళీ పెండ్లి చేయదా? ఏ తల్లీ, తండ్రీ ఈ రోజులలో వితంతు పుత్రికకు పెండ్లి చేయడు? మరి అలా రెండో పెండ్లి చేసుకున్న భ్రమరాంబ చేసిన ఘోర అపరాధం ఏముంది?

స్వయంవరం

ఈ పాయింట్‌ను పట్టుకొని ఆమె సోదరుడు ఆమెను బ్లాక్‌మెయిల్ చేస్తుంటే, అంతా వెధవల్లాగా వాడినే సమర్థిస్తున్నారుగాని, భ్రమరాంబను సమర్థించడంలేదు

ఈ కేశవయ్యగాడు అన్ని కొంపల్లో ఈ చిచ్చునుపెట్టి వుంటాడు! వాడికెంత ఓపిక?! తన ఆఖ్గురి మేనత్తల ఎడ్రెస్ తెలుసుకుని ఓపికగా అందరి కొంపలకు వెళ్ళి, తనమీద ప్రయోగించి హరికృష్ణకు పెండ్లి కాకుండా చేయాలని వాడి పట్టుదలా? వాడు మధుబాబుగారింట్లో గూడా ఈ చిచ్చును పెట్టివుంటాడు మధుబాబు రియాక్షన్ ఏమిటి? హరికృష్ణకూ ఈ సంగతి తెలిసివుంటుందా? వాళ్ళింట్లో గొడవలేంటో?

ఏమైనా భ్రమరాంబ తనను అర్థించింది మల్లిక యోగక్షేమాలు హరికృష్ణ కంటే తనే బాగా చూడగలదు, అన్నది భ్రమరాంబ! ఎంత ఆశ్చర్యపడింది తను? అపుడు ఇప్పుడు అర్థం అవుతున్నది ఈ విషయం ఏనాటికైనా హరికృష్ణకు తెలుస్తుందని భయపడ్డది భ్రమరాంబ ఆనాడు హరికృష్ణ తన చెల్లిని ద్వేషించవచ్చు ఎందుకంటే హరికృష్ణ తండ్రి వేరు, మల్లిక తండ్రి వేరు గనుక! నిజమే! ఏనాటికైనా మగవాడు, మగవాడే! ఆడది, ఆడదే! ఆడది సాంఘిక ధర్మాలకు అనుగుణంగా ఎంత కష్టమైనా సరే నడిస్తే, మగవాడు — ఆఖరుకు కొడుకైనా సరే, తండ్రి అయినా సరే, సోదరుడైనా సరే — గౌరవిస్తారు తప్పు చేసిన స్త్రీని - ఎంత పరాయిదైనా సరే — సాటి స్త్రీయే అర్థం చేసుకోగలదు! క్షమించగలదు! అందుకనే తను హరికృష్ణను పెండ్లి చేసుకోబోతున్నదని తెలిసి, భ్రమరాంబ మల్లిక బాధ్యత హరికృష్ణయందు గాక, తనయందుంచింది!!!

ఈ విషయం తెలిసినందువల్ల హరికృష్ణ తల్లిని ద్వేషిస్తాడా? చెల్లిని ద్వేషిస్తాడా? చూడాలి!

ఇలా ఆలోచించుకుంటే సంధ్యకు భ్రమరాంబ యందు దయ, జాలి, సానుభూతి ఇబ్బడికిబ్బడిగా పెరుగుతున్నవి

సంధ్య గుంటూరు బస్‌స్టాండులోదిగి రిక్షా చేసుకుని మధుబాబు ఇన్‌స్టిట్యూట్‌దగ్గర దిగింది మధుబాబు ఇన్‌స్టిట్యూట్‌లో బిజీగా ఉన్నాడు సంధ్యను చూడగానే "రా! సంధ్యా!" అంటూ లోపలఉన్న గదిలోకి దోవతీశాడు

"సంధ్యా! ఇదివిన్నావా?"

"ఏది?"

"కేశవయ్య మీఇంటి కొచ్చాడా?!"

"వచ్చాడు!"

"అయితే నీ నిర్ణయం ఏమిటి?"

"నిర్ణయం ఏంటి?!"

"అదే హరికృష్ణను పెండ్లి చేసుకునే విషయం"

"నిర్ణయం ఏనాడో అయిపోయింది! కొత్తగా ఈ కేశవయ్య వచ్చినందువల్ల ఎందుకు మారాలి!"

మధుబాబు ఆశ్చర్యంగా సంధ్యవంక చూసి "మరి మీవాళ్ళు ఒప్పుకున్నారా?" అని అడిగాడు

"ఒప్పుకోలేదు! ఒప్పుకోకుంటే గంగలో దూకండి అని వచ్చేశాను!"

"గుడ్‌న్యూస్!" అంటూ ఆశ్చర్యంగా సంధ్య వంక చూశాడు మధుబాబు

"మధుబాబూ!"

"ఆఁ!"

"అంటే నీవు మనస్సు మార్చుకున్నావా?"

"అహాఁ! మనస్సు మార్చుకోలేదు మరి మావాళ్ళు ఆ సంబంధం మనకొద్దన్నారు"

"నీవేమన్నావు?"

"నాకు ఏటూ తోచడం లేదు నేనా పరాధీనపు బ్రతుకువాణ్ణి ఉద్యోగం లేదు ఇంకా కొన్నాళ్ళు మావాళ్ళమీద ఆధారపడాలి కదా!?"

"మరి వంగి వంగి దణ్ణాలు పెడుతూ, కవిత్వాలు రాస్తూ, నిన్నే పెండ్లి చేసుకుంటానని

'రోజులు మారాలి'లో ప్రభ





శింగార్ టర్మరిక్
బ్యూటీ క్రీమ్
నికార్సయిన పసుపు,
అసలైన కుంకుమపువ్వు,
తీరైన చందనం,అంటే మీ రూపాన్ని
అలరించి, అందంగా తీర్చిదిద్దే ప్రకృతి
సహజమైన సౌందర్య సాధనం...
శింగార్ - సున్నితమైన, జాలువారే
సుగంధం గల శింగార్ క్రీమ్‌ని మెల్లమెల్లగా
ముఖంపై రాసుకోండి, అలుముకోండి — యిది మీ
చర్మంలో కలిసి ఒకటైపోయి, మీ ముఖంపైన ఆ
పసిదనపు పసిడి నునుపుదనాన్ని వికసింపచేస్తుంది.
శింగార్, మీ చర్మ సంరక్షణకోసం,
సంప్రదాయమైన ఆయుర్వేదపు
సౌందర్య సూత్రం-ఫార్ములా.
శింగార్ - అసలైన పసుపు
వుండటంవల్ల ఎంతో మృదువైనది.
అది మీ చర్మాన్ని వికసింపజేస్తూ,
దానికి ఉజ్వల కాంతిని తెస్తుంది.
శింగార్ - కుంకుమపువ్వు కలిపిన
చందనంలోని లక్షణం, రోమ
రంధ్రాల్లోని మట్టిని బయటకు తీసేసి,
వాటిని మూసేసి వుంచుతుంది;
మొటిమలు, నల్లటి మచ్చలు
రాకుండాచేసి, మచ్చలేనట్టి
రూపాన్నిస్తుంది.
Shingar
Turmeric
BEAUTY CREAM
Shingar
స్వచ్ఛమై, సున్నితమై, ప్రకృతి సహజమైనది.
TRIKAYA PR.1.TEL

నవతా ఆర్ట్స్

ఓయింటి బాగోతం

నిర్మాత యస్ కృష్ణంరాజు. దర్శకత్వం దేవదాస్ కనకాల కలర్

నాపేరు చంద్రం సార్! వారాల అబ్బాయిని. ఓ పూట భోజనం కోసం చిల్లర జమిందారుగారి ఇంటికి వెళ్ళాను. భోజనం బాగుంది. వాళ్ళ అమ్మాయి దేవి అచ్చం తాళ్ళూరి రామేశ్వరిలా ఇంకా, ఇంకా బాగుంది. పీనాసి జమిందార్ని మెల్లగా బుట్టలో వేసాను. పూట భోజనం నుంచి అల్లుడు హోదాకి ఎగబాకేశాను. అక్కడ్నుంచి మొదలైయింది సార్ బాగోతం. మా మామ నన్ను, సంగీతం మాస్టర్ని, గుమస్తాని, గుర్ఖాని చేసి ఆ తరువాతనే అల్లుడుగా చూడటం మొదలుపెట్టాడు. కాని ఆయన కోడలు సాక్షాత్తు మహాలక్ష్మి లాంటి లక్ష్మితో ఎట్టి బాకిరి చేయించాడు. ఆపిల్లకు జబ్బు చేస్తే డాక్టరుని పిలవడానికి వీల్లేదన్నాడు. కనీసం వాళ్ళ నాన్నదగ్గరకు కూడా వెళ్ళటానికి వీల్లేదన్నాడు నాకు ఒళ్ళు మండిపోయింది. నాలుగు దులిపేసి ఇంట్లోంచి బయటకు వచ్చేసాను మా చెల్లాయి లక్ష్మిని కూడా తీసుకొచ్చేసాను కాని ఎంత చెడ్డా మామ కదా! సార్!! రకరకాల వేసాలు వేసి మామామను లొంగదీసేసాను. అది సార్ సంగతి. వుంటాను సార్. మీ,

చంద్రం.




నా పేరు
చిల్లర కనకభూషణరావు.
జమిందారు అండ్ బ్యాంకర్
చిట్టు-తవుడు వ్యాపారం
(పోస్టు) అయినవరం.

నన్ను మా వూరులో అందరూ పిశి
నారి, పిల్లికి బిక్షం పెట్టడు అంటారు.
అందువల్ల టూకీగా నాకేం నష్టం లేదు
మా ఆవిడ పేరు "బాలా త్రిపురసుం
దరి", మా అబ్బాయి పేరు "బుజ్జి"
వ్యాయామం చేసి చేసి ఒళ్ళు బలిసి మె
దడు టూకీగా సన్నబడి పోయింది,
మా అమ్మాయి "దేవి" పుట్టి అబ్బ నాకా
ర పిల్ల. కాని కట్నం ఇవ్వకుండా
కూతురికి, లక్షలు ఆస్తి వున్న
పిల్లని (కట్నం లేకుండానే) కొడుక్కు
చేసుకోవలని నా ప్లాను. వారాల
అబ్బాయి "చంద్రం" చురుక్కైనవాడు
అతన్ని పట్టాను, అల్లుణ్ణి చేసు
కొన్నాను రిటైర్డు మేజరు గారి
అమ్మాయి లక్ష్మిని, వాళ్ళ నాలుగు ల
క్షల ఇంటిని చూసాను, కోడల్ని
చేసుకొన్నాను. ఇంత వరకూ నా
పథకం టూకీగా బాగానే వుంది, కాని
అల్లుడు, కోడలు సొంత అన్నా చె
ల్లెలుగా కలిసిపోయి ఎదురు తిరి
గారు. ఇల్లంటే ఇటుక, సున్నం
ఇనప్పెట్టె తప్ప, అంచేత అల్లుణ్ణి
కోడల్ని నా ఇంటిలోంచి గెంటే
సాను. వాళ్ళొచ్చి నా కాళ్ళ మీద ప
డి క్షమాపణ చెప్తే ఇంట్లోకి రాని
స్తాను. లేదా ఇంతే సంగతులు
చిత్తగించవలెను. ఇట్లు.
చిల్లర కనకభూషణరావు.



నవతా ఆర్ట్స్
ఓ యింటి బాగోతం
నిర్మాత యస్ కృష్ణంరాజు దర్శకత్వం దేవదాస్ కనకాల కలర్





మేటి తారలతో తోటి తారలు

సుభద్ర

"మంగళ గౌరి" చిత్రంలో శారదగారితో నటించే తొలి సన్నివేశం... ఆమె జుట్టు పట్టుకొని, కొట్టే షాటు! నా గుండె వేగంగా కొట్టుకో సాగింది...ఎన్నో అవార్డులు అందుకున్న ఆ మహానటిపై చెయ్యెత్తడానికి ఎలా మనస్కరిస్తుంది? కాని, సన్నివేశం దృష్ట్యా తప్పదే! రిహార్సల్స్‌లో డైలాగ్ మాత్రం చెప్పి, నాచేతిని ఆమె చెక్కిలివరకు తీసుకొచ్చి ఆపాను. ఆ తర్వాత టేక్‌లో కూడా అలాగే చేశాను.

"వన్ మోర్ టేక్... ఎందుకమ్మాయ్ అలా భయపడతావ్!" అన్నారు డైరెక్టర్ గిరిధర్.

నా అవస్థ గుర్తించిన శారదగారు "ఇక్కడ నేను శారద కాదు; నువ్వు సుభద్ర కాదు. నేను గౌరి, నువ్వు కమల. గౌరిని కమల కొట్టాలి. అంతే. నువ్వెంత బలంగా కొడితే, నా దగ్గర్నించి రియాక్షన్ అంత బాగా వస్తుంది. సీన్ ఎంతో రక్తి కడుతుంది. ఈ మారు బాగా చేస్తావులే" అని ఓ పావు గంటసేపు నచ్చజెప్పి, నాలో ధైర్యం కలిగించారు.

ఆ ఊపులో ఎంతబలంగా కొట్టానోగాని, ఆ తర్వాత పది నిమిషాలవరకు ఆమె చెంప మీద నావేళ్ళగుర్తులు అలాగే ఉండిపోయాయి. ఏదో మహాపరాధం చేసినట్లు నాగుండె చివుక్కుమంది. కాని, ఆ మహానటి చిరునవ్వుతో "చాలా బాగా చేశావమ్మాయ్!" అంటూ, తర్వాత షాట్‌కు రెడీ అయ్యారు.

[సుభద్ర "పట్నంపోగలాం వాడి" అనే తమిళ చిత్రంలోనూ నటిస్తోంది.]

సంగీత

"అంకాళ పరమేశ్వరి" చిత్రంలో నేను సరస్వతి పాత్ర నిర్వహిస్తున్నాను. నా అభిమాన నటి బి. సరోజాదేవిగారు కూడా అందులో నటిస్తున్నారు. ఒకరోజు పట్టుచీరలు విక్రయించే ఒక కంపెనీ వారి అడ్వర్టయిజ్‌మెంట్‌ల కోసం ఆ స్టూడియోలోనే నా స్టిల్స్ తీశారు. వాళ్ళు వెళ్ళిపోయాక "నీకెన్ని చీరలిచ్చారేమిటే!" అని అడిగారు సరోజాదేవిగారు

"ఒక్కటి కూడా తీసుకోలేదు. వద్దనేశాను," అన్నాను.

"అరే! నీకేమైనా పిచ్చా, చాదస్తమా? నేనైతే రకరకాల పోజులకోసం కట్టుకున్న ఆ చీరలన్నీ అడిగి తీసేసుకొని ఉండేదాన్ని. చీరలపిచ్చిలేని పిల్లని నిన్నొక్కర్తెనే చూశాను," అన్నారామె నవ్వుతూ. అంతేకాదు; ఆ రోజు సెట్‌లో అందరితో ఈ విషయం గురించే చెప్పి, నన్ను వేళాకోళం చేశారు.

సినిమా

శివ సుబ్రహ్మణ్యం, శ్యామ్‌ప్రసాద్, సంతానం, మధు, ప్రభు తెరవెనుక కృషి చేశారు నిర్వహణ ఎస్ అచ్యుతరామరాజు

మే 1న "కొత్తజీవితాలు" ప్రారంభం

"మే 1 నుంచి 15 వరకు నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాలలో తొలి షెడ్యూల్ జరుగుతుంది," అన్నారు రవీంద్ర ఫిలింస్ అధినేత రావుల అంకయ్య గౌడ్ ఇళయరాజా సంగీతంలో సుశీల – జానకి కలిసి పాడిన సి నారాయణరెడ్డి గీతమొకటి ఇటీవల రికార్డయింది తమిళ సినిమా రంగంలో సంచలనం కలిగించిన భారతీరాజా దర్శకత్వం వహించే ఈ తెలుగు చిత్రంలో కమలహాసన్ అన్న కూతురు సుహాసిని నాయిక హరిప్రసాద్, నూతన్‌ప్రసాద్, సమ్మడి, హాస్య పాత్రలో డాక్టర్ శివప్రసాద్ అనే రంగస్థల నటుడ్ని, మాస్టర్ సీను అనే బాల నటుడ్ని కూడా ఈ చిత్రం ద్వారా పరిచయం చేస్తున్నారు జంధ్యాల, ఆత్రేయ, సి నారాయణ రెడ్డి, కొసరాజు, ఇళయరాజా, కణ్ణన్, కోటగిరి వెంకటేశ్వరరావు, శీను, పంతులు వగైరా సాంకేతికబలం "కొసరాజుగారురాసిన 'చింతామణి' నాటిక మా పిక్చర్‌లో ప్రత్యేకాకర్షణ" అన్నారు నిర్మాత



కళ్యాణ చక్రవర్తి'లో కృష్ణంరాజు, లక్ష్మిశ్రీ

మే 9న ఓ ఇంటి భాగోతం


'కాముకు దాసుడైన మనిషిలో మానవత్వం మృగ్యమౌతుంది భార్యా బిడ్డల్నిగాని, బంధువుల్నిగాని, మిత్రుల్నిగాని లెక్క యకుండా ప్రవర్తిస్తాడు అటువంటి ఇనపెట్టె రాక్షసుడింటికి ఓ పూట భోజనంకోసం వెళ్లిన చంద్రమోహన్ అనే వారాలబ్బాయి, ఆ పీనాసి జమీందారును మెల్లగా బుట్టలో వేసుకున్నాడు పూట భోజనం మంచి అల్లుడి హోదాకు ఎగబాకాడు అక్కడ్నించి మొదలయింది భాగోతం తననుసంగీతం మాష్టార్ని, గుమాస్తాని, గూర్ఖాని చేసి, ఆ తర్వాత అల్లుడుగా మ్రొద్దం మొదలెట్టాడా మామ చివరికి రకరకాల వేషాలు వేసి మామను లొంగదీసుకొని, జ్ఞానోదయం కలిగిస్తాడు ఇదీ ఇతివృత్తం ప్రతి సన్నివేశాన్నీ హాస్య వెల్లువగా తీర్చిదిద్దారు డైరెక్టర్ దేవదాస్ కనకాల," అన్నారు నిర్మాత ఎస్ కృష్ణంరాజు నవత ముద్రగల ప్రతిచిత్రం ప్రేక్షకాదరాభిమానాలు పొందింది నవత ఆర్ట్స్ వారి "ఓ ఇంటి భాగోతం"లో సరికొత్త కథానాయిక డాక్టర్ తాళ్ళూరి కృష్ణకుమారి, చంద్రమోహన్, నూతన్‌ప్రసాద్, ప్రసాద్‌బాబు, వంకాయల, రాళ్ళపల్లి, పి ఎల్ నారాయణ, నవతా ప్రసాద్, దీప, రమాప్రభ, శివరంజని, రాజేశ్వరి, గెస్టులుగా కె వి చలం, సాక్షిరంగారావు, హేమచందర్, కె కె సత్తిబాబు, గరిగ, అత్తిలి లక్ష్మి పాల్గొన్నారు ఎవిగ్యాయల్, జి కె వెంకటేష్, ఎస్ ఎ తారా, కళాధర్, డి వాసు,

'తాతయ్య ప్రేమలీలలు'లో దీప



'మోసగాడు'లో శ్రీదేవి





'పసుపు పారాణి'లో మురళీమోహన్, సుజాత

కాళరాత్రిలో గావుకేక

సుజాత (రమాప్రభ) ఉన్నట్టుండి గావుకేకెట్టగానె రంగారావు (త్యాగరాజు), రమేష్ (ఈశ్వరరావు) గాభరాగా వచ్చారు సుజాత చేతిలో "భయంకర్ – ప్రేమపిశాచి" అనే డిటెక్టివ్ నవల ఉంది. ఆమెచెయి పట్టుకొని రంగారావు "సుజాతా! అమ్మా, ఏమిటమ్మా? ఏమైంది?" అన్నాడు. అంతే సుజాత పిచ్చిగా నవ్వుతూ, చప్పున లేచి కూర్చుంది

రంగారావుకు కోపం ఆగింది కాదు "సుజాతా! ఏమిటి ఆకతాయితనం?"

"మావయ్యా! ఈ పుస్తకంలో ఏం రాసుందో తెలుసా? నాలాంటి ఒకవమ్మాయికి ఫిట్స్ వచ్చి తపిమసి పడిపోయిందట అది కళ్ళారా చూసిన ఆమె తండ్రికి నోట మాట పడిపోయిందట అది టెస్ట్ చేద్దామను మీ దగ్గర నాటకమాడాను అయినా, మీకు మాట పడిపోలేదు ఎందుకంటే— మీరు మా నాన్నగారు కాదు మావయ్యవేగ?" అంటూ సుజాత ఏడ్వనారంభించింది

రమేష్ ఆవేశంతో "నాన్నా! చూస్తూ ఉండండి ఇలాంటి క్రయిమ్ నవలలు చదివి చదివి, ఏదో ఓ నాటిక సుజాత తప్పక పిచ్చిదై తిరుగుతుంది," అన్నాడు

ఇంతలో వంటవాడు వచ్చి, 'అవును, బాబూ! ఇలాంటి చిలిపిపనులు ఆకతాయిపనులు చేసే అమ్మాయిలు – ఆ మూడుముళ్ళు పడ్డ తర్వాతే చక్కగా కాపురం చేసుకుంటారు," అన్నాడు

"అయితే, ఈ సంవత్సరమే చేసేద్దాం," అని రంగారావు అనేసరికి సుజాత, రమేష్ ఒకరి వంక ఒకరు చూసుకొని ముసిముసిగా నవ్వుకున్నారు

రంగనాథ్, శరత్‌బాబు, నరసింహరాజు, రాజన్‌బాబు, లత, కవిత, పండరీబాయి, అంజలీనాయుడు, ప్రవీణ, చంద్రలేఖ పాల్గొన్న ఈశ్వరీ చిత్రవారి "కాళరాత్రి" చిత్రానికి పి చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. భీశెట్టి రచయిత ఇళయరాజా, శేఖర్; వాయిని మహేశ్వరరావు, మన్నె రాధాకృష్ణ, జయకుమార్, వి రవీంద్రనాథ్ రెడ్డి, పోను బాలయ్య, కె జయప్రసాద్‌రెడ్డి ప్రభృత సాంకేతికవర్గంతో పి బలరామిరెడ్డి, రెడ్డి శేఖర్ నిర్మాతలు

"శ్రీ లక్ష్మీ నిలయం"

టి. కృష్ణ స్క్రీన్‌ప్లే, కూర్పు, దర్శకత్వంలో ఎ. శ్రీనివాసరావు, జి. రంజిత్‌రెడ్డి నిర్మించే సుదర్శన్ ప్రొడక్షన్స్‌వారి పై చిత్రంలో శరత్‌బాబు, మంజుభార్గవి, రామకృష్ణ, ప్రభాకరరెడ్డి, నాగభూషణం, గోకిన రామారావు, చందనా చౌదరి, విజయవాణి, విజయభాను, టి. రాజేశ్వరి పాత్రధారులు. ఎం. కె. రాము కథ, మాటలు, పాటలు రాశారు. ఎస్. రాజేశ్వరరావు, సెల్వరాజ్, బి. రామకృష్ణదాసు, జె. ఎన్. కె. రాజన్, బి రామకృష్ణదాస్, శేషు, సింహం, అప్పారావు సాంకేతిక సహకారంతో అక్కు లక్ష్మణరావు సమర్పిస్తున్నారు.

ఆంధ్రసచిత్రవారపత్రిక రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ ఇతర రచనలు పంపదలచుకున్నవారు సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ—520 003 అన్న చిరునామాకి వ్రాయాలి

★ కవరు మీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి—హామీపత్రం జత చెయ్యాలి

★ గేయాలు తిప్పి పంపబడవు వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం

★ కథలుగాని, యితర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు— వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలాబిళ్ళ లంటించిన కవరు పెట్టడం అవసరం

★ కాంపిటీషన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

సుహాసిని

కమలహాసన్ అన్న చారుహాసన్ కూతురు సుహాసిని ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఛాయాగ్రహణంలో శిక్షణ పొందింది ఆమె "జానీ" అనే తమిళ చిత్రంలో కెమెరామన్ అశోక్ కుమార్‌కు అసిస్టెంట్‌గా పని చేస్తున్నప్పుడు జరిగిన సంఘటన... ఆ చిత్ర రచయిత, దర్శకుడు మహేంద్రన్ "నెంజత్తె తళ్ళాదె" అనే తమిళ చిత్రానికి సరియైన నాయిక దొరక్క షూటింగ్‌ను వాయిదా వేశాడు. "జానీ" సెట్‌లో ఆ విషయం గురించే ఆలోచిస్తూ కూర్చున్నాడతను. ఇంతలో సెంట్‌లో కాంతి పరిమితిని పరిశీలిస్తున్న సుహాసిని మీద పడిందతని దృష్టి హఠాత్తుగా. కొన్ని క్షణాలపాటు ఆమె వంక అలాగే చూస్తుండి పోయాడు. మెల్లగా కెమెరాను స్టార్ట్ చేయమని అశోక్ కుమార్‌కు సైగ చేశాడు. సుహాసినికి తెలీకుండానే ఆమె మేకప్ టెస్ట్ అలా జరిగిపోయింది! ఆ ప్రింట్‌ను ప్రొజెక్టర్‌లో వేసి చూసుకున్నాక అందరికీ తృప్తి కలిగింది. అలా సుహాసిని అమాంతంగా నటీమణుల జాబితాలో చేరిపోయింది.

అంతకు ముందు జరిగిన మరో సంఘటన..."అమావాస్య చంద్రుడు" చిత్రం షూటింగ్. మాధవి నటించే సన్నివేశం చిత్రీకరణకు ముందు ఎక్స్‌పోజర్ మీటర్ చేతబట్టి సెట్‌లో లైటింగ్ చేస్తున్న సుహాసిని తన తండ్రి చారుహాసన్‌ను "అన్నా!" అని పిలిచింది. హెరాల్డ్ రాబిన్సన్ నవలేదో తిరగేస్తున్న మాధవి విస్తుపోయి, "అదేమిటి, మీ నాన్నగారిని 'అన్నా' అని పిలుస్తున్నారు?" అని అడిగింది. అందుకు చారుహాసన్ జవాబిస్తూ,



'సైలెంట్ ప్రేమవాద్'లో సెలోన్ మాలిని

"నేను యూనివర్సల్ అన్నయ్యను. మా తమ్ముడు కమల్ నన్ను 'అన్నా' అని పిలవడం చూసి నా పిల్లలు కూడా చిన్నప్పట్నుంచి నన్నలాగే పిలవడం మొదలెట్టారు... తమాషా ఏమిటంటే — ఒక్కోసారి మా ఆవిడ కూడా నన్ను 'అన్నా!' అనే పిలుస్తుంటుంది," అంటూ నవ్వారు. ఈయన మరో సోదరుడు చంద్రహాసన్ కూడా ఇప్పుడు సినిమాలలో నటిస్తున్నారు.

సుహాసిని నటిస్తున్న తొలి తెలుగు చిత్రం రవీంద్రా ఫిల్మ్స్ "కొత్త జీవితాలు"


భారతీరాజా

రావుల అంకయ్య గౌడ్ నిర్మించే "కొత్త జీవితాలు" చిత్రానికి దర్శకత్వం నెరపే భారతీరాజా తమిళంలో నాలుగు రజతోత్సవ చిత్రాలు, రెండు శత దినోత్సవ చిత్రాలు అందించి, తమిళ చిత్రాలలో నూతన ఒరవడి సృష్టించాడు. 'డుష్యుం డుష్యుం' చిత్రాలకు ఎగబడే ప్రేక్షకుల అభిరుచులను నక్కని కథాంశం గల చిత్రాలవైపు మొగ్గేలా చేశాడు. (ఎం.జి.ఆర్ తమిళనాడు ముఖ్యమంత్రి అయి, సినిమా రంగంలో నటనకు స్వస్తి చెప్పాక తమిళంలో 'డుష్యుం డుష్యుం', హీరో ఓరియెంటెడ్ చిత్రాల తయారీ కొంతవరకు తగ్గింది.)

"గ్రామీణ వాతావరణం గల ఇతివృత్తాలనే తెరకెక్కించాలని నా ఆశయం. నేను పల్లెటూరులో పుట్టి పెరిగాను. మన పల్లెసీమల గురించి చెప్పవలసింది ఎంతైనా ఉంది. ఇలాంటి కథలు నా దగ్గర పదికి పైగా ఉన్నాయి. బస్తీ వాతావరణం గల చిత్రాలను కూడా తీయగలనని 'సిగప్పు రోజాగళ్' (ఎర్ర గులాబీలు), 'నిరం మారియ పూక్కళ్' చిత్రాల ద్వారా నిరూపించాను," అని భారతీరాజా తొలుత నటుడవ్వాలనుకొని కాలేక అమాంతంగా దర్శకుడైపోయి సంచలనం సృష్టించాడు. ఐతే, నటుడవ్వాలనే కోర్కెను 'కల్లుక్కుళ్ ఈరమ్' అనే చిత్రం ద్వారా తీర్చుకున్నాడు. ఆ చిత్రంలో సినిమా డైరెక్టర్‌గా ప్రధాన పాత్ర ధరించి, ప్రేక్షకుల కరఘోషలు అందుకున్నాడు. తమాషా ఏమిటంటే — మద్రాసులో ప్రదర్శింపబడే ఈ చిత్రం చివరన భారతీరాజా మరణించినట్లు ట్రాజిడీగా, మద్రాసేతర తమిళనాడు కేంద్రాలలో ప్రదర్శింపబడే ప్రింట్లలో చివరన సుఖాంతంగా రెండు విధాలా తీశారు.

"ఈ చిత్రం తర్వాత మరే చిత్రంలోనూ నటించనేమో!" అంటాడు భారతీరాజా.

'రాధా మై డార్లింగ్'లో విజయకళ



భూతం!



కాకాని కమల

అర్ధరాత్రి దాటింది. సమయం రెండు గంటలు కావస్తోంది.

ఇరుకుగా వున్న ఎర్రటి మట్టిరోడ్డు రెండు వైపులా మనిషెత్తు నిలువుతో చుట్టూ పాలు పోసుకుంటున్న వరిపొలాలు. మధ్యగా నిటారుగా వున్న తాటిచెట్టుకి "కంకిపాడు" అన్న నల్లటి బోర్డు

ఆ నిశ్శబ్ద వాతావరణంలో పెద్దగా శబ్దం చేస్తూ డిస్ట్రిక్ట్ బస్సు వచ్చి సరిగ్గా ఆ తాటి చెట్టు దగ్గర ఆగింది

చిన్న ఎయిర్‌బ్యాగ్‌తో మూర్తి బస్సుదిగాడు మరునిముషం దుమ్ము రేపుకుంటూ బస్సు కన్ను మరుగయ్యింది.

మూర్తి చేతిరుమాలు తీసి ఒక్కసారి మొహం తుడుచుకున్నాడు బట్టలమీద పడిన దుమ్మని సుతారంగా దులుపుకున్నాడు. పైరుమీదనుంచి వీచే చల్లటిగాలికి ఎగురుతున్న క్రాఫ్ సరిచేసుకున్నాడు.

అసలే ఊరుచివర .. పొలాలు ... విశ్రాంతి కావటంతో అంతా నిర్మానుష్యంగా వుంది తలెత్తి చుట్టూ కలయచూశాడు.

కీచురాళ్ళరొద తప్పించి ఇతరత్రా ఏ అలజడి లేదు.

అక్కడక్కడ కొట్టంలో కట్టేసిన పశువులు కూడా మేతమాని ఆదమరిచి నిద్రపోతున్నాయ్.

దాదాపు రెండు ఫర్లాంగులు నడిస్తేగాని ఊళ్ళోకి చేరటం సాధ్యం కాదు

కంకిపాడు శుద్ధ పల్లెటూరు కావటంతో పగలయినా రాత్రయినా రిక్షా, మోటారులాంటి ప్రయాణ సౌకర్యాలుగాని, ఆఖరుకి లగేజి మొయ్యటానికి కూలికూడా దొరకడు.

మూర్తి ఒక ముఖ్యమైన పనిమీద రావాల్సి వచ్చింది. కంకిపాడులో గవర్నమెంటు డాక్టరుగా పనిచేస్తున్న రమేష్, మూర్తికి ప్రాణమిత్రుడు. ఇంతకుముందు కూడా ఒకటి రెండుసార్లు ఆ ఊరికి వచ్చాడు మూర్తి. కాని పగటివేళ కావటంతో ఒకసారి ఊళ్ళోకి వెడుతున్న ట్రాక్టర్ ఎక్కాడు. ఇంకొకసారి ఎద్దుబండి ప్రయాణం ఆ అనుభవం చాలా గమ్మత్తు అనిపించింది మూర్తికి పట్నంలో పుట్టి పట్నంలోనే పెరిగిన అతనికి ఆ పల్లెటూరి ప్రయాణం జీవితంలో మరిచిపోలేని అనుభూతిగా మిగిలిపోయింది

ఏ బస్సుకి వచ్చేది ఉత్తరం వ్రాస్తే మనిషిని పంపుతానని ఉత్తరంలో వ్రాశాడు రమేష్.

కాని మూర్తికి అంత తీరికలేదు. ముందుగా ముహూర్తం పెట్టుకుని ప్రయాణం చేసేటంత వీలుకుదరదు. "ఎప్పుడు వచ్చేది తెలియదు. ఈ నెలాఖరులోగా ఎప్పుడో ఒకప్పుడు వస్తా"నని మిత్రుడికి జవాబు వ్రాశాడు. కాబట్టి గుమ్మంలోకి వెళ్ళేదాకా రమేష్‌కి, మూర్తి ఆగమనం సంగతి తెలియదు!

మూర్తి ఎయిర్‌బ్యాగ్ భుజాన వేసుకుని జేబులోంచి సిగరెట్ తీసి వెలిగించాడు. సన్నగా ఈలపాట పాడుకుంటూ కాలిదారివెంట నడక సాగించాడు.

దూరంగా తీతువుపిట్ట వికృతంగా అరుస్తూ పంటచేలమీదుగా గుండ్రంగా గిరికీలు కొడుతూంది.


ఒంటరిగా ఆ పొలాలమధ్యనుంచి నడుస్తుంటే ... ఆ అనుభవం... మూర్తికి వింత అనుభూతి కలిగించింది అదే ఇంకొకరయితే అలాంటి సమయంలో భయపడి వుండేవారు. కాని . మూర్తికి అలాంటి భయాలేం లేవు!

కంకిపాడు గురించి రమేష్, అతని భార్య రాధ చెప్పగా చాలా కథలు విన్నాడు. ఆ ప్రాంతంలో దయ్యాలు తిరుగుతాయని, తరచూ దారిదోపిడీలు జరుగుతాయని విన్నాడు. చాలా ఉదంతాలు ప్రచారంలో వున్నాయి కూడా.

కాని ... మూర్తి చిన్నప్పట్నుంచి మొండి మనిషి. పెంకెఘటం! మోటు ప్రవర్తన! బాల్యంలో స్నేహితులతో పందెంకట్టి అర్ధరాత్రి ఊరు చివర శ్మశానంలోకి వెళ్ళి వచ్చేవాడు. కాలుతున్న శవాలని కర్రతో కదిలించేవాడు.

ఆ మర్నాడు విషయం ఇంట్లో తెల్సి తల్లి, నానమ్మ లబలబ మొత్తుకునేవారు. ఏ గాలిఅయినా సోకిందేమోనని ఎర్రనీళ్ళు తీసి తాయెత్తు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. -సం.



కట్టించేది బొమ్మ. మూర్తికి చిన్నప్పట్నుంచి దేముడన్నా, దెయ్యంఅన్నా లక్ష్యం లేదు. మెడిసన్ మూడవ సంవత్సరం పూర్తిచేశాక అతని అభిప్రాయం మరింత ధృడపడింది. "దయ్యం" అన్న పదం వింటే అతనికి విపరీతంగా నవ్వు వచ్చేది ప్రజల్లో ఎంత మూఢత్వం నాటుకుని పోయిందో అని జాలిపడేవాడు. "నానమ్మా! మనమే ఓ పెద్ద దయ్యాలం. ఇంకా దయ్యాలు ఎక్కడివి ?" అని పగలబడి నవ్వేవాడు.

ఇంక దారిదోపిడి దొంగలన్నా మూర్తికి అస్సలే భయంలేదు. ఎప్పుడూ ప్రయాణ సమయంలో చాలా జాగ్రత్తగా వుంటాడుమూర్తి తనదగ్గిర ఆట్టే విలువైన వస్తువులు, ఎక్కువగా డబ్బు పెట్టుకోడు అంతగా అవసరం అనిపిస్తే ట్రావెలింగ్ చెక్స్ రూపంలో జాగ్రత్తపడతాడు.

మూర్తి హుషారుగా నడుస్తున్నాడు

పైన నింగిలో దశమి చంద్రుడు ప్రక్కనే దారిపొడుగున పంటకాలువ /లగలలు చంద్ర బింబం సన్నటి ఆ నీటిపాయలో ప్రతిఫలించి తను కూడా తోడుగా వస్తున్నట్లు అనిపించింది అతడికి "సుజాత" జ్ఞాపకం వచ్చింది. ఆ చల్లటిగాలి .. వెన్నెల అన్నీ ప్రియురాలి స్పర్శని జ్ఞాపకం తెచ్చాయి మంచులో తడిసిన పుష్పంలా అతడి హృదయం పులకరించింది. "సుజీ' అనుకున్నాడు తమకంగా

"ఇంకెంత ? ఈ హవుస్ సర్జన్ షిప్ అయిపోయిందంటే ఆమె తన కౌగి లో ,బందీ అప్పుడు ఈ వెన్నెల చల్లగాలి ఇద్దరికీ సేద దీరుస్తుంది..." మూర్తి మనసు పాటపాడింది

పెదవులమధ్య ఆఖరిదశలోవున్న సిగరెట్‌ని గట్టిగా దమ్ము పీల్చి పంటకాలవలోకి విసరబోయాడు. అంతే! తల ఎత్తిన అతని చూపు ఆట్టే నిలిచి పోయింది ! ?

ఎవరో ఆసామి ఒంగి కూర్చుని పంటకాల్వలో నీళ్ళు తాగుతున్నా- కావిరంగు పంచె, ఖద్దరు జుబ్బా ధరించాడు బొద్దు మీసాలతో, గుబురుగా వున్న కనుబొమలతో మనిషి బాగా నాటుతేలి మోటుగా వున్నాడు. కాయకష్టం చేసుకునే రైతని చెప్పకనే తెలుస్తోంది.

మూర్తిని చూస్తూనే లేచి నిల్చుని పలకరించాడు.

"ఎవరు బాబూ ! ఇంత రాత్రేళ ఒంటరిగా ఎలుతున్నారు ? ఊళ్ళోకా ?" అన్నాడు.

అతడు మాత్రం ఒంటరిగా లేక పదిమంది మధ్య వున్నట్టు. మూర్తికి నవ్వు వచ్చింది.

"ఊఁ ... పూళ్ళోకే! నువ్వేమిటి ? ఇక్కడ కూర్చున్నావ్ తీరుబడిగా ?" అడిగాడు.

ఆసామి భుజంమీద తుండుతో మొఖం, చేతులు తుడుచుకుని ఆ గుడ్డని తలకి పాగాలా చుట్టు కున్నాడు. ప్రక్కనేవున్న వెలకుగడల కట్ట తలకి ఎత్తుకున్నాడు.

"ఏదండి బాబూ ! నేమా ఊళ్ళోకే! ఈ ఉదయం పనిబడి పొరుగూరికి వెళ్ళాను. అక్కడ బయలుదేరేసరికి బాగా పొద్దుయిపోయింది. రాత్రికి ఆగిపోదామంటే పొలంపన్నులన్నీ చెడిపోతాయి..." అన్నాడు

భూతం !

"ఊఁ..." దీర్ఘంతీశాడు మూర్తి.

ఈ పల్లెటూరివాళ్ళని కదిపితేచాలు పొలం పన్లు అంటారు. అంతకు తప్పించి వేరే లోకజ్ఞానం వుండదు సరే... ఏదో తోడు దొరికాడు అనుకుని నడుస్తూనే అతని మాటలు వింటున్నాడు మూర్తి.

...పిల్లకి పెళ్ళి సంబంధం వుందని తెల్సి పొరుగూరికి వెళ్ళాడుట ! ఆ పెళ్ళికొడుక్కి ఆస్తి వుందట అందుకని కట్నం అడ గుతున్నాడుట !...

ఆ ఆసామి ఏదో చెప్తూనేవున్నాడు. అనాశక్తి కరంగానే ఊఁ కొడ తున్నాడు మూర్తి.

మూర్తి భావుకుడు కాదు అతనికి ఒంటరి తనం అంటే విసుగు ఎప్పుడూ పదిమంది మధ్య నవ్వుతూ, త్రుళ్ళుతూవుంటాడు. చిన్నప్పట్నుంచి అంతే! "మూర్తి వుంటేనే సందడి అతను పదిమంది పెట్టె' అన్న పేరు ఇంటా బయటా అతనికి వుంది.

"అబ్బా!" బంకమట్టిలో కాలు జారితే నిభాయించుకున్నాడు చేనుగట్టు సన్నగా ఎత్తు పల్లాలతో వుందేమో ఒక్క నిమిషం బేలన్సు తప్పితే ప్రక్కనే వున్న కాలవలో పడివుండేవాడు ఒడుపుగా ఆపుకున్నాడు.

"జాగ్రత్త బాబూ ! ఈ దారంతా బంకమన్ను జలగలు... భద్రం మాకంటే అలవాటు..." హెచ్చరించాడు ఆసామి.

క్రమంగా చీకటి పల్చబడి చంద్రుడు దిగుతున్నాడు. తూరుపు ఆకాశం తెల్లబారుతోంది. మూడవఝాము, దూరంగా ఎక్కడో కోడి కూసింది.

మూర్తి ఆగి మసక వెలుగులో వాచ్‌కేసి చూశాడు సమయం మూడు గంటలు దాటుతోంది

"దొరా! మీరెటుపోవాల ?" అడిగాడు ఆసామి.

"నేనిటు స్కూలువైపు వెడతాను. డాక్టరు గారింటికి వెళ్ళాలి" అన్నాడు మూర్తి.

"మంచిది దొరా ! నానిటువెళ్ళాలి. సెలవిప్పిం చండి." అన్నాడు తలమీద మోపు సర్దుకుంటూ

"అద్సరే! ఇంతకీ నీ పేరవిటయ్యా. చెప్ప లేదు..." అడిగాడు మూర్తి.

"నర్సయ్య బాబు! బాబూ! మీరు మంచి కోడెవయసులో వున్నారా! ఓ మాట చెప్తా. ఏమనుకోరుగా ?" పూపిరి తీసుకున్నాడు నర్సయ్య.

"ఏమిటి !? ' ఆశ్చర్యంగా చూశాడు మూర్తి.

"ఏంలేదు బాబయ్యా! మాలాంటివాళ్ళ కంటె అలవాటే అనుకోండి. ఇంకమీదట ఇట్లా ఒంటరిగా రాత్రిళ్ళు ప్రయాణం చెయ్యకండి బాబు! ఊరు చివర... శ్మశానాలు... అంత మంచిది కాదు..." అంటూ చెయ్యిచాచి మూర్తి వీపుమీద గట్టిగా "ఛెళ్ళు"మని శబ్దం వచ్చేలా చరిచాడు.

అంతే!

మూర్తి కళ్ళముందు పెద్ద మెరుపు మెరిసింది. ఒక్క క్షణం కళ్ళముందంతా చీకటి! నుదురంతా చెమటక్రమ్మి గుండె ఆగినంత పని అయ్యింది. అగాధంలోకి పడిపోతున్నట్లు అనిపిం చింది.

'నర్స . ..." గట్టిగా కేకవెయ్యబోయాడు శక్తి చాలలేదు. ఎవరో తోస్తున్నట్లు ఢబ్బున నేలమీద పడ్డాడు అంతే!

* * *

తెల్లవారుఝామున కూలిపన్లకి బయలుదేరిన జనం చేలగట్లమధ్య పడివున్న మూర్తిని పూళ్ళోకి చేరవేశారు.

పేషంటు స్థానంలో వున్న మిత్రుడ్ని చూస్తూనే నివ్వెరపోయాడు డా॥ రమేష్.

మూర్తి తలకి దెబ్బ తగిలింది. కొద్దిగా రక్తం పోయింది విపరీతమైన జ్వరం! మూడు రోజులపాటు మంచం దిగలేకపొయ్యాడు.

రమేష్ శాయశక్తులా శుశ్రూష చేసి మిత్రుడ్ని స్వల్ప వ్యవధిలో కోలుకునేలా చేశాడు.

ఆ తరవాత అంతా మామూలే!

కొద్ది నెల్ల క్రితం నర్సయ్య అన్న రైతు పొరుగూరునుంచి అర్ధరాత్రి ఇంటికి వస్తూ విషనాగు కరిచి చచ్చిపొయ్యాడని, ఇప్పుడు అతడే దెయ్యం అయి తిరుగుతున్నాడని ఆ ఊళ్ళో ఒక పెద్ద వదంతి వుంది. అక్కడి వూరి ప్రజల్లో ఒక విధమైన భయం వుంది

"అది నర్సిగాడి దయ్యం పనే" అన్నారంతా ముక్తకంఠంతో. రమేష్‌కి కూడా "ఔనేమో!" అనిపించింది.

కాని మూర్తి అందుకుససేమిరా ఒప్పుకో లేదు.

"నేను కాలుజారి క్రిందపడివుంటాను ప్రక్కనే వున్న సర్వేరాయి తలకి తగిలింది. రక్తం చిమ్మింది. స్పృహ తప్పింది. అంతే!" అని అతని వాదన.

"సరే. అదే నిజమయితే ఆ ఆసామి మాట ఏమిటి ? అతడు నీతోపాటే పూళ్ళోకి వచ్చాడు కదా ! నీవు ఆపదలో వున్నప్పుడు తోటి మనిషిగా నీకు సహాయపడవచ్చునే ?" అన్నాడు రమేష్. రాధ భర్తని సమర్థించింది.

"ఏమో! అదంతా నాకు తెలియదు. దెయ్యం లేదు భూతం లేదు. ఎక్కడో... ఏదో... పొరపాటు జరిగివుంటుంది. చూస్తూవుండండి. ఈసారి మళ్ళీ ఈ ఊరు వచ్చినప్పుడు అర్ధరాత్రి ఒంటరిగా ప్రయాణంచేసి మరీ వస్తాను. పొలాల మధ్యన నిల్చుని ఆ నర్సిదయ్యాన్ని పేరు పెట్టి మరీ పిలుస్తాను. దాని తడాకా ఏమిటో అప్పుడు చూస్తాను!" అన్నాడు ఛాలెంజి చేస్తున్నట్లు చెయ్యి వూపుతూ.

వింటున్న రాధకి శరీరం జలదరించింది. కళ్ళు విశాలంగా అయ్యాయి.

"అమ్మబాబోయ్! మీరు మొండిమనిషి. ఇంత జరిగినా ఇంకా ఆ మాట అనగలుగుతున్నా రంటే... ఇట్స్ నాట్ జోక్..." భయంగా గుండెలమీద చెయ్యి వేసుకుంది.

మూర్తి సన్నగా నవ్వాడు.

కాని... అతని అంతరాత్మ మొరాయిస్తూనే వుంది.



'కొంటె మొగుడు — పెంకి పెళ్ళాం'లో లక్ష్మీకాంత్, కృష్ణవేణి

స్వయంవరం

[25వ పేజీ తరువాయి]

గిరిజ, గిరిబాబు, నాగభూషణంగారు తమ కార్లో గుంటూరు వెళ్ళారు తమ ఇంటికి

సంధ్య హరికృష్ణ — శకుంతలమ్మ, కుటుంబరావు సంధ్య మేనత్తలూ, నాయనమ్మ రిక్షాలో వారింటికి చేరారు

ఆరోజు రాత్రి సంధ్య, హరికృష్ణల శోభనం

అందంగా అలంకరింపబడిన పూలపాన్పుమీద హరికృష్ణ కూర్చునిఉన్నాడు శోభనం గదిలో

పాలగ్లాసుతో సంధ్య ప్రవేశించింది శోభనం గదిలోకి

సర్వాంగసుందరంగా అలంకరింపబడిన సంధ్య పాలగ్లాసును స్టూల్‌మీదపెట్టి హరికృష్ణవంక చూసింది

హరికృష్ణ ఇది కలా? నిజమా? అన్న భ్రాంతితో తదేకంగా సంధ్యను చూస్తున్నాడు

శోభనంగదికి వెలుపల సంధ్య మేనత్తలు తలుపులకు రెండు సందులు చూసుకుని, ఒక్కో సందుదగ్గర ముగ్గురు ముగ్గురు తొక్కిసలాడుతున్నారు లోపలికి చూడ్డానికోసం.

హరికృష్ణ అలాగే చూస్తూ ఉన్నాడు సంధ్యను.

"యు ఆర్ అన్ రొమాంటిక్!" అన్నది సంధ్య నవ్వుతూ.

"పెండ్లయ్యాక ఏంటో రొమాన్సు చూపిస్తానన్నావుగా!" అన్నాడు హరికృష్ణ.

సంధ్య బెదరకుండా హరికృష్ణను సమీపించి హరికృష్ణముఖాన్ని రెండుచేతులలోకి తీసుకుంది...

శోభనంగది వెలుపల తొంగిచూస్తున్న మేనత్తలు—ఆ తరువాత జరిగిన సంఘటన చూసి కుప్పలుగా నేలన కూలిపోయారు, "ఎంత విడ్డూరం!" అనుకుంటూ.

శకుంతలమ్మ వాళ్లను చూసి "పదండి బయటకు!" అని గద్దించింది.

(అయిపోయింది) ●

పై వారమే!

అనుభూతీ అనుబంధం

సీరియల్ ప్రారంభం!


గొప్ప జతగా
CINTHOL
DEODORANT LUXURY TOILET POWDER BY Godrej
CINTHOL
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
భారతదేశపు ఏకైక దుర్గంధనాశక
సబ్బు మరియు టాల్క్
దుర్గంధంనుండి రెండురకాలుగా రక్షణకు
సరైన జోడీ...సింథాల్ సబ్బుతో
స్నానం, ఆపైన సింథాల్
టాల్క్ చల్లుకోవడం ..మీరు ఎంతో,
మరెంతో తాజాదనంతో హాయిగా
మురిసిపోయేందుకు.
గోద్రెజ్ వారి సింథాల్
Interpub/CTS/I/80



వంటలు

వేరుశనగపప్పుతో హల్వా

దీనికి కావలసిన సామానులు :— పావుకిలో వేరుశనగపప్పు, పావుకిలో పంచదార, పావుశేరు పాలు, పావుకిలోలో సగం నెయ్యి.

చేసే విధానం : వేరుశెనగపప్పు నేయిం చాలి వేయించాక వాటి తొక్కతీసి రోట్లో వేసి దంచాలి దంచిన తరువాత పావుశేరు పాలు కొంచెంగా పోసుకుంటూ మెత్తగా రుబ్బాలి. రుబ్బిన దానిని గిన్నెలోకి తీసుకుని అందులో పావుకిలో పంచదార, రుబ్బినప్పుడు పొయ్యగా మిగిలిన పాలూ వేసి గరిటతో కలిపి, ఒకప్రక్క ఉంచుకుని, స్టౌమీద గిన్నె పెట్టి కొంచెం నెయ్యి వేసి, బాగా మరిగాక రుబ్బుకున్న ముద్దను తీసి అందులో వేసి అడుగు అంటకుండా కలపాలి కొంచెం సేపటికి ఈ ముద్ద ఉడుకుతుంది. అప్పుడు మరికొంచెం నెయ్యి వేసి కలపాలి. ఇలా కొంతసేపు ఉడికిన తరువాత కావాలంటే నెయ్యి వేసుకోవచ్చు. లేకపోతే లేదు కొంచెం నెయ్యి చేతికి రాసుకుని హల్వా పట్టుకు చూస్తే ఉండలా అవుతుంది అప్పుడు క్రిందికిదించి పళ్ళెనికి నెయ్యిరాసి దానిలో పొయ్యాలి. దీనిని స్పూన్‌తో తీసుకు తింటానికి బాగుంటుంది.

— సీతాత్యాగరాజ్

మెంతి పొట్లకాయ

కావలసిన వస్తువులు : పొట్లకాయలు— రెండు (పెదవి) ఉల్లిపాయలు— చటాకు, బంగాళదుంపలు — పావుకిలో, పచ్చిమిరప కాయలు—పచటాకు, అల్లం— చిన్నముక్క, పసుపు-చిటికెడు, ఆవాలు లేక మెంతులు— చిటికెడు (+స్పూన్), ఉప్పు—సరిపడేంత, నిమ్మకాయ అరచెక్క, శనగపిండి-గరిటెడు, నీళ్ళు - రెండు పెద్దగ్లాసులు, నూని— పెద్దగరిటెడు.

ముందుగా పొట్లకాయలు శుభ్రంగా కడిగి, సగానికి తరిగి, సగం ఉడికేవరకు పొయ్యిమీద ఉంచాలి. దానిలో కొంచెం ఉప్పు వేయాలి బంగాళదుంపలు ఉడికించి, తొక్కలుతీసి, ముక్కలుగా తరగాలి కొంచెం నెయ్యికాచి, ఆవాలు లేక మెంతులు వేయాలి. అవి చిటపటమని పేలిన తర్వాత మిరపకాయలు, ఉల్లిపాయలు, అల్లం, పసుపు, బంగాళదుంపలు, ఉప్పువేసి బాగా కలియబెట్టాలి. నిమ్మరసంవేసి, మళ్ళీ కలిపి దింపాలి పొట్లకాయముక్కల్లో, బంగాళదుంపతో చేసిన ముద్దని కూరాలి శనగపిండి ఉప్పునీళ్ళతో పలుచనిపిండి తయారు చేసి, ఈ ముక్కలు అందులో ముంచి నూనిలో ఎర్రగా వేయించాలి.

పి. సుధారాణి.

షాక్ ట్రీట్‌మెంట్

(16వ పేజీ తరువాయి)

ప్రతీ శుక్రవారం తలంటుకుని లక్ష్మీదేవిలా వచ్చేసి, నవ్వుతూ రంజన్‌గా వందరూపాయలు డిపాజిట్ వేసేది.

ఆరోజూ— ఎదురుచూస్తూంటే వచ్చి యథాప్రకారం వందా డిపాజిట్ చేసేసి, ఓ కవరు తీసి చేతిలో పెట్టింది

బర్త్‌డేపార్టీకి ఇన్విటేషను. స్వయంగా ఆహ్వానం! నమ్మలేక కళ్ళు నులుముకున్నాడు. మళ్ళీ కళ్ళు మూసి తెరిచేసరికి ఆమె అక్కడలేదు!

ఆమె వదిలిన నవ్వు ఇంకా గాల్లో తెల్లగా వేళ్ళాడుతోంది!

మర్నాడు రోజూ కన్నా శుభ్రంగా తయారయ్యాడు. తలంటుకుని హెయిరాయిల్‌ని ఘుమ ఘుమ లాడించాడు. ఇస్త్రీ చేసిన తెల్ల చొక్కా పేంటూ సింగారించాడు.

బయల్దేరుతుంటే తల్లి వెనకనించి అంటోంది— "చిదిమి దీపం పెట్టుకోదగ్గ మేతకవాడు నా బిడ్డ... ఏనాటికైనా వీడినో దేవతలాంటి లక్షణమైన పిల్ల వరించకపోదా!"

కరుణించబోయే దేవత కోసం ఏం కొనలా అని ఆలోచిస్తూ వీధిన పడ్డాడు. పూల మార్కెట్ పక్కనించి పోతోంటే ఎవరో అమ్మ "గులాబీపూలు పావలాకి అయిదో" అని అరుస్తూంటే, ఓ పావలావి కొని అన్నిటి కాడల్ని గుత్తిగాచేసి పట్టుకుని ఆవిడ ఆలోచన్లలో పడి బహుమానం సంగతే మరిచేసి సరాసరి అడ్రసు ప్రకారం ఇంటికెళ్ళాడు.

గుమ్మంలోనేనవ్వుతూఎదురైందిఆవిడ! చిన్నయిల్లు... ముచ్చటగా మూడే గదులు ... చుట్టూ చిన్న చిన్న పూల కుండీలు ...

సింప్లిసిటీకి అద్దం పట్టేలా ఉంది — ఆ ఇల్లు!

"రండి .. వస్తారో లేదో అనే చూస్తున్నాను—" అదోలా చూసింది. తబ్బిబ్బయిపోయి తను ఏ ప్రెజెంటూ తేలేదని గుర్తొచ్చి, బస్సెక్కాక పర్సు మర్చిపోయిన వాడిలా బిత్తరపోయాడు

"ఐసీ ... మీకు రోజెస్ ఇష్టమా ... నా బర్త్‌డే కానుకా" అని చెయ్యి సాచింది.

"హమ్మయ్య" అనుకుని ఊపిరి పీలుస్తూ 'మరే' అని ఓ సిల్లీ స్మైల్ విసిరి పూలందించాడు భద్రంగా తీసి ఎదురుగా టేబుల్ మీదున్న పూలకుండీలో అమర్చి తనకేసి పరీక్షగా చూసింది.


ఇదేంటి — ఈవిడ తల్లో పెట్టుకోదేంటీ ఖర్మ—అయినా పార్టీ సాదా ఏదీ లేనట్టుందే ...

తన గుండెని అదుపుచేసి కెలికేసి, చదివేసి తిరగేసినట్టు, "ఎవరూ లేరనా — మిమ్మల్నొక్కర్నే పిలిచాను" అంటూ లోపలికెళ్ళి ప్లేట్లో స్వీట్ తెచ్చింది

తిన్నాడు ... నాటల్లేవు ... మాట్లాడాలి ..యూ హూ అందమైన అమ్మాయి... ఒంటరిగ .. సుబ్బలక్ష్మి మాటలు గుర్తొచ్చినయ్... ధైర్యం చేయాలి .. గో ఎహెడ్—ధైర్యం చెప్పుకున్నాడు లోలోనే.

"మీరూ తినుకోండి ..." ప్లేట్లో జిలేబీలన్నిట్నీ తను తినేసి ఆఖరిది ప్లేట్లో మిగిలాక అన్నాడు. అన్నాక గుర్తించి నాలిక్కరుచుకున్నాడు. అది చూసి నవ్వేసి 'ఫిఫ్టీ-ఫిఫ్టీ' అని తుంపి చేతిలో పెట్టింది.

తినడానికి నోట్లో పెట్టుకోబోతూంటే "ఇష్టమేనా మీకు నాతో ఫిఫ్టీ ఫిఫ్టీ" అంది నెమ్మదిగా.



CHAITRA G-108-TEL

అమాంతం గాల్లో కెగిరి ఆకాశాన్ని గుప్పిటితో గుద్దేసి, చుక్కల కన్నెల్ని క్రొ్రొ దానికి వందేసి ముద్దులు పెట్టా లనిపించింది చలపతికి.

ఎదురుగా నాత్రం, పిచ్చిగా అచ్చం శోభనం పెళ్ళి కూతుర్లా తలొంచుకుని కళ్ళెత్తాగు.

కళ్ళ జంట కలిసి తళుక్ మంది!

* * *

"యమ్మే సైకాలజీ లెక్చరర్ నీకు పెళ్ళాడేంటిరా" నాన్న గోల పెట్టాడు.

'అది నిన్ను కొంగున కట్టి ఏడమ చేతి చిటికెన వేలితో ఆడిస్తుందిరా పిచ్చి సన్నాసీ" తల్లి గావురు మంది.

ఫ్రెండ్సు ఆలోచించమన్నారు; చుట్టూ పక్కల వాళ్ళు నవ్వుకున్నారు.

ఏమైతేనేం —

యమ్మే సైకాలజీ చదివి లెక్చరు ద్యోగం చేస్తున్న సుహాసినిని చలపతి పెళ్ళి చేసుకున్నాడు. కాదు సుహాసినే చలపతిని కట్టుకుంది అన్నవాళ్ళూ లేకపోలేదు — అయినా ఆ మాటలు పట్టించుకునే మూడ్‌లో లేడు చలపతి.

కేర్ జాట్ అనుకున్నాడు.

దేర్ ఫర్ ది డైమండ్ అనేసుకున్నాడు.

ఏకంగా సుహాసినికి మొగుడై పోయాడు.

"మూడ్నెల్లు కాపురం ముచ్చటగా సాగించినా నీలో భయం చావలేదేంరా-" ఓ రోజు కొలీగ్ బార్‌కి వెళ్దామంటే రానన్నాడని పదిమందిలో జోక్ చేశాడు.

ఆ మాట విన్న పూట మాత్రం తను నిజంగానే ఇంకా భయస్తుడిలానే ఉన్నానేమో అనుకున్నాడు.

ఆ రాత్రి సుహాసినిని దగ్గరకు తీసుకుంటూ "బార్‌కి వెళ్ళకపోతే భయస్తుడ్నటా" అవడిగాడు అమాయకపు మొహం పెట్టి.

సంగతంతా వినేసి, పరిస్థితి అర్థమైపోయి, భర్త తలని గుండెల్లోకి లాక్కుని "ఏం కాదు" అంది నమ్మకంగా.

గోడమీద బల్లి కదుల్తుంటే చీకటి నీడల మధ్య ఏదో ఆలోచించింది సీరియస్‌గా.

"నువ్వూ నన్ను భయస్తుడినను కుంటావా-" అనే భర్తకి ఏం జవాబివ్వాలో తోచలేదు.

షాక్ ట్రీట్‌మెంట్

జవాబుగా దుప్పటి నిండా ముసుగు కప్పేసింది.

* * *

మునిమాపువేళ, తెలుపు నలుపుల చీకట్లు కౌగలించుకుంటూంటే. జనం లేని సందులోంచి నడుస్తున్న చలపతి తక్కువ కాళ్ళ ముందు కప్పితో కొట్టినట్టు ఆగాడు.

పక్కనే పొదలచాటు నుంచి ఆక్రందన. కీచుమంటూ 'గీ' పెడుతూన్న ఆడగొంతు ...ఖంగారు...ఉండుండీ అరుపు.

చలపతి ఒళ్ళంతా నిముషంలో చెమట్లు పట్టేసింది. ఏంచేయాలి తను... ఎవరో దుర్మార్గులు... ఆడపిల్లని... ఏంచేస్తున్నారో ఛీ...

క్షణంపాటు మనసు గుబగుబలాడింది— గుండె పీచు పీచు మంది. వాళ్ళెంతమందున్నారో.. తన బుర్ర బద్దలు కొడితే ...ఏమైతే అయిందని ముందుకురికాడు.

పొద్దల్ని దూసుకు వెళ్ళిన వాడల్లా మాడు పగిలినట్టు ఆగిపోయాడు.

ఎదురుగా, నేలమీద పొర్లాడుతూ సుహాసిని. బలవంతంచేస్తూ ఇద్దరు రౌడీలు; పక్కనే మరోయిద్దరు ఆడాళ్ళు! చలపతిలో 'మరోమనిషి' గభాల్నలేచి ఫెడీల్ మన్నాడు. తనేమైపోతున్నాడో తెలీదు ధడాల్ ధడాల్... తల పగిలిపోయిందా, ఒళ్ళు ముక్కలైపోతోందా.

నిముషం గడిచేసరికి నలుగురూ జారుకున్నారు లేచి సుహాసినిని దగ్గరకు తీసుకున్నాడు.

గొల్లున ఏడుస్తూంటే, ఓదారుస్తూ — "ఊరుకో. నేనుండగా ఈ ప్రపంచంలో నిన్నెవడూ ఏమీచేయలేడు" వెక్కుతూన్న సుహాసినిని మరింతగా గుండెల్లోకి తీసుకున్నాడు పసిపిల్లలా.

ఆ క్షణాన ప్రపంచాన్ని గుద్దేసినంత ఆనందం; విశ్వాన్ని జయించిన సంతోషం కలిగాయి చలపతికి!

* * *

"అబ్బ...త్వరగా తెమలండీ."

అద్దంముందు ఆఖరు సారిగా అలవయ్యారో మూరు తల దువ్వుకుంటూన్న చలపతి పని ఆపకుండానే "నా తలకట్టెంత తీసికట్టూ — మగాణ్ణనుకున్నావా మజాకానా" అనేసి మళ్ళీ పన్లో మునిగి పోయాడు.

చోద్యం చూస్తున్నట్టు బుగ్గన చెయ్యేసుకుని నిలబడిపోయింది సుహాసిని. ఈ వారం రోజులుగా ఆ సంఘటన తర్వాత చలపతి ఏటూ జడ్ మారిపోయాడు. ఇది వరకటిలా పడుకునే ముందు మంగళం నిడని వింతగా చూట్టం లేదు రాత్రిళ్ళు. మగాడి మొగుడు తనం చూపిస్తూ తనని అచ్చం పెళ్ళాంగా ట్రీట్ చేస్తూ అధారిటీ చెలాయిస్తున్నాడు.

అరగంట ముస్తాబయ్యాక "ఈ హీరో గారంటే ఏమనుకున్నావోయ్ ఖబడ్దార్." అనేసి బుగ్గన చిటికేసి రిక్షా మాటాడేడు.


థియేటర్లో టికెట్లు తెచ్చేసరికి సుహాసిని ఎవరో ఇద్దరు మగాళ్ళతో మాట్లాడుతోంది.

అల్లంత దూరాన్నుంచే వాళ్ళని గుర్తు పట్టేసిన చలపతి అమాంతం వాళ్ళమీద కలబడబోయాడు. సుహాసిని పట్టుకుని అడ్డుకోక పోతే వాళ్ళిద్దరూ టికెట్లని గాలి కొదిలేసి పారిపోవాల్సొచ్చేదే... వాళ్ళిద్దరితో ఉన్న మరో ఇద్దరు ఆడాళ్ళు ముందుకొచ్చి "ఇదేంటి సుహాసినీ, మీ ఆయనింత డేరింగ్ రాకెట్ ఎప్పుడయ్యారే" గుసగుసలాడారు.


సుహాసిని మెల్లిగా వాళ్ళని పరిచయం చేస్తూ "ఆ రోజు బలాత్కరించడం అంతా నటనేనని, వీళ్ళూ వ్యాస్ వీళ్ళ గుడ్ వైఫ్సూ తన బెస్ట్ ఫ్రెండ్సనీ, కేవలం మీలో షాక్ కల్గించడానికి నటించారనీ, తనే వాళ్ళని రిక్వెస్ట్ చేసిందనీ" చెప్పగానే ముందు బోలెడు ఆశ్చర్యపోయి; ఆ తర్వాత మరింతగా ఆనంద పడిపోయి, వాళ్ళ చేతుల్ని షేక్ చేసి పారేసి, మన్నిమనకి 'క్షమాపణలు జాహ్నవై' అనేసి కాఫీలు తెప్పించాడు.

—సినిమానించి తిరిగివస్తుంటే వాళ్ళు సుహాసినితో "మొత్తానికి సైకాలజీ లెక్చరర్‌వి కాస్తా నీ మొగుణ్ణి హీరోని చేశావే" అని చెవిలో హాస్యాలాడారు.

—చీకటి గొందిలో రిక్షా కూడా వద్దని పోజుగా పెళ్ళాం భుజం మీద చెయ్యేసి, వేడి వేడి మిరపకాయ బజ్జీల్ని లాగించేస్తూ షోగ్గా నడక సాగించాడు చలపతిరావ్ యమ్మే!



గ్లోకీన్-డిలో
శక్తి ఉంది
అది ముఖంపై చిందుతుం



GLOKEEN
D
GLUCOSE-D
The instant energy supplement
THE GOODNESS OF GLUCOSE
FORTIFIED WITH VITAMINS & MINERALS
400 GRAMS NET
VOLTAS



హైదరాబాదు నోట్‌బుక్

వీర రచయిత సార్త్రే :

ప్రపంచంలో ఏ మూల అన్యాయం జరిగినా ఎలుగెత్తి ఖండించిన మహావీరుడు, నోబెల్ బహుమానాన్ని నిరాకరించిన నిరాడంబరుడు, ఈ శతాబ్దంలో పేరు పొందిన రచయితల, తత్త్వవేత్తల ఆత్మాభిమాన మాకాష్ఠకు ప్రతీక జాన్‌పాల్ సార్త్రే అస్తమయానికి ఇక్కడ ప్రముఖ స్వతంత్ర రచయితలు విషాదం చెందారు. సార్త్రే వంటి ధైర్యసాహసాల పుట్ట అరుదుగా అవతరిస్తుంటారనవచ్చు. సార్త్రే వయస్సు 76 సంవత్సరాలు ఏప్రిల్ 15వ తేదీరాత్రి పారిస్‌లోని ఆసుపత్రిలో మరణించారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో ఫ్రాన్స్ అవమానానికి గురయినప్పుడు కలిగిన ఆవేదనలో సార్త్రే ఎగ్జిస్టెన్షియలిజం అనే నూతన సిద్ధాంతాన్ని రూపొందించి, జాతి నిలదొక్కుకునేట్టు చేశారు. సిద్ధాంతం ఆయనకు పర్యాయపదమైంది. ఆయన తన రచనలలో నాటకాలు, నవలలు, వ్యాసాలు మున్నగు వాటిలో సంప్రదాయ నిరర్థకత ఆశాభావానికి, సార్థక జీవితానికి సోపానమవుతుందని ఉద్బోధించారు. మానవుడు తన కోరికల పూర్తి వరకే మనగలుగుతాడు. కనుక మానవుడు అతని చర్యల కన్నా, అతని జీవితంకన్నా భిన్నుడుకాడు అని 1946లో సార్త్రే ఉద్ఘాటించారు. సోవియట్ యూనియన్ హంగరీపైన్నీ జెకొస్లొవాకియాపైన దాడి చేసినప్పుడు ముక్తకంఠంతో ఖండించారు. 1946లో వచ్చిన నోబెల్ బహుమతిని మీరు సంఘాన్ని విమర్శించే నైతిక వాదుల ఉత్తమ సంప్రదాయాన్ని అనుసరిస్తున్నారు అనే ప్రశంసతో వచ్చిన బహుమతిని—తను ఎలాటి సంస్థకూ కట్టుబడనంటూ నిరాకరించారు. సార్త్రే తత్త్వశాస్త్రోపాధ్యాయుడుగా పని చేశారు. సార్త్రే యుద్ధంలో పని చేశారు. 'అజ్ఞాత వాసంలోను ఉన్నాడు. వియత్‌నాంలో అమెరికా చర్యను తీవ్రంగా ఖండించారు. గొప్ప నాటక కర్తగాను విఖ్యాతి పొందారు. 1942లో ఆయన రచించిన తొలి నాటకం 'లా మష్‌చెస్' [మక్షికాలు] మేధావులకు ప్రాణమయింది. ప్రముఖ తత్త్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ ప్రశంసలను సార్త్రే అందుకున్నారు. 1974లోను ఆయన వియత్నాం కమ్యూనిస్టుల చర్యలను ఖండించారు. వియత్నాం కాందిశీకులకు పాశ్చాత్య దేశాలు స్వేచ్ఛగా ఆశ్రయమివ్వాలన్నారు.

శ్రీ హెగ్డే సూచనలు :

జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ హెగ్డే ఏప్రిల్ 9న పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, వచ్చే విధానసభ ఎన్నికలలో యావద్భారత పార్టీలన్నీ కలిసి కాంగ్రెస్[ఐ]ని ఓడించాలని కోరారు.

జనతా పార్టీనుంచి మాజీ జనసంఘ్ వారు వైదొలగినా, పార్లమెంటు ఉభయ సభలలోను జనతా పార్టీకే ఎక్కువ బలం ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆర్. ఎస్. ఎస్. అధినేత శ్రీ దేవరస్ చేసిన ప్రకటనలు, ఆర్. ఎస్. ఎస్. ప్రతినిధి సభ నిర్ణయం జనసంఘ్‌వారు జనతా పార్టీ నుంచి వెళ్లిపోవడానికి కారణమన్నారు. మాజీ జనసంఘ్‌వారు జనతా పార్టీకి విధేయులుగా ఉండేవారుకారని ఆయన ఆరోపించారు. శ్రీమతి గాంధి అధికారానికివచ్చిన పిదప ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, భారత రాజధానిలో రోజూ దొంగతనాలు, హత్యలు పెచ్చు పెరిగిపోయాయని ఆయన అన్నారు.

ఏడుకొండలవాని రాబడి :

ఏడుకొండల వాని రాబడి ఏ ఏటికాయేడు పెరిగిపోతున్నది. 1979—80 లో 17 కోట్ల 22 లక్షలు. ఈ మొత్తంలో కళా పీఠానికి ఎనిమిది లక్షలు, అన్నమాచార్య పథకానికి రెండు లక్షలు, దాస సాహిత్య ప్రచారణకు రెండు లక్షలు, వేద ప్రతిష్ఠకు రెండు లక్షలు, వేదాల రికార్డింగుకు 15 లక్షలు, ప్రచురణ కార్యక్రమం కోసం 62 లక్షలు, హిందూ ధర్మ రక్షణ పథకాలకు 16 లక్షలు, వేద రక్షణ పథకాలకు 22 లక్షలు కేటాయించారు. 1980—81 రాబడి 19 కోట్ల రూపాయలు వుండగలదని అంచనా. హుండీ ద్వారా ఆరు కోట్లు, వివిధ సేవల ద్వారా 11కోట్లు రావచ్చును. ఈ సమాచారాన్ని తిరుమల తిరుపతి దేవాలయం కార్యనిర్వహణాధికారి శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ తెలియజేశారు.

దేవాలయాల చుట్టూ మద్యనిషేధం :

జంట నగరాలలోని దేవాలయాలు పరిసరాలు చూస్తుంటే దయనీయంగా ఉంటుంది. అడుగడుగున శౌండికాపణాలు, వాటి మధ్యన దేవాలయాలు. దేవాలయాలన్నా పవిత్ర పరిసరాలలో ఉండటం అవసరంకదా! ఈ దృష్టితో దేవాదాయశాఖా మంత్రి శ్రీ పి. వి. చౌదరి మార్చి 27న రాష్ట్ర విధాన పరిషత్తులో తిరుమల తిరుపతి, శ్రీశైలం, అన్నవరం వంటి పెద్ద దేవాలయాలవద్ద మద్యనిషేధం అమలు పరుస్తామనడం ఎంతో సబబుగా ఉంది. కాని, పెద్ద దేవాలయాల పరిసరాలే కాక, చిన్న దేవాలయాలు, భజన మందిరాలు వంటి వాటి పరిసరాలలోను కల్లు,సారాయి దుకాణాలు లేకుండా చేయడం అవసరం.

ఉపశ్రుతి :

జీన్‌పాల్ సార్త్రే వంటి ధీర రచయిత, ప్రభుత్వాల, అధికారుల అనుగ్రహానికి అంగలార్చే ఈ దేశంలో పుడుతారంటరా? —అని ఒకరు ప్రశ్నించారు నన్ను. ఎందుకు పుట్టరు? బురదనుంచే కదా కమలం పుట్టుకొస్తుంది!— అన్నారొకరు.

—తిరుమల రామచంద్ర

వారఫలం

16-5-1980 శుక్రవారం మొదలు 22-5-1980 గురువారం వరకు

మేషం అన్ని విధాలా యోగదాయక వారం. అయితే వార మధ్యమంలో అనారోగ్య సూచనలుంటాయి. వ్యవసాయంలో మార్పులు వ్యాపారంలో వృద్ధికరమైన మార్పులుండగలవు. గృహ విస్తరణ కార్యక్రమం అమలు జరుపగలరు. పాత బాకీలు వసూలు కాగలవు. స్త్రీలకు : ఉద్యోగ వృత్తులు బాగుంటాయి. కళారంగఖ్యాతి అతిశయింపగలదు. శుభ కార్యప్రస్తావనలుండగలవు.

వృషభం ఆయినవారి సంబంధం విషయమై గాని, దూర బంధువుల సంబంధం చేయాలని, శుభకార్యం నిమిత్తం,దైవపుణ్య కార్యాల నిమిత్తం,సంతాన సుఖ సంతోషాలకు వ్యయం చేయగలరు. ఉద్యోగ వృత్తులలో చాల మందికి మార్పులు రాగలవు. క్రీడా రంగ విశేషం అభివృద్ధినందగలదు. కొందరకు 'ప్రమోషన్' ఉద్యోగమందు సూచింపబడు గ్రహస్థితిగలదు. స్త్రీలకు : కుటుంబానందం, ద్రవ్యాదాయం, అభివృద్ధి ఈ వారఫలం.

మిధునం శుక్ర గ్రహానుకూలత వలన కళా రంగ ఖ్యాతి మీకు అతిశయింపగలదు. దైవానుగ్రహం, మిత్ర సహాయం, బంధువర్గీయుల మూలాన ఉద్యోగ వృత్తులలో అనుకూలత సంభవం. చాలా కాలం రాక నిలిచిన బాకీలు వసూలు కాగలవు. వ్యాపారం సాఫీగా సాగుతుంది. స్త్రీలకు : మనో వాంఛా ఫల సిద్ధికి, సుఖ సంతోషాలకు, ఉద్యోగంలో నూతనావకాశాలకు అనువైన వారం.

కర్కాటకం : మీకు కళారంగ ఖ్యాతి అతిశయింపగలదు. మీ ఉద్యోగ వృత్తులలో రాణింపు సంభవం. మీ రచనా విధానంలో గమనింపదగిన మార్పులుండగలవు. క్రీడారంగంలో ప్రవేశం, సంగీత కళలో రాణింపు గలవారం. వ్యాపారం భారీయెత్తున సాగినా సాగవచ్చు. స్త్రీలకు : నూతనావకాశాలుండగలవు. ఉద్యోగంలో పెంపు సంభవం. సభా గౌరవముంటుంది.

సింహం : మిత్రులతో, బంధువులతో, లేకుంటే ఇరుగుపొరుగు వారితో ఘర్షణ పడే అవకాశమున్నది. జాగ్రత్త! శాంతమే భూషణమని భావించండి. వ్యాపారంలో, భూముల విషయంలోనూ ఏవో తగాదాలుండగలవు. మీ ప్రతిభ రాణించే అవకాశం లేదు. స్త్రీలకు : కుటుంబ భారం అధికం కావటం,శుభ కార్యాలలో ఆశాభంగం సంభవం కాగల వారం.

కన్య : కృషి చేయండి. మీకు ఉద్యోగ వృత్తులలో అనేక విధాల అవకాశములు లభించనున్నవి. అధికార వర్గీయుల ఆదరణ లభించడం, పాత బాకీలు సర్దుబాటు చేసే ద్రవ్యాదాయముండుట, ప్రశాంతత చిక్కే అవకాశాలుండగలవు. అందు మీద వార ఫలం ఉత్తమమని గ్రహిస్తారు. స్త్రీలకు : విశేషాదరణ, ఉద్యోగ వృత్తులు అనుకూలంగా జరుగగలవు

తుల : పనులు త్వరగా నెరవేరినవని సంతోష పడుతారు. ఏంలాభం? అనుకున్నవిధంగా పనులలో హాయి చిక్కదు. భూములు కొనటంగాని, వ్యాపారం అభివృద్ధి చేయడంగాని, ఉద్యోగంలో ఏమరుపాటు చూపటంగాని, వృత్తులలో అశ్రద్ధ చూపటంగాని తగదు. బాగా కృషిచేయాలి. లాభ స్థానంలోని గ్రహాలు అనుకోని విధంగా లాభం చేకూర్చగలవు. స్త్రీలకు : మాట చెలామణి, సభా గౌరవం సంభవం.

వృశ్చికం: మీ ఆరోగ్యం బాగుంటుంది. లాభదాయకమైన మార్గాలలో కృషి చేస్తారు. మీరు చురుకుగా, చాకచక్యంతో కృషి చేస్తారు. చేసేపనులలో విజయం సాధింపగలరు. పోయినవగలో, వస్తువులో రాజ్యాంగ మూలంగా సంక్రమింపగలవు. రాజకీయ వాదులకు అనుకూలం. క్రీడారంగంలో మీ తెలివితేటలు రాణించి, గౌరవం అభివృద్ధిచెందుతుంది. స్త్రీలకు: పెద్దల వలన ఆదరణ, ఉద్యోగ వృత్తులలో ఆదాయం సంభవం.

ధనుస్సు భాగ్యంలోగల గ్రహాలు, భూ, గృహ, వ్యాపార, ఉద్యోగాలలో మీకు అనుకూలత చేకూర్చగలవు. ఆరోగ్య భాగ్యాన్ని గూర్చి చింతన మాత్రం తప్పదు. నూతన వస్తువులు సంపాదించుకునే అవకాశమున్నది. స్త్రీలకు : కళా రంగంలో నూతనంగా అవకాశాలు లభించగలవు. పత్రికా, సభా గౌరవం చాలా మందికి సంభవం.

మకరం . మీ మాటకు విలువ పెరుగుతుంది. క్రీడారంగంలో అవకాశాలుండగలవు. ఆయిన వారి సహాయముండగలదు. మిత్రులు మీపై ఆదరణ చూపుతారు. నమ్మికగల వారి సలహాల సుపయోగించుకోండి. ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించండి. జంతు మూలకంగా ప్రమాదముండగలదు. స్త్రీలకు : అన్నిరంగాలలో అనుకూలత గలదు.


కుంభం మీ వ్యాపారం బాగా సాగుతుంది. వ్యాపారంలో చాల మార్పులుచేయబోతారు. విద్యార్థనాపరులకు నూతనావకాశాలుండగలవు. ఉన్నత విద్యలకై ప్రాకులాడే వారికి విజయవంతమైన వారం. స్త్రీలకు. మీ భావాలకు విరుద్ధంగా కొన్ని పనులు జరుగుతాయి. అందు మూలాన కుటుంబంలో అశాంతి యుండగలదు.

మీనం : సంఘ కార్యాలలో శ్రద్ధ చూపుతారు. కృషి చేయటంలో పొరపాట్లు దొర్లగలవు. ఉద్యోగంలో కూడా పొరపాట్లు చేయగలరేమో చూచుకోండి. స్వల్పాదాయంగల వారం. స్త్రీలకు సకల కార్యానుకూలత, పత్రిక, సభా గౌరవం వారఫలమని గ్రహించడం న్యాయం.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

పురుషుడి పురిటి నొప్పులు

ప్రియబాంధవి



అన్ని ఊళ్ళలో లాగే అక్కడా తూర్పునే ఉదయిస్తాడు సూర్యుడు.


కాని కిట్టనివాళ్ళు మాత్రం అక్కడ పట్టపగలే చుక్కలు పొడుస్తాయంటారు ఆ ఊరు వాళ్ళు (అవును మరి- ముగురాడువారు కూడిని ఊరేది కనుక?)

ఆ ఊరు మహా పట్నం కాకపోయినా, పల్లె మాత్రం కాదని చెప్పడానికి అనేక దాఖలాలున్నాయి. ఊరన్న తర్వాత ప్రజలుంటారు కదా! అలా ప్రజలున్న ఊళ్ళో రోగాలుంటాయి కదా! ఆ రోగాలకి వైద్యం చెయ్యడానికి— ఎన్ని రకాల రోగాలుంటే అందరు డాక్టర్లు పడుతున్నారు. అలాగే ఆ ఊళ్ళో డబ్బులు చాలీ చాలని బీదా బిక్కీ వంటి మధ్య తరగతి ప్రజకి ఆ ఊరు డాక్టరుగారే అప్పులిస్తూంటారు. అందుచేత ఎక్కువ మంది ప్రజ ఆ డాక్టరు వద్దకే వెళ్తూంటారు. ప్రజలలో రోగాలు ప్రవేశించినట్లే రాగ ద్వేషాలూ ఉదయిస్తాయి. ఇంతో అంతో ఆస్తి పాస్తులూ వుంటాయి తగువులాడుకొనేందుకు వీలుగా! ఆ తగువులూ, ధర్మాలూ లేకపోయినా— అవి సృష్టించడానికైనా కొందరు కంకణం కట్టుకోకపోతే 'ధర్మ సంస్థాపన' జరిగేదెలా? న్యాయా న్యాయాల్ని రకరకాలుగా మార్పు తిప్పలు పెట్టి మూడు కోర్టులూ తిప్పడానికి కోర్టులంటూ ఉండాలి కదా! అలా ఉన్న కోర్టులంట తిప్పడానికి ప్రజల్ని న్యాయవాదులు అవతరించాలి కదా. అలా ఓ న్యాయవాదిగారూ ఉన్నారు ఆ వూళ్ళో. ఇంకా కొంతమంది అలాటి వారు ఉన్నా— అందరికన్నా పేరు మిన్న— అని ప్రతీతి ఆ ఊళ్ళో. ఎందుకంటారా? ఎంతటి హంతక-నరాంతకుడైనా బోనులో నిలబెట్టి— అపర హరిశ్చంద్రుడని బుజువు పరచి— న్యాయానికి ముసుగు కప్పే చేవ ఉన్న జగజెట్టి ఆయన! ఇలాగే యింకా దేశాన్ని, ప్రజల్ని ఉద్ధరించడానికి 'సంభవామి యుగే యుగే' అన్నట్లు నాయకులూ వినాయకులూ అవతరించిన పుణ్యస్థలి అది.


అనేక విధాలుగా ప్రజల్ని ఉద్ధరించడానికి ఉన్న అధికార, అనధికార వర్గాలలో ఒక్క పురుషులేనా? .. అమ్మమ్మ...! ఎంత మాట? వారి సహధర్మచారిణులు లేందే ధర్మాచరణ సాధ్యమా? ధర్మం నాలుగు పాదాలా నిండొక్కుకుని నడవాలంటే స్త్రీ రెండు పాదాలూ కలియుండే ఎలా సాధ్యం? అది నేతిబీరకాయ వంటిదని నేను మీకు చెప్పాలా?

ఆ ఊరి పెద్దల ధర్మపత్నులు అవగా— డాక్టరు సతీమణి, ప్లీడరు ధర్మపత్ని, షాహుకారిగారి సతి, కంట్రాక్టరు దేవేరి, ఇంజనీరు రాణి... ఇలా అనేకమంది పెద్దల ధర్మపత్నులంతా ఏకమై ధర్మాన్ని నాలుగు పాదాలా నడిపేటట్లు 'బేలన్స్' చేస్తున్నారు ఆ ఊళ్ళో.

అది ఏ విధంగా నంటే— వీరంతా 'ఇరుగమ్మా, పొరుగమ్మా!' అంటూ ముందడుగోడల సమావేశాలు చేస్తారా? ఛస్!— ఇన్సల్ట్ కదూ? అందుకని ఆలోచించి బ్రహ్మాండమైన ప్లాన్ వేసి ప్రజల సొమ్ముతో— ఓ మంచి బిల్డింగు కట్టించి— అరే! మధ్యలో మీ ప్రశ్న లేవిటండీ?— "ఎవరు కట్టేరూ?" అంటూను!— ఆ ఇంజనీరుగారు ప్లాన్ వేసేరు— ఈ కంట్రాక్టరుగారు కట్టేరు— చెరిసగాయస్వాహా! ఈ మాత్రం లోకజ్ఞానం లేకుంటే ఎలా? అలాంటి మంచి బిల్డింగుని ఓ శుభ ముహూర్తాన, త్యాగశీలి, భరత మాత అనుంగు బిడ్డ అయిన ఒక 'మాత' పేరు పెట్టి— మంత్రిగారిచేత ప్రారంభోత్సవం చేయించి, ఫోటోలు తీయించుకని— ఎలాగ? మంత్రిగారి మెడలో పూలమాల వేస్తూ కొందరు. వారికి ప్రక్కలా నిల్చుని చేతులు వేసి కొందరూ, వేయించుకుని కొందరూ, అవి పేపర్లో వేయించి! ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు. ఏదైనా ప్రజల సొమ్ముతో జరిపితే ఘనంగానే వుండాలి కదా మరి! ఇలాటి ఘనమైన భవనంలో— మహిళామండలి సభ్యులంతా అతి ఘనంగా ప్రవేశించినవారై తమ ఘనతకు తగినట్లుగా కార్యక్రమాలు (బ్లో హాట్, బ్లో కోల్డ్) జరుపుకో సాగేరు.



కాని మీరు వదిలించుకోవాల్సింది ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండు అయితే మీకు కావాల్సిన షాంపూ, క్లినిక్‌ని మించినదై ఉండాలి మరి



కొత్తది

క్లినిక్ స్పెషల్

క్లినిక్ మీ చుండుపై పనిచేసిందని, మీకు సరిగ్గా సరిపడిందని మాకు తెలును. అయితే ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండుగల వారున్నారన్న సంగతి మాకు తెలుసు.

అందుకే ఓ పటాన లొంగని, తీవ్రమైన చుండును తొలగించేందుకు కొత్త సూత్రీకరణను ప్రవేశపెట్టాం. క్లినిక్‌ని మించినదది దాని పేరు క్లినిక్ స్పెషల్ ఆ! ఇప్పుడు రెండు క్లినిక్ షాంపూలు ఉన్నాయి, మామూలు చుండుకు క్లినిక్ .ఓ పటాన లొంగని తీవ్రమైన చుండుకు క్లినిక్ స్పెషల్ ఇక ఈ రెండింటి కలయిక చుండు సమస్యలన్నింటికీ నివారణే మరి

హిందుస్తాన్ లివెర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.

HLTG-3011

తమ తమ భర్తలు— అధికార, అనధికారు అందరూ కార్యార్థుల్లా, అనగా ధర్మసంస్థాపనకూ, వారణ్యోపాసనకూ బైటకు వెళ్ళి పోగా— ఈ మహిళా మండలి సభ్యులు ధర్మాన్ని నాలుగు పాదాలా ఎలా నడిపించాలా అని తీవ్రంగా చర్చించుకొంటూ... ఎవరింట్లో ధర్మం ఎలా భ్రష్టమై పోతోందో— ఏ లోగిట్లో ధర్మపత్ని—పోరీ భార్య అందాం— ధర్మాన్ని ఎలా అపభ్రంశం చేస్తోందో... ఇవన్నీ అనేకానేకాలగా చర్చించి- ధర్మ సంస్థాపనకు ఇతోధికంగా సేవ చేస్తుంటారు.

ఇంతలో మహిళా సంవత్సరం రానే వచ్చింది. ఈ శుభ అవసరాన వారంతా ఎన్నో రకాలుగా వేడుకలూ, వినోదాలూ జరుపుకని వాటికి తమ తమ 'ధర్మపత్నుల్ని' ఆహ్వానించి మరీ ఘనంగా- 'ఖానా, పీనా- మజా' గా జరుపుకున్నారు. ఎన్ని జరుపుకున్నా వారందరికీ ఏదో లోటుగానే ఉంది. ఇవన్నీ ప్రతి ఏటా జరిగేవే వింతేమీలేదు. కాని ఈ ఏడు ఏదైనా విశేషమైనదీ, ఇంతవరకూ ఎవరూ సాధించలేనిదీ, చిరస్థాయిగా నిలిచేది- మహిళా లోకం అంతా— తామూ తమ మహిళా మండలినీ తలుచుకుని, సువర్ణాక్షరాలతో లిఖించి నిత్యంజపం చేసుకునేలాగ ఉండే ఘనకార్యం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించేరు.

అయితే ఆ ఘనకార్యం ఏదో వారికి తోచలేదు. రోజూ సమావేశమై—ముందుగా స్త్రీల సమస్యలేమిటి? అని చర్చించసాగేరు. స్త్రీ విద్య... మరీ పాతవిషయం. స్త్రీ వివాహం— వరకట్న నిర్మూలన— .. ఎంతోమంది ఉపన్యాసాలూ, ఎన్నో నిర్ణయాల పత్రికలలో ఫొటోలూ, చూసీ, చదివీ, వినీ చెవుల్లో పుట్టలు మొలుస్తున్నాయి. విధవా వివాహాలు— ఏనాడో కందుకూరి పుణ్యం కట్టుకొన్నదే. కులాంతర, మతాంతర, భాషాంతర, దేశాంతర వివాహాలు— రోజూ ఇలాంటి ప్రకటనలు చదవలేకపోతున్నాం. మరి? – 'ఉమెన్స్‌లిబ్' హాట్ – హాట్‌గా ఉన్న సమస్యే. కాని ఎందుకొచ్చిన శ్రమ? తమ పుణ్యపురుషులు ఏదో ఇంత ఘన కార్యంచేసి కొంత వారణ్యం తమ ఎదుట వేస్తుంటే హాయిగా అనుభవించక- పైగా పెత్తనం తమదేనాయె! ఇంక మరి ఏ లిబ్' కోసం శ్రమపడాలి? ఎవరో బలహీనవర్గాల వారికోసం తమ కెందుకు శ్రమ? వారికి వేరే నాయకులు—నడుం కట్టుకుని కుర్చీలు వదలటంలేదు. ఆ 'లిబ్'లోదే కద సమాన హక్కుల గోల. ఇది నిజమేకాని తమకు ప్రస్తుతం అందుబాటులో లేని 'హక్కు' ఏముంది గనుక? పగలంతా తమ తమ కార్యాలయాల్లో పులుల్లా అందర్నీ గడగడలాడించి- అందరి నెత్తినా చేతులు వేసి సంపాదించిన 'వారణ్యం' సాయంత్రానికి తమ ధర్మపతులు తమ పాదాల ముందు అర్పించి దేవీప్రసన్నం చేసుకోందే రాత్రి గడవదే! ఇక ఏ హక్కులకీ పోరాటం...? ఇలా చర్చిస్తుండగా 'తళుక్కు'న మెరిసింది ఓ ఆలోచన డాక్టరు సతీమణి మెదడులో!

కాస్మోస్-1174 ప్రయోగం

నూతన కృత్రిమ భూ ఉపగ్రహం "కాస్మోస్-1174" ను సోవియట్ యూనియన్ ఏప్రిల్ 21న అంతరిక్షంలోకి ప్రయోగించింది.

దీనిలో బాహ్యాంతరిక్ష ఇతోధిక పరిశీలనకు అవసరమైన శాస్త్రీయ పరికరాలు వున్నాయి.

ఈ ఉపగ్రహం భూమికి 1035 కిలో మీటర్ల గరిష్ఠ ఎత్తులో, 387 కిలో మీటర్ల కనిష్ఠ ఎత్తులో, 65 8 డిగ్రీల వాలులో ప్రతి 98 6 నిమిషాలకొకపర్యాయం భూప్రదక్షిణం చేస్తుంది.

ఈ ఉపగ్రహం అప్పుడే నిర్ణీత శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహిస్తూ వుంది. ఈ ఉపగ్రహం అందించిన సమాచారాన్ని కంప్యూటింగ్ కేంద్రాలు విశ్లేషిస్తూ వున్నాయి.

"అవును! అది తమకు జరుగుతూన్న గొప్ప అన్యాయం. అక్రమం. పక్షపాత బుద్ధితో జరుగుతూన్న దురాచరం. తరతరాలుగా తమ స్త్రీ జాతి పురుషుని అహంకారానికీ, దౌర్బల్యానికీ లొంగిపోతూనే ఉంది. ఈసారి ఇలా జరగకూడదు. దీనికి విరుగుడు కావాలి" ఇలా ఆలోచిస్తూ – ఆవేశంతో అపర కాళికలా విజృంభిస్తూన్న ఆమెను చూసిన ప్రమదగణాలకే భయం వేయసాగింది. అప్పటికే ఆమె నిశ్చాడింది!... అసలు విషయం తెలుసుకోనేందుకు ఆమెను శాంతింప జేసిన వారంతా— విషయం విన్నతర్వాత, వారూ ముక్తకంఠంతో—"అవును! దురాచారమే. బ్రహ్మదేవుడు-సృష్టికర్త, అయిన వాడు కూడా పురుషుడే కాబట్టి ఈ పక్షపాతం. సరస్వతమ్మ చేతికో వీణా, నాలుగుపుస్తకాలూ పారేసి – ఆమె ఒకమూల 'టిం-టిం' అంటూ వీణ మీటుతూ కూర్చుంటే— ఈ మహానుభావుడు ఇష్టారాజ్యంగా సృష్టి జరిపేస్తున్నాడు. ఇది సహించరానిది. అవునులే! తోటి ఆడదైనా— ఆ వీణాపాణికి ఏంపట్టింది? ఆమె ఎప్పుడైనా కన్నదా?— మోసిందా? ఆమెకేం తెలుసు? పాటి స్త్రీల ప్రసవవేదన! గొడ్రాలికేం తెలుసు బిడ్డల్నికనటం?

ఈ గర్భం రావటానికి మూలపురుషుడు —పురుషుడేకదా! పోనీ గర్భం వచ్చిందే అనుకుందాం— స్త్రీ పురుషుల్లో ఇద్దరికీ గర్భం రాదుకదా. ఎవరికో ఒకరికి తప్పదు కాబట్టి పక్షపాతియైన పురుష బ్రహ్మ స్త్రీకే ఆ భారాన్ని అంటగట్టేడు! ఆ తొమ్మిది నెలలూ ఏదోలా భరిస్తాం అనుకోండి (గట్టిగా 'వద్దు' అనకండి. ఈ సమయంలోనే కదా మొగుడ్ని దూరాన్నే ఉంచి, ఊరిస్తూ, మురిపిస్తూ మనకు కావల్సినవన్నీ రాబట్టుకోవాలి. కోరికలన్నీ తీర్చుకోవాలి. ఇదే ఛాన్సు మనకి అన్ని సేవలూ చేయించుకునేందుకు!) ఈ రోజుల్లో పురుషుడు, "బేఫికిర్"గా తిరుగుతాడు. అతగాడికి ఈ భారం ఏం తెలుస్తుంది? పోనీ ఆ తర్వాతనైనా చీకూ – చింతా ఉండాలా? అదీలేదు. ఆ ప్రసవం వచ్చే ముందు మనకే ఎందుకావేదన? అప్పుడైనా అతడు కొంత బాధ్యత తీసుకోవద్దూ? ఇది మరీ దురన్యాయం! దుర్భరం! సుఖం అంతా పురుషుడిదీ—వేదన స్త్రీదీనా? టట్! వీల్లేదు. పురుషుడూ స్త్రీతో సమంగా – ఈ గర్భానికి, కారకుడు గనుక – అధమం ప్రసవ సమయంలోనైనా వేదన పడాల్సిందే! ఇంతవరకూ జరుగుతూన్న ఈ దురన్యాయం అరికట్టాలి పురుషుడి అహంకారం మరీ మరీ మితిమీరిపోతూంది. ఇది అణచాలి.


CHAITRA-G-120 TEL
త్రివిధచర్యగల ట్రిలో నీలి డిటర్జెంట్ బిళ్ళ
మరే ఇతర పేరెన్నికగన్న
డిటర్జెంట్ బిళ్ళలకన్న 25% ధర తక్కువ
అదనంగా నురుగు
అదనంగా శక్తి
అదనంగా పొదుపు
NEW Triple action
Trilo
BLUE DETERGENT WASHING TABLET
Extra lather* Extra power* Extra economy*
A Godrej Product
ట్రిలో వెంట ఎంతో బాగుగా నురుగు—గనక మీరు మరెన్నో బట్టలను ఉతికేటలు మరే ఇతర డిటర్జెంట్ బిళ్ళ కన్న ఎక్కువగా!
ట్రిలో మరెంతో బాగా ఉతుకుతుంది—బాగా మురికి పట్టేసిన మీ బట్టల్ని కూడా ఉతికే శక్తి గలది మీ బట్టలు తెల్లగా, కాంతివంతంగుండేలా చేసేందుకుగాను నీలి మందు జతపర్చబడింది.
ట్రిలో ఎంతో కాలం అరి వస్తుంది—ఇది ముద్దగా అయిపోదు గనక పూర్తిగా అరిగిపోయేదాకా వాడే వీలు.
త్రివిధ చర్యగల కొత్త ట్రిలో మరెంత మేలైనదో చూడండి!
గోద్రెజ్
ఉత్పాదన

పు॥ పురిటినొప్పులు

స్త్రీని విలాస వస్తువుగా వాడుకునే పురుషుడు ప్రసవవేదనలో భార్యతో పాలుపంచుకున్ననాడు తెలిసొస్తుంది- ఇన్నాళ్లూ స్త్రీ ఎంత నరకం అనుభవిస్తూ ఉందో?

ఈ విధంగా మహిళా మండలి సభ్యులంతా ఒక నిర్ణయానికొచ్చేరు. స్త్రీతో పాటు ఆమె గర్భానికి కారకుడైన పురుషుడు కూడ ప్రసవ వేదన పడాలి. పడితీరాలి! అలా జరిగిన నాడు నారీ లోకమంతా ఆనంద తాదాత్మ్యం తమను వేనోళ్ల కొనియాడి అంజలి ఘటిస్తారు. పురుషుడి అహం అణగుతుంది. ఈ మహిళా సంవత్సరంలో తీసుకున్న నిర్ణయం ఇంతవరకూ ఏ దేశంలోనూ, రాష్ట్రంలోనూ తీసుకుని ఉండలేదు. ఆ ప్రతిష్ఠ, గౌరవం, తమకే దక్కాలి. ఇలా ఎంతో ఆవేశంగా, ఉత్సాహంగా మహిళా మండలి సభ్యులంతా ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.

"మరి ఇది సాధించడం ఎలా?" అన్న ప్రశ్న వేసేరు న్యాయవాది గారి సతీమణి. అమితోత్సాహంతో నిర్ణయం తీసుకున్న సభ్యులంతా తెల్లమొఖాలు వేసేరు- పోకరు కోటంగు లేకుండానే! "మరి ఎలా?" అన్నదే అందరి ముఖాలలోనూ కన్పించే క్వశ్చన్‌మార్క్. మహిళామండలి సెక్రటరీ గారయిన డాక్టరుగారి సతీమణి వైపు చూసేరు ప్రెసిడెంటు గారయిన ఎమ్. ఎల్. ఏ గారి ధర్మపత్ని. ఆమె భర్త శాస్త్రజ్ఞుడు కాబట్టి, మానవ శరీర శాస్త్రం క్షుణ్ణంగా తెలిసినవాడూ కనుక, ఏదైనా ఉపాయం ఆలోచించమని డాక్టరుగారి సతీమణి పై ఆ భారాన్ని ఉంచేరు అంతా కలిసి. ఆమెలోనూ 'ఏదో చేయాలి' అనే తీవ్రమైన తపన ఉన్న కారణంగా సరే నన్నారు.

ఆ రోజుకు మండలి సభ చాలించింది. డాక్టరుగారి భార్య తన జాయింటు సెక్రటరీగరయిన న్యాయవాది భార్యతో కలిసి తీవ్రంగా చర్చించుకుంటూ ఇల్లు చేరేరు.

* * *

"ఇంక్విలాబ్! జిందాబాద్! స్త్రీల హక్కులు వర్ధిల్లాలి! పురుషలోకం డౌన్ డౌన్! పురుషుల దురాగతాలు నశించాలి!

మగవాడి దౌర్జన్యం నశించాలి! స్త్రీ జాతికే విజయం! దిగ్విజయం!" ఇలా నినాదాలు చేస్తూ నారీలోకమంతా మహా సముద్రంలా ఊరేగింపుతో కదిలేరు.

అందరికీ ముకుటాయమానం ముందు వరుసలో చేతిలో త్రివర్ణ జెండా ఎగరేస్తూ, భద్రకాళిలా నడుస్తోంది డాక్టరు పతీమణి. ఇరు ప్రక్కలా—న్యాయవాది భార్య కుడి భుజం(గం)లా, ఎడమ ప్రక్క ఇంజనీరు భార్యవిజయ శంఖంపూరిస్తూ... నినాదాలతో మహిళా మండలి సభ్యులంతా ముందు వరుసల్లో పరవళ్ళు త్రొక్కే బ్రహ్మపుత్రల్లా— ఉరకలు వేస్తూ, కదం త్రొక్కుతూ, పదం పాడుతూ, పృథివి అంతా గజగజలాడేలా మహా సేనా వాహినిగా ముందుకు సాగిపోయేరు. ఎటు చూసినా నారీ సమూహమే! ఏవంక చూసినా మహిళా ప్రభంజనం, ఏ దిక్కు చూసినా తెగువ చూపిన మగువల మహా ప్రవాహం. పదండి ముందుకు – పదండి త్రోసుకు – పదండి పోదాం – అంటూ ప్రళయ ఘోషతో కదిలిపోయేరు.

జరుగుతూన్న ఈ అక్రమానికి కర్త సృష్టి కర్త. అతన్నే పోయి నిలదీద్దాం—ఈ అక్రమం ఏమిటని సవాలు చేద్దాం— అని తీర్మానించు కొన్నారు నారీ లోకమంతా. "పరమేష్ఠి కూడ తగని పక్షపాతి" అంటూ ఉద్రేకంగా నిరసిస్తూ పడినా ఎదురులేని రామ బాణంలా దూసుకుపోయేరు బ్రహ్మలోకానికి. ఆడది తల్చుకొంటే చేయలేని దేముంది? "ముగుదల్ నేర్వగరాని విద్య కలదే ముద్దార..." అన్నాడొక కవి. మొగాడే కావచ్చుకాని- ఉన్న మాటకి ఉలుకెందుకు? తప్పేముంది? ఒప్పుకోవాల్సిందే!

బ్రహ్మలోకం అంతా దద్దరిల్లేలా నినాదలతో అక్కడికి చేరేరు ఈ నారీ లోకం.

బ్రహ్మదేవుని సింహాసనానికి ఒక్క ప్రక్కగా హంస వాహనం పై వీణ వాయిస్తూ కన్పించిన చలువరాణిని విరసనగా చూసి- చతుర్ముఖుడికి ఏ వైపు వెళ్ళి చెప్పాలా అని కొంత తికమకపడి-అంతా చుట్టుముట్టే సరికి, వాణి ఆశ్చర్యపోయింది. బ్రహ్మ తబ్బిబ్బయేడు. వెర్రి ముఖాలు వేసి చూస్తున్న చతుర్ముఖుణ్ణి చూసి తమ ఫిర్యాదులు చెప్పకుని, దీని కేమంటావ్? అంటూ అంతా ఏక కంఠంతో సంజాయిషీ అడిగేరు. వాగ్దేవి భర్తకు నోట మాట రాలేదు! వాణి సరేసరి!!

ఎలాగైతేనేం గొంతు పెగల్చుకుని— "ఇంతకూ మీరు కోరేదేమిటి?" అనగల్గేడు బ్రహ్మయ్య.

"సంతాన గర్భానికి కారకుడైన పురుషుడు కూడ మాతో సమంగా పురిటి నొప్పులు పడాలి ఇదే మా కోరిక" అన్నారు వారు.


"తథాస్తు!" అంటూ ఇంకా అక్కడే వుంటే "ఘెరావో" చేసి ఇంకేం కోరికలు కోరి తన పీకలమీదకి తెస్తారో అనే భయంతో తన వాహనం ఎక్కి 'తుర్రు' మన్నాడు వెర్రి బ్రహ్మ. వాణి నవ్వుకుంది! బ్రహ్మగారి పిరికితనానికో— నారీలోకం కోరికకో?

* * *

విజయోత్సాహంతో నారీలోకం అంతా నలుదిక్కులూ దద్దరిల్లేలా నినాదాలు చేస్తూ భూలోకానికి తిరిగొచ్చేరు ఉత్సాహంతో ఊరూరా విజయ దుంధుభులు మ్రోగించేరు. ఇప్పుడు పురుష పుంగవుల ముందు మరీ ధాటిగా, మరీ గర్వంగా, నడవసాగేరు గర్వాంగనులు. మహిళా మండలి సభ్యులకు గర్వం ధరించి తిరగడంతో మరీమొజైంది. వారి ఆహం వర్ణనాతీతం.

డాక్టరుగారి సతీమణికి అది ప్రసవ సమయం. తమ నర్సింగ్ హోంలో ఏర్పాట్లు ఘనంగా జరిగేయి. నర్సులు హడావుడిగా తిరుగుతున్నారు. డాక్టరుగారు మాత్రం రివాల్వింగ్ ఛైర్‌లో రిలాక్సింగ్‌గా కూర్చున్నారు- తనకు రాబోయే నొప్పులకు సిద్ధం అన్నట్టు. అతని అసిస్టెంట్లు, మిగతా పనులు చూస్తున్నారు. సినిమా హీరోలా మేకప్పుతో కుర్ర కంపౌండరు మందులు కలిపే హడావుడిలో జలతరంగిణి వాయించేస్తున్నాడు. ఇలా అంతా ఎవరి హడావుడిలో వారున్నారు.

ఒక కప్పు స్ట్రాంగ్ 'నెస్ కెఫీ' త్రాగి రడీ అనుకున్నారు డాక్టరుగారు. అతని సతీమణికి నొప్పులు ప్రారంభమయేయి. లేబర్ రూమ్‌లో హడావుడిగా ఉంది. ఇంతలో కంపౌండింగ్ రూమ్‌లో 'ఢణ - ఢణ — ఢణ' మంటూ పెద్దగా గాజు సామాన్లు పగిలిన చప్పుడయింది. డాక్టరు గారు గభాల్న లేచి ఆ రూమ్‌లోకి పరుగెత్తారు. సీసాలూ, బీకర్లూ, టెస్ట్ ట్యూబులూ, ద్రవాలూ చిందరవందరగా పడి ఉన్నాయి. కంపౌండరు కడుపు పట్టుకుని దొర్లుతూ మెలికలు తిరిగిపోతూ గట్టిగా కేకలు వేయసాగేడు. డాక్టరుగారు గభరాపడి వెంటనే అతణ్ని బెడ్ మీదకు చేర్చి పరీక్ష చేయసాగేరు. అతడు కాళ్ళూ, చేతులూ కొట్టుకో సాగేడు. అతడిలో ఏ లోపమూ కన్పించలేదు డాక్టరుగారికి- పోనీ 'ఎపిలెప్సీ' ఏమో అంటే అలాంటి లక్షణాలు లేవు. 'ఎపెండిసైటిస్' లాంటిదీ అన్పించటం లేదు. 'గేస్ట్రిక్ ట్రబుల్' కూడా లేదు. మరి



వు॥ పురిటినొప్పులు

అర్థాంతరంగా ఈ అవాంతరం ఏమిటో అర్థం కాలేదు ఆయనకు.

ఇంతలో లేబర్ రూమ్‌లోంచి 'కేర్' మంటూ బిడ్డ ఏడుపు వినిపించటంతో డాక్టరుగారు అటు పరుగెత్తారు. అందులోంచి నర్సు నవ్వుముఖంతో 'కంగ్రాట్స్' చెప్తూ పనసపండు లాంటి కొడుకని చెప్పింది. డాక్టరుగారి ముఖం వెయ్యి వోల్టుల బల్బులా వెలిగింది అతడు తిరిగి కన్సల్టింగ్ రూమ్‌కొచ్చేసరికి 'అతడు' మామూలుగా 'మందు' కలుపుకోసాగేడు! డాక్టరుగారితలలో పొటిల్లర్లు తిరగసాగేయి. అతను స్పృహ కోల్పోయి ఉన్నపాటుగా పడిపోయేరు తిరిగి తెలివి వచ్చేసరికి తాను బెడ్‌మీద ఉన్నా, హాస్పిటల్లో గుసగుసలు బయలుదేరినట్లు వినిపించింది.

"ఇది నిజమా?" అనుకున్నారు నీరసంగా డాక్టరుగారు.

బాబు పుట్టినట్లు వార్త విని మహిళా మండలి సభ్యులంతా డాక్టరుగారి సతీమణిని చూడటానికి వచ్చేరు దింతో ఆనందంగా కళ్ళించవలసిన తమ సెక్రటరీగారి ముఖం వాడిపోయినట్లుంది. బాలింతరాలి విచారానికి కారణం ఏమై ఉంటుంది? తనను చూడవచ్చిన వారిని చూసి ఆమె నవ్వబోయింది. కాని ఆమె గుండె కలుక్కుమంది. 'క్రేడిల్'లో బాబు కేరింతాలు కొడుతున్నాడు. ఆమె స్వభావంగా ఉండిపోయింది జాయింటు సెక్రటరీ గారయిన న్యాయవాదిగారి సతీమణికి ఆమె వైఖరి అర్థం కాలేదు. దగ్గరగా వచ్చి చెవిలో — విషయం ఏమిటని అడిగేరు. అప్పటికీ — ఆమె కూడా గర్భవతే! అత్యంత ఆప్తురాలూ, సన్నిహితురాలూ కనుక— నీరసంగా ఉన్నా ఆమె చెవిలో గుస-గుస సమాధానం వినిపించింది. అంతే! సంగతి విన్న న్యాయవాదిగారి సతీమణి గుండె గుభేల్ మంది! పాపం ఆరలే ఆమెది ద్వితీయం! డెలివరీ రోజులు దగ్గరకొచ్చేయి. అమ్మో! దింత అపవిష్ఠ? — బ్రహ్మయ్య కొంప ముంచేడు!!

మహిళా మండలి అత్యవసర సమావేశం జరిగింది. అతి ముఖ్యులైన కొందరే హాజరయేరు ఆ రోజు. విషయం గూఢంగా, గంభీరంగా చర్చించేరు మంచి చెడ్డలు బేరీజు వేసేరు ఏకాభిప్రాయానికి వచ్చేరు. తిరిగి బ్రహ్మదేవుడి దగ్గరకు పరుగెత్తారు. వెళ్ళి, వెంటనే తన వరాన్ని ఉపసంహరించుకోకపోతే అక్కడే ధర్నా చేస్తామన్నారు ప్రాయోపవేశం చేస్తామని హఠం వేసుకు కూర్చున్నారు

వీణాపాణి కిల కిల మంది. ఆమెవంక అంతా గుర్రుగా చూసేరు. పాటి ఆడది తమను కించపరుస్తుందా? ఎంతగీర్వాణం? (అన్నట్టు—ఆమె గీర్వాణి కదా!) బ్రహ్మయ్య బుర్ర గోక్కున్నాడు. గెడ్డం పీక్కున్నాడు.

ఏమైనా సరే— వరం ఉపసంహరించుకోకపోతే— స్త్రీ హత్యా మహాపాతకం తప్పదన్నారు అంతా. లోక కళ్యాణార్థం 'సరే' అన్నాడు ఆ దిజాడు.

* * *

"అదేమిటలా సోఫాలోనే నిదిస్తూ కలలు గంటున్నావా?" అన్నారు ఆమెను లేపి 'టీ' వివ్వకుంటూన్న డాక్టరుగారు తన సతీమణితో.

కళ్ళు తెరిచేసరికి ఎదురుగా భర్త నవ్వుతూ కనిపించటంతో— 'హమ్మయ్య!' అని తనను తాను చూసుకుని—

"ఆ! ఏదో పీడకల" అంది ఏదో పెద్ద భారాన్ని దింపుకున్నట్లు.

ఈ పుట

నేను చిమ్మిన సిరాను
నిలుపుకున్నది ఈ పుట
నేను చిమ్మిన శ్వాసను
నింపుకున్నది ఈ పుట.
ఇక్కడే ఈ పుటలోనే
చిక్కబడ్డాయి కాలం అడుగులు
ఇప్పుడే ఈ అంచుపైనే
ఎత్తుతున్నాయి స్వాలం గొడుగులు
ఇంకిపోయిన జీవితాలను
ఈ పుట వెలిగిస్తుంది.
ఊటలు రేగని శయ్యలను
ఈ పుట ఆహ్వానిస్తుంది.

— డా॥ సి. నారాయణరెడ్డి

ఉత్తరాలు

(6వ పేజీ తరువాయి)

కథలు

11—4—80 జయశ్రీ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్రవారపత్రిక లోని కార్టూన్స్ మమ్మల్ని కడుపుబ్బ నవ్వించాయి. ఈ వారం కథలు మలుపు, రేపటిభయం రెండూ బాగున్నాయి. కాంచనగంగ సీరియల్ ఎక్స్‌లెంట్. స్వయంవరం సీరియల్ రసవత్తరంగా సాగుతోంది. ఊమెన్‌గారి లోకంపోకడ చాల బాగుంది. డాక్టరు సలహాలు మాకెంతో ఉపయోగ పడుతున్నాయి. ప్రతివారం పత్రిక సరియైన తేదికి వచ్చి మా ఇంటి వారందరిని ఆనందింప చేస్తున్నందుకు మా ఇంటివారి తరపున ఎడిటర్ గార్కి ధన్యవాదాలు.

డి. చంద్రశేఖర్ దేశాయ్, ఎం. జి. ఆర్. తిమ్మా రెడ్డి, ఆర్. శైలజ [ఆదోని]

ప్రశ్నావళి — కె. రామలక్ష్మి

బి. ఆర్. కృష్ణ — పామూరు

సంస్కరణ వివాహానికి సరైన మార్గం ?

రాబడి కలిగి ఉండి, ప్రేమించి పెళ్లి చేసుకోవడం.

ఆర్. హెచ్. ఆర్. — పాకాల

ఈనాటి ఆడది ముళ్లేగాని అరిటాకు కాదంటావు. కామెంట్ ప్లీజు ?

ముళ్లే అయినా బ్రతకలేకుండా ఉంది. చూశారా వింత ?

ఎవ్. కె. ఆర్ — హింజిలికాటు (గంజాం)

మూడు నాళ్ల ముచ్చటయిన జీవితంలో మాట పట్టింపులతో మాటలాడ్డం మానుకునేవాళ్లని ఏమనాలి ?

ఆ కాసిని నాళ్లయినా హాయిగా గడపడానికి తోచుకోని నిరుపేదలనండి. లోకం తెలియని మహాత్ములనండి.

కడివెడు పాపాన్ని పురిషెడు పుణ్యంలో కడిగేసుకుందుకు ప్రయత్నించే వాళ్ళని ఏమనాలి ?

తమని తామే మోసగించుకుంటున్న దగాకోర్లు. అంతరాత్మ ఘోషని అదుపులో పెట్టుకోవాలన్న వారి తాపత్రయమే అది.

బి. వి. ఎల్ — మద్రాసు

నేను చాలా బాగా రాస్తాను. కాని ఎక్కడా ప్రచురణకు నోచుకోడంలేదు.

ఆత్మ పొగడ్తతో ప్రారంభించడం మంచి సిఫార్సు కాదు సోదరీ. రాయడం మీ వంతు —బాగున్నదీ లేనిదీ చెప్పడం చదివేవాళ్ల పని.

బి. పి — నిజామాబాదు

ఆడదాని మనస్సు తెలుసుకోవాలంటే ఏం చేయాలి ? ఆడదాని మనస్సు అద్దం లాంటిదంటారు. ఎంతవరకు నిజం ?

ఆడది అని కాకుండా సాటిమనిషిని ఎలా అర్థం చేసుకుందుకు ప్రయత్నిస్తారో అలాగే చేస్తే— అర్థం అవుతుంది. నిజమే ఆడదాని మనస్సు అద్దంలాంటిదే! చిన్న గులకరాయి విసిరినా పగులుతుంది.

ఎస్. వి. ఎస్., వి. పి ఆర్., వి. సి. హెచ్. — హైదరాబాదు

మీ జవాబులు, మీవాలకంబట్టి చూస్తుంటే మీరు గయ్యాళిగా అగుపిస్తున్నారు. అసలు మీరు కోపిష్టివారా? శాంత స్వభావులా ?

ఫ్రెండ్స్ ! గయ్యాళికి మనసు మెత్తన ! కావాలిస్తే సూర్యకాంతం ఉదాహరణ !! ఇక నాకు అనవసరపు విషయాల్లో కోపం ఎక్కువ. అర్జెంటు విషయాల్లో శాంతం ఎక్కువాను !!

జి. డి. ఆర్ — ఏలూరు

ఈ మధ్య విడుదలైన ఒక చిత్రంలో నాయిక నాయకుని మెదడుతో ఆలోచించి విలన్ మీద కసితీర్చుకుంటుంది. రుద్రమ, నాగుల జాన్సీలక్ష్మిమవంటి వీరత్వం ప్రదర్శించిన స్త్రీల సంగతి తెలియదా ?

ఎందుకు తెలియదు— తెలుసు. కాని ఇదేదో 'కొత్తగా' వుందని వూహించి వుంటారు. మరి చాను, కన్నడ చిత్రం వూహించి వుంటే అది దిగుమతి చేసి వుంటారు !

ఆర్ ఆర్. ఆర్. — భీమవరం

అక్కా, స్నేహం గొప్పా ? ప్రేమగొప్పా ?

ప్రేమికులు స్నేహం వదులుకోకుండావుంటేనే ఆ సంసారం సరదాగా సాగుతుంది.

డి హెచ్ డి. ఆర్ — హైదరాబాదు

రాజకీయ నాయకులు ఉపన్యాసాలవల్ల ఏమి సాధిస్తారు ?

ఏమీ సాధించరు. వినలేదా ? అతిగా అస్తమానూ మాట్లాడే వ్యక్తికి వినడానికి ఏదైనా నేర్చుకోడానికి కూడా టైముండదు.

కె వి. వి ఎస్ — మద్రాసు

పడ్డవారెప్పుడు చెడ్డవారుకాదు. జవాబు కాస్త సౌమ్యంగా ఉంటే మంచిదేమో ?

ఎవరికి ? !



అంతర్జాతీయ 'బాలలసంవత్సరం సందర్భంగా జాతీయస్థాయిలో జరిగిన జనరల్ నాలెడ్జిపోటీల్లో పశ్చిమగోదావరి జిల్లా కాలిటం విద్యార్థి కర్రి శ్రీనివాసులరెడ్డి జూనియర్‌లలో ప్రథముడుగా వచ్చాడు.

జి వి. ఎస్ కె — శ్రీకాకుళం

సీత గీతదాటకపోతే రామాయణం ఏమవుతుంది?

ఇలా అయితే గియితేలు ఆలోచిస్తూంటే ఏ కథా జరిగే అవకాశం ఉండదు.

ఏ ఎస్ ఎస్ కె — పల్లెటిక్కురు

చిట్టచివరకు కొత్త సంవత్సరంలో అట్టచివరకు వచ్చేస్తున్నారేమిటి? ఈసంవత్సరం పూర్తి అయేసరికి మీ పేరు కనపడదా ఏం? నాకు బెంగగా ఉంది.

మరేం బెంగపడకు చిట్టి చెల్లెలా ! వడ్డించేవాడు మనవాడయితే కడ పంక్తిని కూర్చున్నా ఫరవాలేదు, అన్నమాట వినలేదా! ఇక సంవత్సరాంతం ఎలా ఉంటుందో— ఎలా చెప్పకలను. మరుక్షణం ఎలా ఉంటుందో చెప్పలేనే! అందుకనే జరుగుతున్న క్షణాన్ని గురించే ఆలోచిస్తాను. వర్తమానంలోనే జీవిస్తాను. ఇనికి సత్తా— నాలికి పాల్ అన్న సామెత మరిచిపోతే ఎలా? బెంగపెట్టుకుంటే ఎలా?

సి. హెచ్. ఎ. — నిడదవోలు

డబ్బు ఉన్నప్పుడు గౌరవంగా చూస్తారు. డబ్బు లేనప్పుడు ఎవరూ గౌరవంగా చూడరు. డబ్బు ముఖ్యమా? స్నేహం ముఖ్యమా?

మనం ఎదుటివారిని ఎలా చూస్తామో వాళ్లూ అలాగే చూస్తారు మనల్ని. అది మరచిపోకూడదు.

వి. బి. — నాగాయలంక

సాదా సీదా మనిషి అని ఎవరినంటారు ?

నిత్యావసరాలు చూసుకుంటూ—ఎవరి జోలికీ, సొంటికి రాకుండా బతికేసే మనిషిని.

చంద్రిక, సువర్ణ — ఉండి

ప్రశ్నావళి పక్క మీ ఫోటో ప్రచురిస్తే మిమ్మల్ని చూసే భాగ్యం మాకు కల్గుతుంది.

నాకూ ఉంది. వారం వారం నా బొమ్మ పడుతుంది చూసుకోవచ్చని, భక్తాని. బ్రతిమాలుతున్నాను, మంచి ఫోటో తీయమని ! భూషణ్‌ను బ్రతిమాలుతున్నాను. మంచి ఫోటో తీయమని. బాపుగార్ని బ్రతిమాలుతున్నాను, నా బొమ్మ గీయమని... అందరూ తప్పించుకు బ్రతుకుదేవుడా అని పారిపోతున్నారు! ఏ కాకా స్టూడియోలోనో తీయించి ఇస్తాను సార్, నా ఫోటో వేయండి అని ఎడిటర్‌గారిని అడిగాను — వేస్తాను. కాని వేస్తే ఏంలాభం? అన్నారు నవ్వీ నవ్వకుండా. ఆర్టు పేపరు మీద కనక వేస్తే అకేషన్ రానివ్వండి అంటున్నారు. నాతోపాటు వోర్వక తప్పదు మీరూను!

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.



రికరి®
ఇన్‌స్టెంట్



ఇది ఫిల్టర్ కాఫీ వలెనే యెంతో రుచిగా ఉంటుంది కాబట్టి తేడాచెప్పడం చాలాకష్టం.

నెస్ కఫే ఉత్పత్తిదార్లనుండి-ప్రపంచమంతటా కాఫీ శ్రేష్టత తెలిసినవారు

SAA/FSL/R/1135


అమ్మో! మళ్లీవచ్చాడమ్మా
వెన్నదొంగ
ER SHOP
విజయ
పాస్ట్యురైజ్ చేయబడిన
వెన్న
చూస్తే ఊరుకోరు!
భోజన సమయంలో వెన్న వాడేవారంతా ఇప్పుడు విజయ వెన్ననే మరీ మరీ కోరుకుంటున్నారు. ఇది పాస్ట్యురైజ్ చేయబడింది. రుచిలో సాటి లేనిది. కమ్మని వాసనగలది. ఆరోగ్య పద్ధతులలో ప్యాక్ చేయబడింది. చూచినంతనే నోరూరించే విజయ వెన్నను ఒకసారి రుచి చూడండి.
నోరూర్చే రుచులరాశి
ఆంధ్రా డెయిరీ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ
హైదరాబాదు-500 789
Vijaya
PASTURISED
BUTTER
amc/apddc/80b